Published from Visakhapatnam PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 224 Issue No : 224 | ఆదివారం Sunday | ఆగస్టు 2, 2026 2 AUGUST 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# నాడు కొబ్బరి కాయ కొట్టాం..
# నేడు గుమ్మడి కాయ కట్టాం

## అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది

- భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ
- మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం
- వెదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం
- 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం
- భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ
- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి-పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ

ప్రజాభూమి ప్రతినిధి,భోగాపురం:

"ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండ బోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది."



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు.

- మిగతా 2లో..



## మూడు పార్టీలు ఉండడంతోనే

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి

# వేగవంతం

**ఈ అభివృద్ధి కోసమే 2024 ఎన్నికల్లో తపనపడ్డాను**

- దేశం కోసం సెలవు తీసుకోకుండా కష్టపడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించి ఇష్టానుసారం మాట్లాడడం బాధించింది
- మూడవసారి ప్రధానిగా మోదీ దేశాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకు వెళ్తున్నారు
- మోదీ కి వెనుక బలంగా నిలబడదాం
- భోగాపురంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం
- ప్రారంభోత్సవంలో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,భోగాపురం : '2024 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి కోసం నేను ఎందుకు తపనపడ్డానంటే దేశ అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరం. ఎర్ర బస్సు రాని చోటకు ఎయిర్ పోర్ట్ కడతారంట అంటూ అభివృద్ధిని అపహాస్యం చేసి, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిన నాయకులకు గట్టిగా సమాధానం చెప్పాలనే కూటమిలో కచ్చితంగా మూడు పార్టీలు ఉండాలని తపనపడ్డాను. 2024 తర్వాత రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు, పలు పరిశ్రమలు రావడానికి ఇది ఓ దారి చూపింది. భోగాపురం ఎయిర్పోర్ట్ లాంటి అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం రావడానికి కారణం అయ్యింది' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ఎర్రబస్సే రాదన్నారు..

# ఎయిర్ బస్సు తెప్పించాం..

**ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ..అర్థమైందా రాజా**

- మోదీజీ వికసిత్ భారత్..
- సీబీఎన్ విజన్ ప్రతిరూపం భోగాపురం ఎయిర్ పోర్ట్
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ ఉత్తరాంధ్ర
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో మంత్రి లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం : కొందరు ఎర్రబస్సు రాని ఊరికి విమానాశ్రయం అవసరమా అని అన్నారు. ఉత్తరాంధ్రను తక్కువగా అంచనా వేసి ఇక్కడి ప్రజలను అవమానించిన వాళ్లకి ఈరోజు దిమ్మ తిరిగే సమాధానమే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం.



ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఎయిర్ బస్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఏకంగా మన నమో వచ్చారు. ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ... అర్థమైం దా రాజా..- అంటూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉత్తేజభరితంగా ప్రసంగించారు.

⏭ వివరాలు 2లో..

# ఇజ్రాయిల్ మారణహోమానికి భారత్ మద్దతు!

**ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్**



న్యూఢిల్లీ: గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమం,యుద్ధ నేరాలకు భారత్ పరోక్షంగా మద్దతు ఇస్తోందంటూ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక దిగ్భ్రాంతికరమైన విషయాన్ని వెల్లడించింది.గాజాలో మారణహోమం జరపడానికి ఇజ్రాయిల్ ఉపయోగించిన ఆయుధాలలో అధిక శాతం భారత్ నుంచే వచ్చి ఉండవచ్చని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదిక పేర్కొంది.

⏭ వివరాలు 2లో..



ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి

# ఎయిర్‌బస్సు ఎందుకు?
## అని జగన్ ఎక్కడా అనలేదు

- వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి
- టీడీపీ నేతలు కావాలనే విషప్రచారం చేస్తున్నారన్న సజ్జల
- చిన్నారి అడిగిన మాటలనే జగన్ ప్రస్తావించారని వెల్లడి
- విమానాశ్రయం పనులు 80 శాతం వైసీపీ పాలనలోనే పూర్తయ్యాయన్న సజ్జల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విషయంలో అధికార తెలుగుదేశం పార్టీ నేతలు కావాలనే విషప్రచారం చేస్తున్నారని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

2 పేజీలో..

జిఎస్టిలో జోష్.. 14 నెలల్లోనే

# అత్యధిక వృద్ధి ..!




న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ శనివారం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం ... దేశంలో జులై నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది జులైతో పోలిస్తే ఇవి 15.4 శాతం పెరగడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో నెలవారీ జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్ల మార్కును అధిగమించడం ఇది రెండోసారి.

2 పేజీలో..

# కేరళలో వర్షబీభత్సం

**కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి**



ఇడుక్కి(కేరళ) : కేరళలో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. కేరళలోని ఇడుక్కి, కొట్టాయం జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో పలుచోట్ల భారీ కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి చెందారు. శిథిలాల కింద మరికొం దరు చిక్కుకుని ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇడుక్కి జిల్లా వాగమండ్‌లో కొండచరియలు విరిగిపడి ఒక ఇంటిపై పడటంతో వైకోమ్‌కు చెందిన ప్రభాకరన్ నాయర్ మృతి చెందారు.

- మిగతా 2లో..



# ఉగ్రరూపం దాల్చిన గోదావరి

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం :

"గోదావరి నదికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ఉధృతంగా పొంగి ప్రవహిస్తుంది. ఉధృతంగా పెరుగుతున్న గోదావరి వరద భద్రాచలం వద్ద శనివారం 56.10 అడుగులకు చేరుకొని నిలకడగా ఉంటూ సాయంత్రానికి 55.90 అడుగులకు చేరుకొని తగ్గుముఖం పట్టి ప్రవహిస్తుంది. దీంతో భద్రాచలం వద్ద అక్కడి అధికారులు మూడోవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది. అదేవిధంగా విఆర్ పురం మండలం వద్ద పెరుగుతున్న గోదావరి ఉధృతి శనివారం నాటికి 50 అడుగులకు చేరుకొని ఉధృతంగా ప్రవహిస్తుంది. విఆర్ పురం వద్ద ప్రవహిస్తున్న వరద ఉద్ధృతి డేంజర్ లెవెల్లో ప్రవహిస్తుంది."



- జలదిగ్బంధంలో చిక్కుకున్న దాదాపు 40 గ్రామాలు
- వరద నీటమునిగిన ఇళ్లు
- మూడోవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్న గోదావరి.
- రోడ్లపైకి చేరుకొని ప్రవహిస్తున్న వరద ఉధృతి.
- భయంగుప్పిట్లో మగ్గుతున్న లోతట్టు గ్రామాల ప్రజలు.
- సహాయక చర్యలు కోసం లాంచీలు, నాటు పడవలను ఉపయోగిస్తున్న అధికారులు.

2లో..



ప్రజాభూమి
ఆదివారం, ఆగస్టు 2, 2026


# జిఎస్టిలో జోష్.. 14 నెలల్లోనే అత్యధిక వృద్ధి ..!

అంతకుముందు ఏప్రిల్‌లో రూ.2.43 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. జీఎస్టీ వసూళ్లలో నమోదైన ఈ పెరుగుదల దేశ ఆర్థిక వ్యవస్థలో కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనే సంకేతాలను ఇస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గత 14 నెలల్లో నమోదైన అత్యధిక వార్షిక వృద్ధి ఇదేనని వెల్లడించింది. దేశీయ వినియోగం పెరగడం, వ్యాపార కార్యకలాపాలు ఊపందుకోవడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని తెలిపింది. గత ఏడాది జులైలో రూ.1.83 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు ఈసారి రూ.2.11 లక్షల కోట్లకు పెరిగాయి. దేశీయ లావాదేవీల నుంచి వచ్చే జీఎస్టీ ఆదాయం 10.1 శాతం వృద్ధితో రూ.1.45 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే నెలలో ఇది రూ.1.31 లక్షల కోట్లుగా నమోదైంది. మరోవైపు దిగుమతులపై జీఎస్టీ వసూళ్లు 28.8 శాతం పెరిగి రూ.66,511 కోట్లకు చేరుకోవడం గమనార్హం. దీంతో మొత్తం జీఎస్టీ వసూళ్లలో దిగుమతుల వాటా కూడా పెరిగింది.జులై నెలలో జీఎస్టీ రీఫండ్‌లు 13.1 శాతం పెరిగి రూ.29,968 కోట్లుగా నమోదయ్యాయి. రీఫండ్‌లను మినహాయించిన తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ.1.81 లక్షల కోట్లకు చేరగా, ఇది గత ఏడాదితో పోలిస్తే 15.8 శాతం అధికం. ఇందులో దేశీయ నికర ఆదాయం 10.5 శాతం పెరిగి రూ.1.27 లక్షల కోట్లుగా నమోదైంది. కస్టమ్స్ జీఎస్టీ ద్వారా వచ్చిన నికర ఆదాయం 30.3 శాతం వృద్ధితో రూ.54,223 కోట్లకు చేరింది.

2026-27 ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో మొత్తం జీఎస్టీ వసూళు రూ.8.43 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో ఇవి రూ.7.66 లక్షల కోట్లుగా ఉండగా, ఈసారి 10.1 శాతం వృద్ధి నమోదైంది. ఇదిలా ఉండగా, ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక ప్రకారం జీఎస్టీతో పాటు ప్రాథమిక ఎక్సైజ్ సుంకంలో రాష్ట్రాల వాటాను పరిగణనలోకి తీసుకుంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు గత ఏడాదితో పోలిస్తే సుమారు రూ.1.43 లక్షల కోట్ల మేర అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని అంచనా వేసింది.

# కేరళలో వర్షబీభత్సం

అయితే ఆయన మృతదేహం ఇంకా లభ్యం కాలేదు. అదూర్మలలో మరో కొండచరియ విరిగిపడటంతో ఒక వ్యక్తి గల్లంతయ్యారు. కొచ్చి-ధనుష్కోడి జాతీయ రహదారిపై అడిమాలి సమీపంలోని మాచిప్లావు వద్ద కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు కొట్టాయం జిల్లా పయ్యనితోటంలో జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మరణించగా, అతని తల్లి శిథిలాల కింద కూరుకుపోయారు. జోసెఫ్ అనే యువకుడు ప్రాణాలు కోల్పోగా, అతని తల్లి కోసం రెస్క్యూ సిబ్బంది గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఉప్పుతుర ప్రాంతంలో పుల్లకాయరు నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో కొక్కయార్ వంతెన మునిగిపోయింది. చుట్టుపక్కల ఆరు ఇళ్లు జలమయం కావడంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎరట్టుపేట, కాంజిరపల్లి, కూట్టిక్కల్, ఎరుమేలి ప్రాంతాల్లో వరద పోటెత్తడంతో జనజీవనం పూర్తిగా స్థంభించిపోయింది. వందలాది నివాసాలు నీట మునిగాయి. ఎరట్టుపేటలో అర్ధరాత్రి ఒక్కసారిగా వరద నీరు పెరగడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. జిల్లాలోని చిన్న ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తివేశారు.

# ఇజ్రాయిల్ మారణహోమానికి భారత్ మద్దతు!

ప్రపంచవ్యాప్తంగా అమెరికా-ఇజ్రాయిల్ కూటమి కొనసాగిస్తున్న వర్ణవివక్ష,మారణహోమం,అంతర్జాతీయ చట్టాల ప్రకారం జరుగుతున్న ఇతర నేరాలలో భారత్ కూడా ఎలా భాగస్వామిగా ఉందో ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. 'మేడ్ ఇన్ ఇండియా:ఇజ్రాయిల్‌కు ఆయుధాలు,మందుగుండు సామగ్రి సరఫరా'అనే శీర్షికతో ప్రచురించిన ఈ నివేదికలో,ఇజ్రాయిల్‌కు కేంద్ర ప్రభుత్వమే ప్రధాన ఆయుధ సరఫరాదారు అని కూడా పేర్కొనబడింది.చిన్న ఆయుధాలు,వాటి భాగాలు,మెషిన్ గన్ విడిభాగాలు,పేలుడు పదార్థాలు,ఫిరంగి గుండ్లు వంటి మందుగుండు సామగ్రి భారత్ నుంచి ఇజ్రాయిల్‌కు ఎగుమతి చేయబడ్డాయి.అక్టోబర్ 7, 2023నుంచి నవంబర్ 30, 2025మధ్య 2,500కు పైగా సరుకుల రవాణా జరిగిందని నివేదిక తెలిపింది.

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి

పెరుగుతున్న వరద ఉధృతి వల్ల మండలంలోని పలుచోట్ల రహదారుల పైకి వరద నీరు చేరుకొని ప్రవహిస్తున్నాయి. మండలంలోని రామవరం రామవరప్పాడు గ్రామాల మధ్య గల వాగు నుంచి వరద నీరు రోడ్డుపైకెక్కి ప్రవహిస్తుంది, అదేవిధంగా తుష్టివారిగూడెం, అడవి వెంకన్నగూడెం గ్రామాల మధ్యలో కూడా వరద నీరు రోడ్డుపైన ప్రవహిస్తుంది, చెంతరేవుపల్లి టూ కన్నాయిగూడెం, కన్నాయిగూడెం టూ సున్నంవారి గూడెం, శ్రీ రామగిరి టూ సీతంపేట, సీతంపేట టూ మొద్దులగూడెం, అదేవిధంగా వడ్డీగూడెం టూ వడ్డీగూడెం, ఇప్పూరు టు పాచవరం గ్రామాల మధ్య పెరుగుతున్న వరద ఉధృతి రోడ్డు పై నుంచి ప్రవహిస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరుకొని ప్రవహించడం వల్ల దాదాపు 40 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతి ప్రభావంతో చింతూరు విఆర్ పురం మండలానికి, మరోవైపు కూనవరం విఆర్ పురం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి, అదేవిధంగా జలదిగ్బంధంలో చిక్కుకున్న 40 గ్రామాలకు, మండల కేంద్రానికి రాక పోకలు నిలిచిపోయాయి, అత్యవసర పరిస్థితుల్లో మండలానికి రాకపోకలు నిర్వహించేందుకు అధికారులు మర పడవలను ఆయా గ్రామాల వద్ద ఏర్పాటు చేశారు. అలాగే వడ్డిగూడెం, వడ్డిగూడెం కాలనీ, చింతరేవుపల్లి, శ్రీరామగిరి తదితర లోతట్టు గ్రామాల్లోని వందలాది ఇళ్లు వరద నీటిలో మునిగాయి.

### ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్‌బస్సు ఎందుకు?

# అని జగన్ ఎక్కడా అనలేదు

భోగాపురం విమానాశ్రయం అంశంపై వైసీపీని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలను టీడీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నారని సజ్జల ధ్వజమెత్తారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్‌బస్సు ఎందుకు? అని జగన్ ఎక్కడా అనలేదని... ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించే సమయంలో ఓ చిన్నారి అడిగిన మాటలను మాత్రమే జగన్ ప్రస్తావించారని.. దాన్ని అధికార పార్టీ నేతలు తప్పుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

గతంలో చంద్రబాబు కేవలం ఒక నల్లరాయిని తెచ్చి హడావుడిగా శంకుస్థాపన చేసి సరిపెట్టారని సజ్జల విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే భూసేకరణ, పరిహారం చెల్లింపులు, కీలక అనుమతులన్నింటినీ క్లియర్ చేసి శరవేగంగా పనులు జరిపించామని గుర్తు చేశారు. ఎయిర్‌పోర్టుకు సంబంధించిన 80 శాతం పనులు వైసీపీ పాలనలోనే పూర్తయ్యాయని, మిగిలిన కొద్దిపాటి పనులను మాత్రమే ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. కష్టమంతా ఒకరు చేస్తే ఆ క్రెడిట్ మొత్తాన్ని చంద్రబాబు చోరీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని... ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మిగిలిన పనులను పూర్తి చేయాల్సిందే కదా అని అన్నారు. భోగాపురం విమానాశ్రయం సాకారమవ్వడంలో నాటి జగన్ ప్రభుత్వ కృషి అత్యంత కీలకమైనదని సజ్జల స్పష్టం చేశారు.

# నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం

ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి :** ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార--గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రధాని చేతుల మీదుగానే పోలవరం... అమరావతి :** విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

**మోదీ విధానం 'నేషన్ ఫస్ట్' :** ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్దాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, "రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్" మోదీయేనని వ్యాఖ్యానించారు.

**ఎయిర్ పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను ఆసక్తిగా తిలకించిన ప్రధాని :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ప్రధాని ప్రశంసలు :** రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు--ఉపాధి--అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.

# ఎర్రబస్సే రాదన్నారు లిఎయిర్ బస్సు తెప్పించాం..

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

**ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చిన నమో :** ఎయిర్ పోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావీరుడు అల్లూరి సీతా రామరాజు గారు నడయాడిన గొప్ప నేల ఉత్తరాంధ్ర. ఈ రోజు నుంచి ఈ నేల చరిత్ర, పౌరుషం గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ రోజు కేవలం ఒక ఎయిర్ పోర్ట్ ప్రారంభం మాత్రమే కాదు. మన నమో గారి వికసిత్ భారత్, మన సీబీఎన్ గారి విజన్ కలిసిన రోజు. ఉత్తరాంధ్ర భవిష్యత్తు మారే రోజు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకెళ్లే రోజు. ఈనేలపై స్వాతంత్ర్యం కోసం పోరాడింది అల్లూరి సీతారామ రాజు గారు అయితే ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు ఇచ్చింది మన నమో. రైతుల త్యాగం, కార్మిక కష్టం, మన సీబీఎన్ విజన్‌కు ప్రతిరూపం ఈ విమానాశ్రయం. అల్లూరి సీతా రామరాజు గారికి ఉన్న పట్టుదల, పౌరుషం, దేశ భక్తి నాకు మన నమోలో కనిపిస్తుంది. నమో అంటే ధైర్యం, నమో అంటే విశ్వాసం, నమో అంటే సురక్షిత భారత్. నమో అంటే శత్రువు గుండెల్లో భయం, అభివృద్ధి, పేదల సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా కోరుకునే వారికి ఒకే ఒక సమాధానం నమో.

**డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు వల్లే అభివృద్ధి :** రాష్ట్ర విభజన వల్ల మనం కట్టు బట్టలతో ప్రయాణం ప్రారంభించాం. అలాంటి రాష్ట్రాన్ని ఆదుకుంది మన నమో. దేశం మొత్తం నమో అంటే గౌరవ ప్రధాని నరేంద్ర మోదీజీ. ఏపీలో నమో అంటే నాయుడు జీ - మోదీజీ జోడి. ఆ ఇద్దరి కలయికే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. మన రాష్ట్రం లో అతి పెద్ద ఎయిర్ పోర్ట్ ను రికార్డ్ టైమ్ లో పూర్తి చేసారు. ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి పోలవరం, అమరావతి పూర్తి చెయ్యడానికి నిధులు ఇచ్చారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేసారు. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి విశాఖ ఉక్కుని కాపాడారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్,-రావీజూ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ మన రాష్ట్రానికి రావడానికి కారణం మన నమో.

**ఆ నమ్మకమే భోగాపురాన్ని ప్రపంచపటంలో పెట్టింది :** మోదీజీ విజన్ -- నాయుడుజీ ఎగ్జిక్యూషన్ -- ఇద్దరి ఏకైక లక్ష్యం వికసిత్ ఉత్తరాంధ్ర. మోదీగారు భారత్‌ను ముందుకు తీసుకెళు న్నారు. నాయుడు గారు ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళు న్నారు. వారిద్దరిపై ఇక్కడి ప్రజల నమ్మకమే భోగాపురాన్ని ప్రపంచపటంలో పెట్టింది. ఎన్డీఏకి కంచు కోట ఉత్తరాంధ్ర. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్ డిఏకి క్లీన్ స్వీప్ ఇచ్చారు. ఇప్పుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి మా బాధ్యత. నదులు, అడవులు, వనరులు, తీరప్రాంతం ఉత్తరాంధ్రకు వరం. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత ఉత్తరాంధ్రను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మార్చింది.

**జన్మభూమి రుణం తీర్చుకున్న జిఎంఆర్ :** రాజాం నుండి పారిశ్రామికవేత్తగా ఎదిగిన వ్యక్తి గ్రంధి మల్లికార్జునరావు గారు. రికార్డ్ టైమ్ లో ఎయిర్ పోర్ట్ నిర్మించి జన్మ భూమి రుణం తీర్చుకున్నారు. శ్రీకాకుళం ముద్దు బిడ్డ నా తమ్ముడు కేంద్ర మంత్రి రాముని కూడా అభినందిస్తున్నాను. 5నెలల ముందే ఎయిర్ పోర్ట్ పూర్తిచేసాడు. అల్లూరి సీతా రామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకి వరం. ఇది ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా మారబోతుంది. ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ హబ్ కాబోతుంది. పరిశ్రమలు, ఐటీ, టూరిజం, హాస్పిటాలిటీ రంగాలకు ఈ విమానాశ్రయం వారధి కాబోతుంది. రోడ్డు, రైలు, విమాన, వాటర్ కనెక్టివిటీతో ఉత్తరాంధ్ర ఆంధ్రప్రదేశ్ కి గ్రోత్ ఇంజన్ గా నిలుస్తుంది.

**ఉత్తరాంధ్ర అంటే వలసలు ఒకప్పుడు...ఇప్పుడు భవిష్యత్తు :** ఒక్కప్పుడు ఉత్తరాంధ్ర అంటే వలసలు, వెనకబాటుతనం, చిన్నచూపు. ఇప్పుడు ఉత్తరాంధ్ర అంటే ఉద్యోగాలు, ఉపాధి, బంగారు భవిష్యత్తు. ఇప్పుడు ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం విమానాలు ఎక్కాల్సిన అవసరం లేదు. అవకాశాలే విమానం ఎక్కి ఉత్తరాంధ్రకి వస్తాయి. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయింది. ఈ రెండేళ్లలో మన నమో రాష్ట్రానికి 5సార్లు వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ అన్నా, ఇక్కడ ప్రజలు అన్నా ఆయనకు ఎంతో ప్రేమ. రాష్ట్రం కోసం మనం అడిగినవన్నీ ఆయన ఇచ్చారు. గుజరాత్ లో ఒకే ప్రభుత్వం దీర్ఘకాలంగా కొనసాగుతోంది కాబట్టే అభివృద్ధి చెందింది. ఆంధ్ర ప్రదేశ్ కూడా అభివృద్ధి కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి. ఇది ఈస్ట్ ఇండియా కంపెనీ కాలం కాదు... ఇది ఈస్ట్ కోస్ట్ ఇండియా యుగం. ఇప్పుడు ఈస్ట్ కోస్ట్ ఇండియా ఉజ్వలంగా ప్రకాశిస్తోంది. సుందర్‌బన్ నుంచి శ్రీహరికోట వరకు, ఎన్డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాకెట్‌లాగా దూసుకుపోతూ అభివృద్ధి సాధిస్తోంది. ఇది నమో (నరేంద్ర మోదీ) శక్తి- అని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

# మూడు పార్టీలు ఉండడంతోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేగవంతం

జాతి ఎవరికీ తల వంచదు.. ఈ గుండె దేనికి భయపడదు అని చాటి చెప్పిన మన్యం వీరుడు, మహనీయుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి పేరు పెట్టడం గర్వంగా ఉందన్నారు. భోగాపురంలో నిర్మించిన శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు. శనివారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది నూతన అధ్యాయం. ఈ రోజు రూ. 17,435 కోట్ల అభివృద్ధి పనులు మోదీ చేతుల మీదుగా ప్రారంభం కావడం గొప్ప విషయం. ఈ పనులు వల్ల రోడ్ల అనుసంధానం మరింత పెరిగుతుంది. ఎనర్జీ సెక్టార్లలో పరిశ్రమలకు అనువైన ఇంధన సరఫరా జరిగి యువతకు మరింతగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

ఒక దేశం ఎప్పుడూ ప్రకటనలతో అభివృద్ధి చెందదు. మౌలిక సదుపాయాల కల్పన, సౌకర్యాలను మరింత విస్తృతం చేయడం ద్వారా దేశం ప్రగతి ప్రయాణంలో ముందుకు సాగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్, ఆత్మ నిర్భర భారత్ ప్రణాళికల్లో భారత్ ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే గొప్ప దార్శనికత ఉంది. కచ్చితంగా చరిత్ర మనం నిర్మించే కట్టడాలను కాదు ఆ కట్టడాలతో నిర్మించే భవిష్యత్ ను గుర్తు ఉంచుకుంటుంది.

**అభివృద్ధి బాటలు :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖపట్నంలో రూ. 2 లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభం చేశారు. ఎన్టిపిసి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రూ. 50 వేల కోట్లతో అమరావతి పనులు, రాయలసీమ అభివృద్ధికి 13,400 కోట్ల రూపాయల ప్రాజెక్టులు రాష్ట్ర నిర్మాణానికి బలమైన పునాదులుగా నిలుస్తాయి. విశాఖలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ద్వారా ప్రజల ఆకాంక్షలు తీరనున్నాయి.

**దేశానికి నిస్వార్థంగా సేవ చేసిన వారిని గౌరవించాలి :** పళ్ళున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు అంటారు.. రాజకీయాల్లోకి వచ్చాక నన్ను కూడా చాలామంది అనరాని మాటలు అన్నారు. ఎన్నో నిందలు పడ్డాను. అయితే భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఇష్టానుసారం కొందరు తూలనాడుతుంటే గుండె కదిలిపోయింది. భారతదేశం ఒకప్పుడు.. ఖజానా దగ్గర ఉన్న బంగారాన్ని విదేశాలకు తరలించి తాకట్టు పెట్టి, రోజువారీ కార్యకలాపాలు నిర్వర్తించే దుస్థితి ఉండేది. ఆ పరిస్థితి నుంచి ఈనాడు ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా మన దేశం రూపొందడంలో మూడోసారి ప్రధానిగా తన బాధ్యతలను ఎంతో నిబద్ధతగా నిర్వర్తిస్తున్న నరేంద్ర మోదీ ని అనరాని మాటలు అనడం బాధించింది. కన్నీళ్లు వచ్చాయి, బాధ పడ్డాను. దేశం కోసం నిస్వార్థం గా కష్టపడే వారికి ఇవా బహుమతులు అనిపించింది?

**ఒక్క రోజు సెలవు తీసుకోని ప్రధాని :** పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా భారతదేశాన్ని ముందుకు నడిపిన వ్యక్తి మోదీ కొత్త తరం మోదీ పడిన తపన, శ్రమ తెలుసుకోవాలి. భారతదేశానికి విదేశీ పెట్టుబడులు బలంగా వస్తున్నాయి. విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో మన దగ్గర ఉన్నాయి. శత్రు దేశాలు మన అభివృద్ధిని చూసి ఈర్ష పడుతున్నాయి. ఒక పక్క దేశాన్ని ముందుకు నడిపిస్తూ, సరిహద్దుల వద్ద శత్రుదేశాలతో పోరాడాలి. అంతర్గత శత్రువులతోనూ పోరాటం చేయాలి. అలాంటి వ్యక్తికి మనం చేయాల్సింది ఏమైనా ఉంది అంటే- మేమంతా మీ వెనుక ఉన్నాం.. దేశం కోసం మీతో కలిసి నడుస్తాం అనే భరోసాను గౌరవ ప్రధానికి మనం కల్పించాలి. మీ మీద మాట పడితే యావత్ భారతదేశం మీద మాట పడినట్లే అనే బలం ఇవ్వాలి. నేను సభా వేదిక సాక్షిగా చెబుతున్న... భారతదేశంలో శ్రీ నరేంద్ర మోదీ గారికి సాటిగల నాయకుడు మరొకరు లేరు. రారు రాబోరు. 144 కోట్ల భారతీయుల ఆకాంక్షలను ఆశలను బలంగా ముందుకు తీసుకు వెళ్తుంటే, ఎన్నో సవాళ్ళను ఆయన చిరు మందహాసంతోనే స్వీకరిస్తున్నారు.. వాటిని పరిష్కరిస్తున్నారు.

**యువత దేశానికీ వనరు :** 25 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న




తల్లిదండ్రులకు ముఖ్యంగా నేను చెప్పేది ఒక్కటే. పిల్లలకు సరైన సంస్కారం, సంప్రదాయం నేర్పడం మన బాధ్యత. వారిని దేశానికి ఉపయోగపడే గొప్ప వనరులుగా మార్చాల్సిన ప్రాథమిక బాధ్యత మనపైనే ఉంది. ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ వీడియో చూశాను. ఆయనను ఇష్టానుసారం తిట్టిన, తూలనాడిన యువతను సైతం పెద్ద మనసుతో ఆయన క్షమించడం గొప్ప విషయం. ఆయన స్వచ్ఛమైన మనసుకు వందనం. దేశాన్ని ముందుకు నడిపించడం అంటే రామకార్యం. హనుమంతుడు రామకార్యం నిమిత్తం లంకకు లంఘించినప్పుడు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొన్నాడు. అలాంటిది 144 కోట్ల మంది భారతీయులను ముందుకు నడిపించడం అంటే సాధారణ విషయం కాదు. అది మహాకార్యం. అలాంటి మోదీ కి మనం ఎం ఇవ్వగలం..? ఆయనకు బలమైన మన విధేయత ఇవ్వాలి. ఆయన వద్దు అనుకున్న రోజు అధికారం పోవాలి తప్ప, అప్పటివరకు మోదీ దేశాన్ని ముందుండి నడిపించాలని కోరుకొంటున్నాను" అన్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, ఆగష్టు 02, 2026



# సప్తసింధు 2026-సృజనాత్మక సంగమం

**- సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం.. ఒకే వేదికపైకి**
**- వారసత్వ పరిరక్షణలో యువతదే కీలక పాత్ర**
**- ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందడుగు వేయాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్ప సంపద పరిరక్షణతో పాటు వాటిని భావితరాలకు చేరవేయడంలో యువతదే కీలక పాత్ర అని.. ఇందుకు దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఏఈ ఫౌండేషన్.. , స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ), విశ్వబంధు ట్రస్ట్, ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ (ఐజీఎన్‌సీఏ) సంయుక్త భాగస్వామ్యంతో శనివారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ)లో సప్త సింధు–2026: అమరావతి ఎడిషన్ ప్రారంభమైంది. సప్త నదుల విశిష్టత స్ఫూర్తితో దేశంలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు, అధ్యాప కులు, వాస్తుశిల్పులు, కళాకారులు, పరిశోధకులు, సాంస్కృతిక రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి నవ ఆలోచనల మేధోమథనం, సృజనాత్మకత, వారసత్వ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు జరగనుంది. యువ త సృజనాత్మకతను ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలు, టెంపుల్ ఆర్కిటెక్చర్ పోటీలకు ఇది వేదికగా నిలిచింది. ఏఈ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీత మిశ్రా, ఎస్‌పీఏ (విజయవాడ) డైరెక్టర్ డా. రమేష్ శ్రీకొండ, విశ్వబంధు ట్రస్ట్ ఫౌండర్ యమునా పాఠక్, ఐజీఎన్‌సీఏ రీజనల్ సెంటర్ - తిరుపతి రీజనల్ డైరెక్టర్ డా. కేటీవీ రాఘవన్ తదితరుల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమం యువత సృజనకు కొత్త ఊపు తెచ్చింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థుల ఆర్కిటెక్చర్ కళా వైభవానికి ప్రతికలుగా నిలిచిన డిజైన్లను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువ వాస్తుశిల్పులు, అధ్యాపకులు, కళాకారులు, పరిశోధకులు పరస్పర అనుభవాలను పంచుకోవడం ద్వారా కొత్త ఆలోచనలు, సృజనాత్మక దృక్పథాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. వాస్తుశిల్పం, వారసత్వ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాల్లో యువత సృజనాత్మకత దేశ భవిష్యత్తుకు దోహదపడుతుందని చెప్పారు. సప్త సింధు– 2026.. కేవలం ఒక సదస్సు మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం, విద్య, యువత సృజనాత్మకతను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఓ గొప్ప వేదిక అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

## అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి అత్యాధునిక కంటి ఆపరేషన్ థియేటర్..

### ఇక స్థానికంగానే నేత్ర శస్త్రచికిత్సలు!



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కృష్ణాజిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది.జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, వైస్ చైర్మన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లోకనాథం దయాకర్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ జి.భానుమూర్తి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది.అవనిగడ్డ నియోజకవర్గంలో లంక గ్రామాలు అధికంగా ఉండ టంతో కంటి వైద్య సేవలు అందుబాటులో లేక ప్రజలు శస్త్రచికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లా ల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య విభాగం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ జి.భానుమూర్తి ఆసుపత్రికి మంజూరైన అత్యాధునిక పరికరాలు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సాధించిన పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు. కొత్త సదుపాయాల ద్వారా అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్యం, శస్త్రచికిత్సలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జిల్లా అంధత్వ నివారణ అధికారి చేసిన కృషిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభినందించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఇది కీలక అడుగని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావెళ్ళ కృష్ణ సేవా సొసైటీ ప్రధాన కార్యదర్శి రావెళ్ళ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**పెండింగ్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలి**
**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో 2026 సెప్టెంబర్ 12వ తేదీ (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని న్యాయస్థానాల పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. ఇందులో సివిల్ కేసులు, రాజీకి వీలైన క్రిమినల్ కేసులు, ఎక్సైజ్‌కు సంబంధించిన రాజీ కేసులు తదితర వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.వ్యాజ్యదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సమయం, వ్యయం ఆదా కావడంతో పాటు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

## హామీల అమలుకే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది గోపు సత్యనారాయణ

**కానూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోలాహలం**

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

ప్రతి నెల 1వ తారీఖునే లబ్ధిదారుల హస్తాలకు పింఛన్లను అందించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ఎంతో అభినందనీయమని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం, కానూరు పంచాయతీ పరిధిలోని జి. కానూరు గ్రామంలో శనివారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత వేగంగా, పారదర్శకంగా పింఛన్ల పంపిణీ జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వ పింఛన్ల వివరాలు:వృద్ధాప్య పింఛను: ₹4,000/-దివ్యాంగుల పింఛను: ₹6,000/-డయాలసిస్ బాధితులకు: ₹10,000/-మంచానికే పరిమితమైన వారికి / పక్షవాతం ఉన్నవారికి: ₹15,000/-"దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత సమర్థవంతంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛను పథకాన్ని అమలు చేస్తున్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోంది."— గోపు సత్యనారాయణ, కృష్ణా జిల్లా వికలాంగుల హక్కుల పరిరక్షణ / టిడిపి ప్రధాన కార్యదర్శికార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సిబ్బంది:ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముఖ్య నేతలు మోక వెంకన్న, కమ్మగట్టి అశోక్, వీర సత్యనారాయణ, సిద్దిరెడ్డి వేణు, దేవిరెడ్డి సత్యనారాయణ, గోకపై విజయ్, స్వర్ణతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.





## దేవాదాయ శాఖకే వన్నె తెచ్చిన మెరుగు మాల సేవలు ఏసీ శ్రీలలిత

**- జగన్నాథపురం దేవస్థాన ఉద్యోగి వెంకటరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం జగన్నాధపురంలోని చారిత్రాత్మక శ్రీ జగన్నాథ స్వామి దేవాలయంలో 36 సంవత్సరాల పాటు నిబద్ధతతో సేవలందించి దేవాదాయ శాఖకే వన్నె తెచ్చారని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ) శ్రీలలిత కొనియాడారు. ఆలయ ఉద్యోగి మెరుగు మాల వెంకటరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ శనివారం దేవాలయ ప్రాంగణంలో ఆత్మీయులు, బంధుమిత్రులు, దేవాదాయ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీ శ్రీలలిత మాట్లాడుతూ..."నీతి, నిజాయితీలతో సేవలు అందించిన వెంకటరెడ్డి ప్రతి ఒక్కరికీ ఆదర్శం. భగవంతుని అపారమైన ఆశీస్సులు ఉండటం వల్లే ఆయన కుమార్తె, కుమారుడు అమెరికాలో స్థిరపడి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు."ఆలయ అభివృద్ధికి నిరంతర కృషిప్రముఖ న్యాయవాది, జగన్నాధపురం వాస్తవ్యులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, వెంకటరెడ్డి 36 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కీర్తిశేషులు మాదిరెడ్డి పాండురంగా రావు, పూర్వపు ఈవో తిక్కిశెట్టి మోహన్ రావుల సహకారంతో ఆలయ ప్రాంగణంలో దుకాణాలు నిర్మించి, దేవస్థానానికి శాశ్వత ఆదాయం సమకూరేలా పటిష్ట చర్యలు చేపట్టారని గుర్తుచేశారు.600 ఏళ్ల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రంలో సేవించడం అదృష్టంజనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ, పూరి జగన్నాథ స్వామి ఆలయం తర్వాత అత్యంత ప్రాచీనమైన 600 ఏళ్ల ఘన చరిత్ర ఈ జగన్నాథపుర క్షేత్రానికి ఉందన్నారు. సుభద్ర, బలరామ సహిత జగన్నాథుని సన్నిధిలో 36 ఏళ్ల పాటు సేవ చేసి, ఇక్కడే విరమణ పొందడం వెంకటరెడ్డికి దక్కిన గొప్ప అదృష్టమని, ఆయన శేష జీవితాన్ని ఆనంద ఆరోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఘనంగా సత్కారం - పలువురు ప్రముఖుల హాజరుసభ అనంతరం మెరుగు మాల వెంకటరెడ్డి - అరుణ దంపతులను దేవాదాయ శాఖ ఉద్యోగులు, ప్రముఖులు, బంధుమిత్రులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.హాజరైన ప్రముఖులు:సుధీర్ ఆచార్యులు (ప్రధాన అర్చకులు, జగన్నాథ స్వామి దేవస్థానం)జొన్నలగడ్డ రాజేష్ (ఆర్టీసీ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి)ఆంజనేయ స్వామి (ఈవో, రామలింగ స్వామి దేవస్థానం)తిక్కిశెట్టి రామ్మోహన్రావు (ఈవో, జోడిగుడులు)గంపల కృష్ణ (చైర్మన్), గంపల గంగ భవానిలంకిశెట్టి సాయిబాబు తదితరులు.ఈ ఆత్మీయ వీడ్కోలు సభలో పలు దేవస్థానాల సిబ్బంది, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటరెడ్డి సేవలను కొనియాడారు.

## వైకుంఠ ధామానికి వీడని గ్రహణం

**అవసాన దశలోనూ అవస్థలే.. చెత్త నిలయంగా మారిన పోతేపల్లి స్మశాన వాటిక**
**కనీస వసతులు లేక అంత్యక్రియలకు తీవ్ర విఘాతం..**
**అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మనిషి జన్మకు ఆఖరి ప్రయాణ స్థానమైన వైకుంఠ ధామం నేడు అనాథగా మారింది. కడసారి వీడ్కోలు పలికే వేళ కంటినీరు తుడవాల్సిన చోట... దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిన దుస్థితి దాపురించింది. మచిలీపట్నం-పెడన ప్రధాన రహదారి పక్కన, ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఉన్న పోతేపల్లి స్మశాన వాటిక ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురై చెత్తమయంగా మారింది.ప్రధాన సమస్యలు – ఒక చూపులో:డంపింగ్ యార్డ్‌గా మారిన శ్మశానం: పట్టణంలో ఎక్కడైనా చెత్త ఉంటే డంపింగ్ యార్డుకు తరలించాలి. కానీ, ఇక్కడ ఏకంగా స్మశాన వాటిక పరిసరాల్లోనే చెత్త, వ్యర్థాలను పారబోస్తుండటంతో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.రహదారి రహిత నరకం: శ్మశానానికి వెళ్లేందుకు సరియైన దారి లేక, అంత్యక్రియల సమయంలో శవవాహనాలు, పాడె మోసే బంధువులు నరకయాతన అనుభవిస్తున్నారు.మౌలిక వసతులు శూన్యం: తాగునీరు, విద్యుత్ దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, రక్షణ గోడ వంటి కనీస సదుపాయాలు లేకపోవడంతో చీకటి పడితే ఈ ప్రాంతంలో అడుగుపెట్టడానికే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.



వర్షాకాలంలో అదనపు తిప్పలు: వానొస్తే చాలు చెత్త అంతా నానుతూ, కాలుష్య కాసారంగా మారి రోగాల బారిన పడేలా చేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరణానికీ దక్కని గౌరవం!"మనిషికి బ్రతికి ఉన్నప్పుడే కాదు... చనిపోయిన తర్వాత కూడా కనీస గౌరవం దక్కాలి. కానీ పోతేపల్లి స్మశాన వాటికలో పరిస్థితి చూస్తే గుండె తర్క్కుపోతోంది. పవిత్రంగా భావించే చోట చెత్త వేసి నరకసదృశ్యంగా మార్చారు."— స్థానికుల ఆవేదనతక్షణ పారిశుధ్య చర్యలు: స్మశాన వాటికలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాలి.మౌలిక వసతుల కల్పన: సీసీ రోడ్లు, రక్షణ గోడ, రాత్రి వేళల్లో వెలుగులు పంచే హైమాస్ట్ లైట్లు, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలి.

కఠిన చర్యలు: స్మశాన వాటిక స్థలంలో చెత్త పారబోసే వారిపై పంచాయతీ, పురపాలక అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.పోతేపల్లి పంచాయతీ పరిధిలోని ఈ స్మశాన వాటికను సమగ్రంగా పునరుద్ధరించి, ఆఖరి ప్రయాణానికి వచ్చిన కుటుంబాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## సహకార వ్యవస్థ రైతులకు అండగా నిలుస్తోంది

**నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్**
**రైతు కుటుంబాలకు బర్రంకుల పీఏసీఎస్ సహాయం**



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ

సహకార వ్యవస్థ రైతులకు అండగా నిలుస్తోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంక ట్రామ్ అన్నారు. శనివారం నాగాయలంక మండలం బర్రంకుల పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ తోట శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం కార్యక్రమం జరి గింది. సొసైటీ సభ్య రైతులు పులుగుజ్జు వెంకటేశ్వరరావు, కమతం నాగ వీర వెంకటేశ్వరరావు, తోట గోపాలరావు, తోట రంగారావు, పిరాటి శ్రీనివాసరావు అనే ఐదుగురు రైతులు ఇటీవల మృతి చెందగా వారి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు చొప్పున సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా అందజేశారు. పీఏసీఎస్ సంఘ సభ్యుల సంక్షేమ నిధి నుంచి రూ.ఆరు వేలు, కేడీసీసీ బ్యాంకు ద్వారా రూ.నాలుగు వేలు చొప్పున ఆయా కుటుంబాలకు సహా యం అందజేసినట్లు చైర్మన్ శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు ఏఓ గడ్డం రాజేష్, మాజీ సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, జనసేన నాయకులు బండ్రెడ్డి హరి, భోగాది శివవిష్ణు, మాదివాడ అర్జునరావు, తోట మానస, సొసైటీ సీఈఓ పీ.శ్రీనివాసరావు, త్రిసభ్య కమిటీ పర్సన్లు నాయుడు వెంకటేశ్వరరావు, కొప్పనాతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్ల రామయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన టీడీపీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పుట్టినరోజు వేడుకలను అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు.వర్ల రామయ్య పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు,యాసం చిట్టిబాబు,మాచవరపు ఆదినారాయణ,బండే రాఘవ,మెగవత్తు గోపి, అన్నపరెడ్డి లక్ష్మినారాయణ,కొల్లూరి ఇమ్మానియేలు, ఘంటసాల రాజమోహనరావు, దాసినేని శ్రీనివాసరావు, విశ్వనా థుని మురళి, బర్మా శ్రీను, లుక్క పిచ్చయ్య,షేక్ బావావలి,లుక్క శ్రీనివా సరావు,రాజులపాటి తాండవ,పులిగడ్డ చంద్ర,భూపతి నాంచారయ్య,రేపల్లె ముసలయ్య, ముళ్ళపూడి శ్రీనివాసరావు,కొండవీటి గోవిందు,నాగిడి రాంబాబు,కొల్లూరి వాసు,పిరాటి రాం బాబు, లింగం బాబూరావు,సిద్ధాబత్తుని హరిబాబు,గుడివాక మల్లికార్జునరావు,చెన్ను నాగ మల్లేశ్వర రావు,గుగ్గిలం శ్యామ్ కుమార్,పులిగడ్డ నాంచారయ్య,షేక్ బషీర్,నారేపాలెం శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం : టీడీపీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ

పేదలకు పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలు గు దేశం పార్టీ నాయకులు పేర్కొ న్నా రు. శనివారం అవనిగడ్డలో టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధి దా రుల సమస్యలను అడిగి తెలుసు కొని, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, డ్వాక్రా సంఘాల బలోపే తం వంటి పథకాల ద్వారా మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం తమకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని, జీవనోపాధికి ధైర్యాన్ని అందిస్తోందని లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, టీడీపీ నాయ కులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు,బండే రాఘవ,అన్నపరెడ్డి లక్ష్మణ, మెగవత్తు గోపి,బర్మ శ్రీను,పులిగడ్డ చంద్ర,కొండవీటి గోవింద్,బొప్పన శేషారావు,షేక్ బాబావలి, గాలం శ్రీను, భూపతి నాంచారయ్య,పిరాటి రాంబాబు,బర్మ బుజ్జి, తూమాటి ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 2 ఆగస్టు 2026

### మా కూతురి మృతికి కారకుడైన
# ఆర్ఎంపి వైద్యునిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**ప్రజాభూమి ప్రతినిది-వేలేరుపాడు**

తమకు ఏకైక సంతానమైన షోడే సుమలత 16 మృతికి కారణమైన ఆర్ఎంపి వైద్యుడు కే శ్రీనివాసరావు పై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి మృతురాలి తల్లిదండ్రులైన సోడే మారెమ్మ, జోగారావులు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ఇంటర్ చదువుతున్న తమ కుమార్తె చాతిలో నొప్పి వస్తుందని పేర్కొనడంతో తాము వేలేరుపాడు లోని ఆర్ఎంపి వైద్యుడు శ్రీనివాస్ వద్దకు తీసుకువెళ్లామని ఇతను తమ కుమార్తె వెన్ను భాగం నుంచి చిరంజీవితో నీరు తీశాడని నాడు మొదలు తమ కుమార్తె పరిస్థితి విషమించి తీవ్ర అస్వస్థతకు గురికావడం జరిగిందన్నారు. దీనితో



పాము తాము స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లగా వైద్యాధికారి ఈ పాపకు ఎక్కడ వైద్యం చేపించారని అడగటం దానికి మేము ఆర్ఎంపి వైద్యుడు శ్రీనివాస వద్ద చేపించామని చెప్పడంతో అతను ఆర్ఎంపి కి ఫోన్ చేసి ఇదేమి వైద్యం ఎందుకు ఇలా చేశావు అని మందలించడం జరిగిందన్నారు దానితో శ్రీనివాసరావు నా భర్త జోగారావు కి ఫోన్ చేసి నా వద్దకు తీసుకురండి నేను ఖమ్మంలో నా



బంధువుల వైద్యశాలకు పంపిస్తాననిష్ట పంపించడం జరిగిందన్నారు. అక్కడ వైద్యులు ఎనిమిది లక్షలు ఖర్చు అవుతుందని పేర్కొనడంతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆ తరుణంలో కొందరి సూచనల ప్రకారం మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు అప్పటికే పరిస్థితి విషమించి తమ కుమార్తె వైద్యం పొందే స్థితిని కోల్పోవడంతో 23వ తేదీ మృతి చెందడం జరిగిందని రోదనతో వినిపించారు. గతంలో ఇదే వైద్యుడు వచ్చి రాని వైద్యంతో ఎంతోమంది ప్రాణాలు పోవుటకు కారణమయ్యారని, ఆ సమయంలో వారందించిన ఫిర్యాదులకు అధికారులు స్పందించి ఉంటే,ఆ వైద్యశాల మూతపడి ఉండేదని,తమ ఏకైక కుమార్తెను కోల్పోయే వారము కారమని విలపించారు. ఇప్పటికైనా ఆ వైద్యునిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కు పిర్యాదు చేయటం జరిగింది అన్నారు.

## తోటపల్లి ఆర్అండ్బి రహదారి దుస్థితి
-గుంతల్లో నిల్వ నీరు.. ప్రజలకు నిత్యం ఇబ్బందులు





**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

తోటపల్లి గ్రామంలోని ఆర్అండ్బి రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, పాద చారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం నెలకొంది. తోటపల్లి గ్రావెల్ క్వారీ నుంచి భారీ వాహనాల రాక పోకల వల్లే రహదారి మరింత దెబ్బతిన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఈ రహదారిని పూర్తిస్థాయి సిమెంట్ రహదారిగా నిర్మించి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు, వాహనదారులు, పాదచారులు ప్రజాప్రతినిధులు, ఆర్అండ్బి అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై ఆర్అండ్బి డీఈ బాబురావును సంప్రదించగా, ఆగిరిపల్లి-చిన్న ఆగిరిపల్లి-తోటపల్లి గ్రామాల పరిధిలో సిమెంట్ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని, అప్పటివరకు రహదారిపై ప్యాచ్వర్క్ చేపట్టి తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

విద్యార్థుల ఆవిష్కరణలకు వేదికగా 'ఇంటెల్లీఫ్యూజన్'

## 50 పరిశోధనా పత్రాలు - 60 వినూత్న ప్రాజెక్టుల ప్రదర్శన





**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

డా. ఆర్.వి.ఆర్, ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లో కంప్యూటర్ సైన్స్ (కృత్రిమ మేధస్సు-యంత్ర అభ్యాసం) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటెల్లీఫ్యూజన్ సాంకేతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులు రూపొందించిన సుమారు 50 పరిశోధనా పత్రాలను ప్రచురణకు సమర్పించగా, 60 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా హెచ్సీఎల్టెక్ ఏఐ క్లబ్ అధ్యక్షుడు సురేష్బాబు బొర్రా, అమెరికాలోని స్పినాబాట్ సాంకేతిక విభాగం అధిపతి భాస్వంత్ దేవ్ పాల్గొని, విద్యార్థుల ఆవిష్కరణలు దేశ సాంకేతికాభివృద్ధికి, నూతన సంస్థల ఏర్పాటుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ ఆర్. వెంకటరావు, వైస్ ఛాన్సలర్ ఆర్.ఎస్. సంబశివరావు, సీఈఓ తేజ, రిజిస్ట్రార్ రాఘవరావు, ప్రో వైస్ ఛాన్సలర్లు జి. నాగభాస్కర్, జి. సంబశివరావు, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎన్.వి. సురేంద్రబాబు, విభాగాధిపతి బి. దాశరథరామ్తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెబాటలో ఈగల్.. గంజాయి నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం
నెక్కలం గొల్లగూడెంలో అవగాహన సదస్సు..

గ్రామస్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ





**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఈగల్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'పల్లెబాటలో ఈగల్' కార్యక్రమంలో భాగంగా శని వారం ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలో మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూ లనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈగల్ ఐజీ పీ ఏకే రవికృష్ణ ఆదేశాలు, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఈగల్ ఎస్పీ కె.ఎం. మహేశ్వర రాజు ముఖ్య అతిథిగా హాజరై, గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజల భాగ స్వామ్యం అత్యంత కీలకమని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి కుటుంబం, గ్రామ పెద్దలు, సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్థులతో మాద కద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈగల్ ఇన్స్పెక్టర్ ఎం. రవీంద్ర మాట్లాడుతూ గంజా యి వినియోగదారులకు పునరావాసం కల్పించడం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, ఆపరేషన్ వజ్రప్రహార్ ద్వారా గంజాయి విక్రయం, రవాణా, వినియోగంపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అక్రమ మాదకద్రవ్యాల సమాచారం తెలిసిన వెంటనే 1972 ఈగల్ టోల్ఫ్రీ హెల్ప్లైన్కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో ఈగల్ అధికారులు, నూజివీడు రూరల్ పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని గంజాయి రహిత గ్రామ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## ట్రాక్టర్ పై వరద ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కలెక్టర్..
మండలంలోని గోదావరి ముంపు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ క్షేత్రస్థాయి పర్యటన

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం..**



గోదావరి నది పరివాహక ప్రాంతాలలో ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రభావం కొనసాగు తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండలంలోని పంద్రాజుపల్లి నుండి కోతులగుట్ట వరకు ఉన్న ముంపు ప్రభావిత ప్రాంతాలను ట్రాక్టర్ పై వెళ్లి పరిశీలించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా అంచనా వేశారు.ఈ పర్యటనలో చింతూరు సబ్ కలెక్టర్ శుభం నొక్వల్తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజల భద్రత, తాగునీరు, ఆహారం, పునరావాసం వంటి అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.వరదల సమయంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, ప్రభుత్వ యంత్రాంగం మరియు డిజాస్టర్ మేనేజ్మెంట్ సంస్థలు జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. నది పరివాహక ప్రాంతాల ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# మాల మహానాడు కామవరపుకోట నూతన కమిటీ ఎంపిక

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

కామవరపుకోటలో రాష్ట్ర లీగల్ కన్వీనర్ తొర్ల పాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన మహానాడు సమావేశం. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ . ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల దండ వేసి అనంతరం రాజేష్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు స్సీ హోదా సాగించాలని 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఈ ఉద్యమానికి ప్రతి ఒక్క దళితుడు రోడ్డు మీదకు వచ్చి మన యొక్క నిరసన తెలియజేసి మన హక్కులను మన సాధించుకోవాలని



ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీని నూతన కమిటీని రాజేష్ గారు నియమించారు.కామవరపుకోట మండల అధ్యక్షులుగా ఆడమిల్లి అచ్చయ్యను, కామవరపు కోట మండల ఉపాధ్యక్షులుగా మాటూరు మధును మండల యూత్ ప్రెసిడెంట్ గా సకలబత్తుల మిన్ను బాబును, యూత్ వైస్ ప్రెసిడెంట్ గా నత్త అఖిల్ ను, కార్యదర్శిగా మల్లెల కాంతారావును,ఏలూరు జిల్లా కార్యదర్శిగా లేటు ఇశ్రాయేలును,మండల ట్రెజరర్ గా చింతపల్లి సుదర్శన్ రాజును,మండల యువజన కార్యదర్శిగా నల్లమిల్లి సతీష్ ను,మండల సహాయ కార్యదర్శిగా లింగాల లక్ష్మణరావు నల్లి రాజేష్ నియమించారు.ఈ సమావేశంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ప్రాపర్టీ సెక్రటరీ పందు జగదీష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండె నగేష్ బాబు , రాష్ట్ర యువజన ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకర రాజేష్, రాష్ట్ర కార్యదర్శులు పీతల కృష్ణమూర్తి, మద్రే సామ్యూల్, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శులు ఏనుగుపల్లి చంద్రశేఖర్, గారపాటి నానాజీ, జంగారెడ్డిగూడెం టౌన్ ప్రెసిడెంట్ వెంపల రాజు, టౌన్ సెక్రటరీ సింగవరపు మనోజ్, టోకూరి వెంకటేష్, మారాసి బాల సుందరం, అందుగుల జాన్ మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్షాలు వెనకడిగేసాయి దొంగతనాలు ఊపు అందుకున్నాయి!

- ట్రాన్స్ఫార్మర్ వైర్లు దొంగతనానికి కామవరపుకోట మండలానికి ఎన్నుకున్నారు!
- సంవత్సరం కాలం నుండి అనేక దొంగతనాలు తడికలపూడి పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్నాయి!
- ఇప్పటివరకు ఒక్కటి కూడా ట్రేస్ చేయలేదు?

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

మెట్ట ప్రాంతంలో రైతులు వర్షాలు లేక అల్లాడిపోడుతున్న నేపథ్యంలో ట్రాన్ఫారములు దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఒక పక్కన పంటలు ఎండిపోతుంటే, మరో పక్కన పశువులకు నీళ్లు లేక అల్లాడి



పోతున్న రైతాంగం ఇబ్బందులకు మండలంలో ట్రాన్ఫార్మర్ల దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.అంకాలంపాడు పంచాయతీ జలపవారిగూడెంలో గత రాత్రి ఐదు త్రీ పేస్ ట్రాన్స్ఫార్మర్లను దొంగిలించా రు. పులగం సత్యనారాయణ రెడ్డి - పులగం ప్రతాప్రెడ్డి - కామిశెట్టి మూలయ్య - తొర్రపాటి పద్దాల గర్లకు చెందిన తోటల్లో ట్రాన్స్ఫార్మర్లలో రాగి తీగలు చోరీ చేసి .. ఖాళీ డబ్బాలు అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. గత రెండేళ్లుగా కామవరపుకోట మండలంలో రైతులకు చెందిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను చోరీ చేయడం ఆనవాయితీగా వస్తుంది .. రాగి తీగలు తీసేసి.. ఖాళీ డబ్బాలు అక్కడే వదిలేయడం, కేబుల్ వైర్లు కోసుకువెళ్లిపోడం, మోటార్లు చోరీ చేయడం సర్వసాధారణం అయిపోయింది. ఇక తాజాగా ఐదు ట్రాన్స్ఫార్మర్లలో రాగి వైర్లు కోసుకువెళ్లడంపై రైతులు కామవరపుకోట విద్యుత్ ఏడీ కి ఫిర్యాదు చేశారు. తడికలపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారు. దీనిపై స్టేషన్ ఎస్ఐ పద్మ మాట్లాడుతూ ఎఫ్ ఐ ఆర్ కట్టామని చెప్పారు.

## వరద ప్రభావిత గ్రామాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పర్యటన
బోటులో వెళ్లి ప్రజల పరిస్థితుల పరిశీలన - టార్పాలిన్లు పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వేలేరుపాడు మండలంలోని వరద ప్రభావిత గ్రామాలైన రుద్రమకోట, రేపాకగొమ్ము గ్రామాల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బోటులో వెళ్లి పర్యటించారు. గ్రామాల్లో పర్యటించి ప్రజలను నేరుగా కలిసి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.తాత్కాలిక పునరావాసం కోసం అవసరమైన టార్పాలిన్లను ప్రజలకు అందజేశారు. వరద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.గ్రామాలను ఖాళీ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లాలని ప్రజలను కోరారు. వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు సూచించే భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు.ఈ పర్యటనలో వేలేరుపాడు మండల టీడీపీ అధ్యక్షులు, బీజేపీ అధ్యక్షులు ఒలేటి బాలకృష్ణ, అమరవరపు అశోక్, మేచినేని సంజయ్, శివరాం, చాపర్ల శ్రీను, బత్తుల ముత్యాలు, బేతి శ్రీను, పోసి, సత్తిబాబు, గోపి పెంటారావు, ఎస్కె సలీం, సంతోష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి జడ్పీహెచ్ఎస్కు జిల్లా స్థాయిలో క్రీడా ఘనత
**డివిజన్ పోటీల్లో 15 మంది విద్యార్థుల ప్రతిభ - ఆగస్టు 6 నుంచి జిల్లా స్థాయి పోటీలు**

**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

నూజివీడు డివిజన్ పరిధిలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్-2026 అండర్-17, అండర్-23 క్రీడా పోటీల్లో ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 కబడ్డీ బాలుర విభాగంలో నలుగురు, వాలీబాల్ బాలుర విభాగంలో ఇద్దరు, వాలీబాల్ బాలికల విభాగంలో ఏడుగురు, యోగా బాలికల విభాగంలో ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడంతో మొత్తం 15 మంది జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. అలాగే అండర్-23 విభాగంలో ఆగిరిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 17 మంది



క్రీడాకారులు ఎంపిక కావడం మండలానికి గర్వకారణమని ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, వ్యాయామం శారీరక, మానసిక వికాసానికి ఎంతో అవస రమని ఆమె పేర్కొన్నారు. ఆగస్టు 6 నుంచి జరిగే జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొననున్నారని వ్యాయామ ఉపాధ్యాయులు శివనాగేంద్రరావు, సుగుణరావు, సాయికిషోర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి
# ఇంటింటికి తిరిగితే ఏముంది లాభం?

- స్థానిక సంస్థలలో తగిన బుద్ధి చెబుతారు?
- వైఎస్ఆర్సిపి నియోజవర్గ కన్వీనర్ -విజయరాజు

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ఇంటింటికి తిరిగితే ఏముంటుంది లాభమని వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు అన్నారు. కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన, చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు ముఖ్య అతిధులుగా కూటమి సర్కార్ మాయ మ్యానిఫెస్ట్ పై నిప్పులు చేరి గారు. ఆయన మాట్లాడుతూ కూటమి సర్కార్ అట్టర్ ఫ్లాప్ ఏది చేయకుండా ఏదో చేసేశాం అనే భ్రమని కల్పించటానికి ఇంటిటికి తిరుగుతున్నారు. మాయ మ్యానిపేస్ట్ తో అది ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజలు లోకల్ బాడీ



లోనే బుద్ధి చెప్తారు.ఎన్నికల హామీ 8 లక్షలు ఉద్యోగాలు ఇస్తాం అని లక్షలాది వాలంటీర్ ఉద్యోగాలు తీసేశారు.అలాగే ముఖ్యమైన అబద్దం నిరుద్యోగికి నెలకి మూడు వేలు ఇస్తాం అని మోసం చేశారు.బీసీ లకి 50 ఏళ్ళకే పెన్షన్ అని మోసం చేశారు.తల్లికి వందనం వచ్చిన సంవత్సరం ఎగనామం వైఎస్ఆర్సిపి పోరాటం చేయగా పోయిన సంవత్సరం ఈ సంవత్సరం అరకొర ఇచ్చారు.ఆడబిడ్డ నిధి ప్రతి నెల 1500 అని ఆడబిడ్డలని మోసం చేశారు.మా ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుకి రెండేళ్లలో 3.5 లక్షల కోట్లు పథకాలు అమలు చేయకుండా ఆ డబ్బు అంత ఏం చేశారు.వైస్సార్సీపీ ప్రభుత్వం లో ప్రజలకు డబట్ ద్వారా ఎన్ని పథకాలు అందించారో ప్రజలకి తెలుసు.ఇప్పుడు జరిగిన మోసం కూడా ప్రజలకి తెలుసు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారు.మేము అడుగుతున్నాం ఏం అమలు చేసాం అని సిగ్గు లేకుండా ఇంటింటికి వెళ్తున్నారు చంద్రబాబు. అలాగే ఆగస్టు 5 న దేవరపల్లి వైస్ జగన్ మోహన్ రెడ్డి రైతులని పరామర్శించటానికి వస్తున్నారు మన అందరు పెద్ద ఎత్తున జగన్ కి స్వగతం పలకాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన.
ముంపు బాధితులకు ప్రభుత్వ సహాయాన్ని అందచేత.



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.**

గోదావరి వరద చుట్టుముట్టిన రేపాకగొమ్ము, రుద్రంకోట గ్రామాలలో పోలవరం ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బాదిత ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికారులు సూచనలుమేర పునరావాసాలకు తరలి వెళ్లాలని కోరారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టార్పాలియన్లు,నిత్యవసర వస్తువులను ముంపు బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అమరవరపు అశోక్, మేచినేని సంజయ్, బాలకృష్ణ, వెంకన్న, సత్యనారాయణ, బాబ్జి తదితరులంతా ఉన్నారు.

# టన్ను రొయ్యలకు రూ.10వేలు దోపిడీ యత్నం

- ప్రభుత్వం అడ్డుకట్ట వేయకపోతే
- అమరావతి పాదయాత్రకు సిద్ధం
- రైతులంతా బిల్లులు జాగ్రత్త పెట్టుకోవాలి
- రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆక్వా రైతుల నుంచి ప్రాసెసింగ్ ప్లాంట్ యజమానులు, దళారులు రొయ్యలను కొనుగోలు చేసేటప్పుడు 70,80 అకౌంట్ కు జూలై 29వ తేదీ నుంచి కిలోకు రూ. 10 రూపాయలు చొప్పున తగ్గించి, తక్కువ వేరియేషన్ చూపిస్తూ కొనుగోలు చేయడం వల్ల రైతులకు టన్నుకు రూ. 10,000 నష్టపోతున్న రని మరోసారి ఆక్వా రైతులను దోపిడికి ప్రాసెసింగ్ ప్లాంట్ యజమానులు తెరతీసారని ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలకోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదాయం తెస్తున్న ఆక్వా రైతు దళారుల దోపిడీకి గురవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూడడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇప్పటికే వైరస్ బారిన కౌంట్ పెరగక 70,80 కౌంట్లలో గతిలేక సరుకును విక్రయించుకుంటుంటే ఆ సమయంలో గిట్టుబాటు ధర ఇవ్వడం మానేసి, అయిన కాడికి కొనుగోలు చేయాలనే పాసింగ్ ప్లాంట్ ఎ జమానులు దుర్బుద్ధి వలన ఆక్వా రైతులు వేల కోట్లు నష్టపోయి కల్చర్ చేయలేని దుస్థితి నెలకొంది అన్నారు. నిన్న మొన్నటి వరకు ఫీడ్ ప్లాంటే యజమానులు మేత ధరలు పెంచేందుకు సిద్ధమవగా, మరోవైపు మూలుగే నక్కపై తాటికాయలు మాదిరిగా అదును చూసి ప్రాసెసింగ్ ప్లాంట్లు యజమానులు కూడా ఆక్వా రైతులు దగా చేయడం కోసం చూస్తున్నారని తక్షణమే సీఎం చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కలుగజేసుకుని ధర తగ్గించకుండా చూడాలని గాంధీ భవన్ రాజు కోరారు.బిల్లు జాగ్రత్త పెట్టుకోవాలి:: ఆక్వా రైతులు చెరువులకు వై రస్ సోకినప్పుడు గత్యంతరం లేని పరిస్థితిలో పట్టుబడులు పట్టినప్పుడు, అదే అదునుగా ధరలు తగ్గించి కొన్న నేపథ్యంలో ఆ బిల్లులను జాగ్రత్తగా పెట్టుకోవాలని, అలాగే ట్రంప్ టాక్స్ సమయంలో ధర తగ్గించి అమ్మిన బిల్లులు కూడా జాగ్రత్త పెట్టుకోవాలని గాంధీ భగ వాన్ రాజు రైతులను కోరారు. కిలో కు పది రూపాయలు చొప్పున ధర తగ్గించి కొనుగోలు చేసిన కూడా ఆయా ప్లాంట్ల యజమానించి తిరిగి ఇప్పించేందుకు సీఎం, వ్యవసాయ మంత్రి కోరుతామని తెలిపారు.

**అవసరమైతే అమరావతికి పాదయాత్ర**

ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర మంత్రివర్గానికి తెలిసేలా రైతులు తో కలసి అమరావతికి పాదయాత్ర తలపెడతా మని గాంధీ భగవాన్ రాజు తెలిపారు. అప్పటికి పరిష్కారం కాకపోతే ప్రధానమంత్రి మోడీకి తెలిసేలా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడానికైనా సిద్ధంగా ఉన్నామని గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. సమావేశంలో సంఘం నాయకులు మెడిది జాన్ డేవిడ్ రాజు, పి సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ మునిసిపల్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

జి.వి.ఎస్.వి.ఆర్.ఎం. మోడల్ ప్రైమరీ మునిసిపల్ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీఈరోజుజి.వి.ఎస్.వి. ఆర్.ఎం. మోడల్ ప్రైమరీ మునిసిపల్ స్కూల్ లో శ్రీ క్షీరపుర అన్నదాన సమాజం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాభ్యాసానికి అవసరమైన నోట్‌బుక్స్ అందజేసి వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, శ్రీ క్షీరపుర అన్నదాన సమాజం సేవా కార్యక్రమ లలో భాగంగా పేద విద్యార్థులకు బుక్స్, యూనిఫార్మ్ పంపిణీ, ప్రతి మంగళవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహణ, వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు, తిథుల ప్రకారం బాటసారులకు అన్నదాన కార్యక్రమా లు, ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణం నిర్వహించి పంచాంగాల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎన్. రంగరాజన్, ఛైర్మన్ తెలనాకుల కోటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని ప్రసాద్, ఉపాధ్యాయులు లీలాకుమారి, నందిని, విద్యార్థులు పాల్గొన్నా రు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల కు ఎంతో ప్రోత్సాహాన్నిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు.చివరగా ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శ్రీ క్షీరపుర అన్నదాన సమాజం, కార్యనిర్వాహణాధికారి ఎన్. రంగరాజన్, ఛైర్మన్ తెలనాకుల కోటేశ్వరరా వు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభినందించారు.

# రామచంద్రపురం పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి





ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలో 15, 16 వార్డుల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం కూటమి పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీనే ఉదయం నుంచే లబ్ధిదారుల గడప వద్దకు వెళ్లి పెన్షన్లు అందించడం దేశానికే ఆదర్శంగా నిలిచే సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా కూటమి ప్రభుత్వం పింఛను దారులకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, సమర్థవంతమైన సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో కొత్త నమ్మకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవల్లి శివ, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, క్లస్టర్--2 ఇన్‌చార్జి కంచుమర్తి బాబూరావు, కడియాల రాఘవన్, దిగుమర్తి వీరబాబు, చప్పిడి సతీష్, పెమ్మాసబోయిన మణికంఠ, పసుపులేటి సత్తిబాబు, బన్ను, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లోవ క్షేత్రంలో ఘనంగా శ్రీ తలుపులమ్మ అమ్మవారి దీక్షా మాలధారణ.

## తొలిసారిగా దీక్ష స్వీకరించిన ఆలయ ఈఓ, ధర్మకర్తలు.





ప్రజాభూమి ప్రతినిధి-తుని

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, భక్తుల కోరికలు తీర్చే కల్ప వల్లి అయిన లోవ శ్రీ తలుపులమ్మ అమ్మవారి దివ్య సన్నిధిలో నూతన అధ్యాయం ప్రారంభ మైంది. ఆలయ చరిత్రలోనే మొదటిసారిగా శ్రీ తలుపులమ్మ అమ్మవారి నవరాత్రి దీక్షా మాలధారణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధ లు, వేద మంత్రోచ్ఛారణల నడుమ వైభవంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈఓ) పి. విశ్వనాధ రాజు, ధర్మకర్తల మండ లి అధ్యక్షులు పెంటకోట భాస్కర సత్యనా రాయణ, సభ్యులు ఎ. వెంకట రమణలు స్వయంగా అమ్మవారి దీక్షా మాలను ధరించారు. వీరితో పాటు ఆలయ ఉద్యోగులు, సిబ్బంది, మరియు భక్తులు కలిసి మొత్తం 35 మంది తొలి విడతగా శ్రీ తలుపులమ్మ అమ్మవారి దీక్షను స్వీకరించారు. ఆలయ వేదపండితులు, అర్చక స్వాములు దీక్షాధారులకు అమ్మవారి దీక్ష విశిష్టతను వివరంగా తెలియజేశారు. దీక్ష స్వీకరించిన భక్తులు పాటించాల్సిన నియమావళి, పూజా విధానాలు, శరణుఘోష మరియు సంకల్ప నియమాలను క్షుణ్ణంగా వివరించారు. నవరాత్రి దీక్షతో ప్రారంభమైన ఈ మాలధార ణ ప్రక్రియలో మండల, అర్ధ మండల దీక్షలు పాటించవలసిన నియమాలు, విధివిధానాలతో కూడిన సమగ్ర మార్గదర్శకాలను త్వరలోనే పుస్తక రూపంలో ముద్రించి భక్తులకు అందజేయనున్నట్లు తెలిపారు.దీక్షా కాలం పూర్తయిన తర్వాత భక్తులందరూ తప్పనిసరిగా లోవ గ్రామంలోని శ్రీ తలుపులమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలోనే అర్చకుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా దీక్షా విరమణ చేయవలసి ఉంటుందని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. అమ్మవారి దీక్షను పూర్తి భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో పాటించే భక్తుల మనసంకల్పాలు నెరవేరాలని, అమ్మవారి కృపాకటాక్షాలతో వారందరికీ ఆయురారోగ్యాలు చేకూరాలని ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి మరియు అర్చక బృందం ఆకాంక్షించారు.

## అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

-ప్రభుత్వ విప్ యనమల దివ్య..



ప్రజాభూమిప్రతినిధి-తుని

ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం.. ఈ రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభు త్వం ప్రజా విశ్వాసాన్ని పెంచుకుందని ప్రభుత్వ విప్, తుని శాసనసభ్యురాలు శ్రీమతి యనమల దివ్య అన్నారు. తుని నియోజకవర్గ పరిధిలోని చామవరం గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జాతరను తలపించింది.తేటగుంట క్యాంప్ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన చామవరంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. లోవ దేవస్థానం ఛైర్మన్ కరపా అప్పారావు, ఎంపీపీ బొప్పన రాము, జనసేన యువ నాయకుడు బొప్పన రాంబాబులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా ప్రతి ఇంటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పింఛన్ల పంపిణీ వంటి పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పరవాడ తాతబాబు, కుర్రా వెంకట రమణ, తమరాన వరలక్ష్మి, రామకృష్ణ, తమరాన సత్యనారాయణ తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద పరిస్థితిపై 24 గంటలు కంట్రోల్ ఏర్పాటు.

రామచంద్రపురం ఆర్డీవో సరళవతి.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.



ప్రస్తుత వరద ప్రభావం నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు రామచంద్రపురం ఆర్డీవో వి.సరళవతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు మరియు గోదావరి వరదల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆగస్టు 1 నుండి ఆగస్టు 4 వ తేది వరకు ప్రత్యేక 24 గంటల పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. సరళవతి తెలిపారు.కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ అత్యవసర సమాచారం స్వీకరించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపడతారని ఈసందర్భంగా పేర్కొన్నారు.ప్రజలు వర్షాలు, వరదలకు సంబంధించిన అత్యవసర సమాచారం, సహాయం కోసం కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 08857-245166 ను 24 గంటల పాటు సంప్రదించాలని ఆర్డీవో కోరారు. అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికార యంత్రాంగం సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఎద్దు వాగులో యువకుని గల్లంతు

-మృతదేహం కోసం గాలింపు చర్యలు.

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు



గోదావరి వరదలో యువకుడు గల్లంతైన సంఘటన శు క్రవారం సాయంత్రం పోలవరం నియోజ కవర్గం,వేలేరు పాడు మండలం ఎద్దువాగు సమీపంలో జరిగింది. మండ లాన్ని గోదావరి వరద చుట్టుముట్టటం రహదారులపై వరద నీరు చేరి రాకపోకలకు అంతరాయం కలగటం విదితమే, ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ తో సహా ప్రధాన అధికార యంత్రాంగం అంతా ముంపు మండ లాలైన వేలేరుపాడు, కుక్కునూరులో అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసి, అధికార యంత్రా గాన్ని అప్రమత్తం చేయటం జరిగింది. అప్రమత్తం చేసిన రోజే ఈ దుర్ఘటన జరగటం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్న ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. అదే వాగు వద్ద అవతల గ్రామాల ప్రజలు దాటేందుకు అధికార యంత్రాంగం పడవను సైతం ఏర్పాటు చేయటం జరిగింది. సాయంత్రం 6 గంటలకు పడవను తిప్పటం నిలిపివేసినప్పటికీ అధికారులు అక్కడ సిబ్బందిని ఉంచి ఎవరిని నదిలో దిగినవ్వకుండా చూడాల్సి ఉంది. అయితే పడవ సిర్పా హకులతో పాటు ఏ ఒక్క అధికారి గాని,పోలీస్ సిబ్బంది గానీ ఆ పరిసర ప్రాంతాల్లో లేకుండా, ఎవరి మా నాన వారు వెళ్ళిపోవటం వల్లనే నోపా ప్రసాద్ ప్రాణాలు కోల్పోయారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీటిలో మునిపోయిన ప్రసాద్ మృత దేహం కోసం గాలింపు చర్యలు ముమ్మురం చేయాలని కలెక్టర్ వెట్రి సెల్వి సంబంధిత అధికారులను శనివారం ఆదేశించారు.

## గుడ్ల గురవమ్మకు ఆషాడ మాస సారె ఆదివారం సమర్పణకు ఏర్పాట్లు

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



పాతూరు వాలీసుగ్రీవుల గట్టు వద్ద శతాబ్దాల చరిత్ర ఉన్న శ్రీ గుడ్ల గురవమ్మ అమ్మవారికి ఆదివా రం ఆషాడ మాస సారె సమర్పణ అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది.ఆదివారం ఉదయం పాతూరు రామాలయం వద్ద పూజ అనంతరం ఖచ్చితంగా 8 గంటలకు ఊరేగింపు ప్రారంభం అవుతుంది. పాతూరు గ్రామ మహిళలు అందరూ అమ్మవారికి సమర్పించాల్సిన ప్రసాదంతో రామాలయం వద్దకు చేరుకోవాలి అని పిలుపునిచ్చారు. మేళతాళాలతో భారీ ఊరేగింపుగా రామాలయం వద్ద నుంచి ఊరేగింపు ప్రారంభమై గుడ్లగురవమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుంటుంది. అమ్మవారికి సారె సమర్పణ అనంతరం పులిహోర ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. పాతూరు గ్రామ మహిళలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ కమిటీ కోరారు.

## జాతీయ వాగ్దేవి పురస్కారం గ్రహీత కాలనాధభట్ల సుధీరమణకు అభినందనల వెల్లువ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన తెలుగు వెలుగు సంబ రాలలో జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకున్న కాలనాధభట్ల సుధీరమణ (ఎస్సిఆ సుధీర్) కి పలువురు అభినందనలు వెల్లు వెత్తా యి.అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు., ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారా యణ.,మాజీ ఎంపీ చేగొండి వెంకట హరిరామ జోగయ్య., రోటరీ జిల్లా జాయింట్ సెక్రెటరీ ముత్యాల శ్రీనివాస్., చేగొండి సూర్య ప్రకాష్,కేసిరాజు రాంప్రసాద్ , చవాకుల నరేష్., మద్దాల రాంప్రసాద్., వీర పోతన,. రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు గుడాల హరిబాబు., కార్యదర్శి సిరినీడి నాగార్జున.,మరియుసభ్యులు. రోటరీ క్లబ్ గోదావరి అధ్యక్షుడు ఇనుకొండ శేషాద్రి నాయుడు మరియుసభ్యులు. రోటరీ క్లబ్ సన్ రైస్ అధ్యక్షుడు మాజేటిరాజా.మరియుసభ్యులు ఇంకా పలువురు పట్టణ ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రమణ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన వాగ్దేవి పురస్కారం ఇవ్వడం పట్ల కమిటీకి అభినందనలు తెలియజేశారు.ం

## ఈ ఫైలింగ్ విధానంపై ఆన్లైన్ మోడ్లో శిక్షణ.

-ప్రారంభించిన జిల్లా అదనపు జడ్జి లక్ష్మీకుమారి.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ , హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం న్యాయవాదులకు 13వ అదనపు జిల్లా కోర్టు హాలులో ఈ ఫైలింగ్ విధానంపై ఆన్లైన్ మోడ్ లో పి11-ఐసిటి-4- 2026 శిక్షణా కార్యక్రమాన్ని అదనపు జిల్లా జడ్జి బి హెచ్ వి లక్ష్మీ కుమారి ప్రారంభిం చారు. ఈసందర్భంగా 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అడ్వకేట్ మాస్టర్ ట్రైనర్ ద్వారా ఆన్లైన్ మోడ్ కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయవాదులు కేసులు ఫైలింగ్ విధా నం ఈ ఫైలింగ్ ద్వారా మాత్రమే చేయాలని నూతన విధానాన్ని న్యాయవాదులకు వివరిం చారు. న్యాయవాదులతో పాటు న్యాయవాద గుమస్తాలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం వెంకటేశ్వరరావు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు, కార్యదర్శి నీలం మధుసూ దనరావు, ఉపాధ్యక్షుడు బి.తారకేశ్వరరావు , మాజీ ఉపాధ్యక్షుడు పలివెల సత్యనారాయణ న్యాయవాదులు జుత్తుక నాగేశ్వరరావు దోమలపాటి సత్యనారాయణ ఎస్ బి ఎస్ కే కుమారస్వామి వనిత నరేంద్ర రెడ్డి కోటిపల్లి కిరణ్ కుమార్ శేషు కుమార్ లోక్ అదాలత్ స్టాఫెల్ మరియు మీడియేషన్ శిక్షణ పొందిన న్యాయవాదులు పి ఎల్ వీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఇంటింటికీ వెళ్లి కూటమి పాలన విజయాల ప్రచారం

### భూదనంపల్లి, కొడవాండ్లపల్లి, చిన్నకోట్ల పంచాయతీల్లో టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమం





ప్రజాభూమి, ముదిగుబ్బ

ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి శ్రీ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ముదిగుబ్బ మండలంలోని భూదనంపల్లి, కొడవాండ్లపల్లి, చిన్నకోట్ల పంచాయతీల్లో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ముదిగుబ్బ మండల టీడీపీ కన్వీనర్ తుమ్మల మనోహర్, మాజీ మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి మాట్లాడిన నాయకులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను సేకరించి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా చేర్చడమే డోర్-టు-డోర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు విశేష ఆదరణ చూపుతున్నారని, ఈ స్పందన పార్టీకి మరింత ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుధనంపల్లి నారాయణస్వామి, గురుమూర్తి, ఆంజనేయులు, ఆక్కులప్ప, దివాకరరెడ్డి, సంజీవ్, బి. నారాయణస్వామి, చంద్రయ్య, రవి నాయుడు, శంకరనారాయణ, కొండయ్య, కాటమయ్య, సునీల్, మనోహర్, నారాయణస్వామి, మండల నాయకులు తుమ్మల సూరి, మహిళా అధ్యక్షురాలు రాధమ్మ, గోనుగుంట్ల సూరి, ముదిగుబ్బ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, యువ నాయకుడు చరణ్, గోపాల్ యాదవ్, గొర్తి నంద, విష్ణు, స్టూడియో అశోక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎస్ మహబూబ్ బాషా



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఎస్. మహబూబ్ బాషాకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘన సన్మానం విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి, అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎస్. మహబూబ్ బాషాని స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహబూబ్ బాషా జిల్లాలో ఎంతో నిబద్ధతతో పని చేశారని అభినందించారు. పదోన్నతిపై చిత్తూరు జిల్లాకు వెళ్తున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఉన్నత పదవిలో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదనపు ఎస్పీకు శాలువా కప్పి, జ్ఞాపికను బహుకరించి ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం నాగభూషణం, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.


## ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు యువతకు అండగా పోరుబాట. శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్



ప్రజాభూమి, పుట్లూరు .

డీఎస్సీ-2025లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, నిరుద్యోగ యువతకు అండగా ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు 'పోరుబాట' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ తెలిపారు. డీఎస్సీ నియామకాల్లో పారదర్శకత లేదని, మెరిట్ లిస్టు తొలగింపు, స్పోర్ట్స్ కోటా, నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 3న శింగనమలలో టౌన్‌హాల్ సమావేశం, 6 నుంచి 9 వరకు వివిధ మండలాల్లో రిలే నిరాహార దీక్షలు, 10న బుక్కరాయసముద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, యువత, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీ ఎన్నిక



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలు హిందూపురం ప్రథమ స్థానంలో నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. గత దశాబ్దాల కాలంగా హిందూపురంలో దాదాపు 300 గణేష్ మంటపాల నిర్వాహకులను కలుపుకుని అందరి ఆమోదయోగ్యంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక సూరప్ప కట్టకింద వెలసిన వారెమ్మ దేవాలయంలో గణేష మంటప నిర్వాహకుల సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, ప్రతి ఏటా తరహాలోనే ఈ ఏడాది కూడా అధికారుల సూచనల మేరకు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా వినాయక ఉత్సవాలకు జరుపుకుందామని సూచించారు. అనంతరం నూతన కమిటీకి అధ్యక్షులుగా వైటిపీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా నల్లపేట ఆదర్శ్ కుమార్, ఎన్.ఆర్. రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా టికే బాబు, కోశాధికారిగా యన్ .ప్రదీప్, గౌరవ సలహాదారులుగా బిఎస్ విద్యాసాగర్, జెపికే రాము, చారు కీర్తి, రమేష్ రెడ్డి, పాండురంగ రావు, వెంకటేష్, రాయల్ గోపాల్, రామ్మూర్తిలను ఎన్నుకున్నారు. అలాగే 19 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడిన యువకుడు




ప్రజాభూమి, హిందూపురం టౌన్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతన్న నజ్మా బాను అనే మహిళకు ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో చంద్ర అనే యువకుడు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. అరుదైన ఏ నెగిటివ్ రక్తం కోసం కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ బసవేశ్వర కాలనీ కి చెందిన చంద్ర అనే యువకుడిని సంప్రదించారు. ఆ యువకుడు నజ్మాబానుకు రక్తం అందించేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి పిలిపించి రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం 25 సంవత్సరాలుగా కుల మతాలకు అతీతంగా 2వేల మంది రక్తదాతలతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితుల్లో, తలసీమియా, ప్రసవ, శస్త్ర చికిత్సలకు రక్తం అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రక్తదాత చంద్రకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ రక్త దాన సంఘం అధ్యక్షులు షేక్ షబ్బీర్, మానవ హక్కుల సంఘం నాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం అభివృద్ధికి మరో చారిత్రాత్మక ముందడుగు!

### 2500 వీఔ సోలార్ ట్రాన్స్‌మిషన్ - జాతీయ రహదారి-67

### నాలుగు లేన్ల తాడిపత్రి బైపాస్‌తో రాయలసీమకు నూతన దిశ.!



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూ.17,912 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మరో చారిత్రాత్మక ఘట్టం అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం (2500 మెగావాట్లు) కర్నూలు సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ స్కీమ్‌ను జాతికి అంకితం చేయడంతో పాటు, చీఎ-67పై 4 లేన్ తాడిపత్రి బైపాస్‌ను కూడా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులు పునరుత్పాదక ఇంధన రంగంలో అనంతపురాన్ని దేశంలోనే కీలక కేంద్రంగా నిలబెట్టడమే కాకుండా, రాయలసీమలో పారిశ్రామిక, వాణిజ్య, రవాణా రంగాలకు నూతన ఊపునిస్తాయి అన్నారు. అనంతపురం జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఈ ప్రాజెక్టులను అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీకి, మనోహర్ లాల్ ఖట్టర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు పదవీ విరమణ పొందిన ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లు, ఒక రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన అధికారులు నాగమాణిక్యం పీసీఆర్, అనంతపురం, ఈశ్వరయ్య నార్పల పోలీస్ స్టేషన్, చిక్కానాయక్ అనంతపురం జిల్లా ఎస్పీ ప్రసంగం ఈ సందర్భంగా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ పోలీసు శాఖలో దశాబ్దాల పాటు సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు, శాఖకు అందించిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న ఈ అధికారుల సేవలు అభినందనీయమని తెలిపారు. పోలీసు శాఖలో సుదీర్ఘ సేవలు అందించి, ఎటువంటి మచ్చ లేకుండా పదవీ విరమణ పొందడం ఎంతో గర్వకారణం. పదవీ విరమణ తదుపరి జీవితాన్ని వారు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షిస్తున్నాను. పదవీ విరమణ పొందిన అధికారులు పోలీసు శాఖతో తమకున్న అనుబంధాన్ని, సర్వీస్ కాలంలో ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. తోటి అధికారు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీలు ఎం నాగభూషణం, ఎస్ మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠే శ్వరరెడ్డి, ఆర్ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధి కారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారా యణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పదవీ విరమ ణ పొందిన అధికారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రద్దు వరకు పోరాటం -చట్టం చేసే దాకా ఉద్యమం ఆగదు

### -మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డా. ఆర్.ఎస్. రత్నాకర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎస్సీ వర్గీకరణతో మాల సామాజిక వర్గం ఉనికికే ముప్పు ఏర్పడిందని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో చట్టం చేసే వరకు దేశవ్యాప్తంగా శాంతియుత పోరాటాన్ని కొనసాగిస్తామని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్ పేర్కొన్నారు. హిందూపురం ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు బీజం కాంగ్రెస్ ప్రభుత్వం వేసిందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయడం ద్వారా దళితుల ఐక్యతను దెబ్బతీస్తోందని ఆరోపించారు. దేశంలో ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా ఇప్పటికే చాలా స్వల్ప శాతం మందికే ప్రయోజనం చేకూరుతోందని పేర్కొన్న ఆయన, అలాంటి రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా ఉన్న 1,108 ఎస్సీ కులాలకు, తెలుగు రాష్ట్రాల్లోని 59 ఎస్సీ కులాలకు ఎలా విభజిస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. సామాజిక న్యాయం పేరుతో కేవలం రిజర్వేషన్లలో మాత్రమే మార్పులు చేయడం సరిపోదని, దేశ సంపద పంపిణీ, మంత్రి పదవులు, కీలక అధికార స్థానాల కేటాయింపులో కూడా అదే సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులపై రాజకీయ కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, ప్రజలు సంకల్పిస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో ఏ చట్టాన్నైనా వెనక్కి తీసుకునేలా ప్రభుత్వాలను ఒప్పించవచ్చన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని అన్యాయం జరుగుతోందని, మాల ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. మాల సమాజం తన ఉనికిని కాపాడుకునేందుకు శాంతియుత ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు)పై ప్రజల్లో విశ్వాసం తగ్గిందని, ఈవీఎంలు వచ్చిన తర్వాత రాజకీయ పార్టీలు ఓటర్లతో ప్రత్యక్ష సంబంధాన్ని తగ్గించుకున్నాయని విమర్శించారు. ఎన్నికలను గతంలో అమలులో ఉన్న బ్యాలెట్ పద్ధతిలోనే నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ సమావేశంలో జూలుకుంట కేశవ్ ప్రసాద్, గొల్లపల్లి గోవిందప్ప, వన్నంపల్లి నరేష్, అరవింద్ కుమార్, కానుగడ్డ యాదయ్య, కాశయ్య, భైరంపల్లి నారాయణ, బోగరి విజయ్ కుమార్, అనిమల్ల నరహరి, నాని, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ప్రిన్సిపాల్

### -ప్రోత్సాహంగా నగదు అందించిన సీఐ -టాపర్‌ను చూసి స్ఫూర్తి పొందాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత మంది ఉన్నత ఫలితాలు సాధిస్తారనే ఉద్దేశంతో నందమూరి నగర్ అంబేద్కర్ గురుకుల (రెసిడెన్షియల్) పాఠశాల ప్రిన్సిపాల్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోగా, హిందూపురం రూరల్ సీఐ తనవంతు ప్రోత్సాహాన్ని జోడించి విద్యార్థికి నగదు బహుమతి అందజేశారు. శనివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో 584 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మూడో ర్యాంకు సాధించిన విద్యార్థి కె.వంశీకృష్ణకు మొత్తం రూ.20,016 నగదు బహుమతిని అందజేసి ఘనంగా సత్కరించారు. హిందూపురం మండలంలోని చిన్న గుడ్డంపల్లి గ్రామానికి చెందిన సదానంద, ముత్యాలమ్మ దంపతుల కుమారుడు వంశీకృష్ణ నందమూరి నగర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతూ 2026 పదో తరగతి పరీక్షల్లో 584 మార్కులు సాధించి పాఠశాలలోనే అత్యధిక మార్కులు నమోదు చేయడంతో పాటు రాష్ట్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మూడో ర్యాంకు కైవసం చేసుకున్నాడు. గత విద్యాసంవత్సరంలో 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థికి రూ.10 వేల నగదు బహుమతి అందజేస్తానని ప్రకటించిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తన మాట ప్రకారం రూ.10,016 అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హిందూపురం రూరల్ సీఐ ఆంజనేయులు విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ తన సొంతంగా మరో రూ.10 వేల నగదు అందజేయడంతో మొత్తం రూ.20,016 బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ, తాను కూడా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలోనే చదివానని, కూలీ పనులు చేసిన తల్లిదండ్రుల కష్టంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ప్రభుత్వ గురుకులాల్లో చదివే విద్యార్థులు పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని కష్టపడితే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు. వంశీకృష్ణను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో ఈ పాఠశాలలో వంశీకృష్ణ సాధించిన మార్కులను అధిగమించి 580 మార్కులకు పైగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థికి తన సొంత ఖర్చుతో ల్యాప్‌టాప్ బహుమతిగా అందిస్తానని ప్రకటించారు. తాను బదిలీపై వెళ్లినా ఈ హామీని తప్పకుండా నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. ఎంఈఓ డాక్టర్ హెచ్. గంగప్ప మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలలో 584 మార్కులు సాధించడం కార్పొరేట్ పాఠశాలలో 599 మార్కులు సాధించినంత గొప్ప విజయమని కొనియాడారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, వంశీకృష్ణను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి అతని కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. మంచి విద్యతో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంఈఓ ప్రకాష్ మాట్లాడుతూ, ఈ పాఠశాలలో సరిహద్దు గ్రామాలు, రవాణా సౌకర్యం సరిగా లేని ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు చదువుతున్నారని, ఎలాంటి పరిస్థితుల్లోనూ చదువును నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నూరుల్లా, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థి తల్లి ముత్యాలమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పన్నులు, పారిశుద్ధ్యమే గ్రామాభివృద్ధికి పునాది

### -వర్మీ కంపోస్ట్‌తో పంచాయతీకి అదనపు ఆదాయం -కిరికెర పంచాయతీ తనిఖీలో డీఎల్‌డీఓ తేజోత్స్న



ప్రజాభూమి,హిందూపురం టౌన్

గ్రామ పంచాయతీలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలంటే పన్ను, పన్నేతర వసూళ్లను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ, వర్మీ కంపోస్ట్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా స్థానిక సంస్థల అధికారి (డీఎల్‌డీఓ) తేజోత్స్న పేర్కొన్నారు. శనివారం హిందూపురం మండలం కిరికెర గ్రామ పంచాయతీని సందర్శించిన ఆమె పారిశుద్ధ్యం, ఆదాయ వనరులు, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. గ్రామంలోని పారిశుద్ధ్య నిర్వహణ పనులు, పన్ను, పన్నేతర వసూళ్ల పురోగతి, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం (ఎస్‌డబ్ల్యూపీసీ) పనితీరును డీఎల్‌డీఓ పరిశీలించారు. గ్రామ ప్రజల నుంచి ఐవీఆర్‌ఎస్ ద్వారా అందుతున్న స్పందనపై ఆరా తీసి, ఇటీవల పంచాయతీకి అందించిన యంత్రాల వినియోగం, నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధిక సాంద్రత మొక్కల పెంపకం, కలప తోటల అభివృద్ధి ప్రాంతాలను పరిశీలించి నిర్వహణను సమీక్షించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తేజోత్స్న మాట్లాడుతూ, పంచాయతీ ఆదాయాన్ని పెంచేందుకు పన్ను, పన్నేతర వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించి వ్యర్థాలను సంపదగా మార్చే విధంగా చర్యలు చేపట్టాలని, వర్మీ కంపోస్ట్ ఉత్పత్తిని పెంచి రైతులకు అందుబాటులో ఉంచడం ద్వారా పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఐవీఆర్‌ఎస్‌లో సానుకూల స్పందన పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదరమ్మ, ఉపాధి హామీ పథకం ఏపీఓ లలిత, పంచాయతీ అభివృద్ధి అధికారి ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ మూర్తి, పంచాయతీ సిబ్బంది ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. కిరికెర గ్రామ పంచాయతీ తనిఖీ అనంతరం డీఎల్‌డీఓ తేజోత్స్న హిందూపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై గ్రామ పంచాయతీల అభివృద్ధి, ఆదాయ వనరుల పెంపు, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుపై పలు సూచనలు చేశారు. సమావేశంలో వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
ఆదివారం 02 ఆగష్టు 2026

# జాతీయ స్థాయి బ్యాడ్మింటన్‌లో గురు-శిష్యులకు స్వర్ణ పతకం

**- జాతీయ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం.. సీనియర్ పురుషుల డబుల్స్‌లో విజేతలు**

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ రాచవీటీ తేజేంద్ర, అదే కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఏ. హరిప్రసాద్ కలిసి ఇండియా కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని జమ్మూ తావిలో జూలై 24 నుంచి 26 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సీనియర్ పురుషుల డబుల్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని స్వర్ణ పతకం (గోల్డ్ మెడల్ ) సాధించారు. ఈ విజయంతో కళాశాలకు, రాష్ట్రానికి కీర్తి తీసుకొచ్చిన గురు-శిష్యులను కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి, కార్యదర్శి మనోహర్ రెడ్డి అభినందించారు. ఈ అద్భుత విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డా. సతీష్, హాజియా బేగం, హరిత, రాజారెడ్డి, జనార్దన్‌తో పాటు బోధక, బోధనేతర సిబ్బంది వారిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషశ్రీ మాట్లాడుతూ రాచవీటి రాజేంద్ర, ఏ. హరిప్రసాద్ సాధించిన విజయం కళాశాలకు ఎంతో గర్వకారణమని, వారి కృషి, పట్టుదల, క్రమశిక్షణ కళాశాల విద్యార్థులకు ఆదర్శమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దాం

**- ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి గ్రామ పంచాయతీకి సహకరించాలి**

**- టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పిలుపు**

ప్రజాభూమి, వేంపల్లె



ప్లాస్టిక్ రహిత పంచాయతీగా వేంపల్లెను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి సహకారంతో కృషి చేద్దామని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో రామముని రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు మురికి కాల్వల్లో పేరుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని తెలిపారు. దీంతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని క్రమంగా తగ్గించి గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు. ఈనెల 3న గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ కవర్ల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పెంపొందించుకుని నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్, నాయకులు హబీబుల్లా, ఫయాజ్, మడక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల శ్రీ వెంకటరమణుని ఆలయంలో 19వ రోజు విరాటపర్వ పఠనం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల శ్రీ వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం విరాటపర్వ పఠనం 19వ రోజు కొనసాగింది. ఆలయ కమిటీ శ్రీమద్భగవద్గీత ధర్మప్రచార కమిటీ ఆధ్వర్యంలో గత నెల 15వ తేదీ నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వర్షాలు సకాలంలో కురిసి, పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ మహా యజ్ఞాన్ని చేపట్టారు. ఈ రోజు కార్యక్రమంలో వేముల మండలం గొల్లలగూడూరుకు చెందిన శ్రీ గంగిరెడ్డి పఠనం చేయగా, అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం నక్కలపల్లికి చెందిన నారాయణరెడ్డి మధుర కంఠంతో వ్యాఖ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ, భగవద్గీత కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలం కనం పల్లి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు మండలంలోని కణం పల్లె గ్రామ సమీపంలోగుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బాధితుడు వాహనం టైర్ల కింద పడిపోయి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. నాలుగు రోజుల నుంచి ఒక గుర్తు తెలియని వ్యక్తి తిరుగుతూ కనిపించేవాడని అతను ఎవరు మాట్లాడిన మాట్లాడకుండా పోయేవాడని స్థానికులు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగాధర్ రెడ్డి తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల



కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం ఈ కొత్తపల్లి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటి వెళ్లి ప్రభుత్వ పాలనపై ఆరాతీయడం, ప్రజా సమస్యలపై దృష్టి సారించి వీటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన వారికి తెలిపారు. గడిచిన రెండేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కార్తీక్, జయరాం రెడ్డి, ఓబుల్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, గంగన్న, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని అక్కదేవతలకు ప్రత్యేక పూజలు

**- భక్తిశ్రద్ధలతో గ్రామస్తుల ప్రార్థనలు**

ప్రజాభూమి, వేంపల్లె





వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మండలంలోని గిడ్డంగివారిపల్లె గ్రామస్తులు అక్కదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ శివారులోని అక్కదేవతల ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని అక్కదేవతలను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో అక్కదేవతలకు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు ఆలస్యమైన సందర్భాల్లో అక్కదేవతలకు పూజలు నిర్వహించడం పూర్వీకుల కాలం నుంచి ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి రైతుల కష్టాలు తొలగాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గ్రామ ప్రజలంతా కలిసి పూజలు నిర్వహించినట్లు చెప్పారు.

## ఘనంగా తులసి రెడ్డి జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం**



ప్రజాభూమి, వేంపల్లె

మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. నర్రెడ్డి తులసిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి, వారికి అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. నర్రెడ్డి తులసి రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డిని శాలువాతో సత్కరించి, పూలమాలలు, పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి ధ్రువకుమార్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్ రెడ్డి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లాబకాస్, నాయకులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్ గౌడ్, వేమయ్య, రామకృష్ణ, వెంకటేష్, బద్రీనాథ్, రాఘవయ్య, పూల నజీర్, జిలాన్, రెడ్డి సాహెబ్, మహబూబ్ బాషా, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రా రెడ్డి, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం వార్షికోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల




లింగాల మండలం,ఇప్పట్ల గ్రామం వద్ద ఉన్న శ్రీ మూలి లీలావతి నాగిరెడ్డి గార్ల స్మారక వృద్ధాశ్రమం వార్షికోత్సవం మూలి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, ప్రముఖ రాజకీయ నాయకులు శివ మోహన్ రెడ్డి,ముకుంద రెడ్డి,బలరామిరెడ్డి, రాజారెడ్డి, విశ్వనాథరెడ్డి రిటైర్డ్ పంచాయతీరాజ్ డిఇ సుధాకర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూర్ భాషా, రమేష్, అమర్నాథ్ రెడ్డి,తోపిడీ రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన స్వర్గీయ లీలావతి,నాగిరెడ్డి జ్ఞాపకార్థం మూలి కిరణ్ కుమార్ రెడ్డి ఆహ్లాదకరమైన వాతావరణంలో వృద్ధాశ్రమాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. మానవసేవయే మాధవసేవ అన్న స్ఫూర్తితో సేవా రంగాన్ని ఎన్నుకొని అందులోనూ అనాధలకు,వృద్ధులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. వృద్ధఆశ్రమం లో రక్తదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. అన్ని దానాల లోకెళ్ళ రక్తదానం ప్రధానమైనదని,ప్రతి రక్తదాత నిజమైన హీరో అని అభివర్ణించారు మానవత్వం మరుగున పడుతున్న నేటి కాలంలో మూలి కిరణ్ కుమార్ రెడ్డిలాంటి మానవత్వం ఉన్న మనుషులు కూడా ఉన్నారని అన్నారు.

## అప్పులతో ఐపీ పెట్టిన విశ్రాంత ఉపాధ్యాయుడు - డీఎస్పీని ఆశ్రయించిన 63 మంది బాధితులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులో నివాసం ఉంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు శివకాశి రెడ్డిలిసుమారు రూ.7 కోట్లఅప్పులతో ఐపీ దాఖలు చేసినట్లు సమాచారం. శివకాశి రెడ్డి ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఆయన భార్య సావిత్రమ్మ చీటీల వ్యాపారం నిర్వహించేవారు. వారి ఇద్దరు కుమారులు అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు. అయితే గత కొంతకాలంగా చీటీల డబ్బులు, వడ్డీల పేరుతో ప్రజల నుంచి పెద్ద మొత్తంలో నగదు తీసుకున్న దంపతులు, ఇంటికి తాళాలు వేసి వెళ్లిపోయారని బాధితులు ఆరోపించారు. 63 మంది బాధితుల నుంచి సుమారు రూ.6 కోట్ల 3 లక్షలకుపైగా అప్పు తీసుకున్నట్లు తెలుస్తోంది. కొందరు బాధితులకు కోర్టు నుంచి ఐపీ సంబంధిత నోటీసులు అందినట్లు సమాచారం.

డీఎస్పీని ఆశ్రయించిన బాధితులు:తమకు ఇవ్వాల్సిన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరుతూ బాధితులు డీఎస్పీ మురళి నాయక్,సీఐ శ్రీరాములను కలిసి ఫిర్యాదు చేశారు. శివకాశి రెడ్డి, సావిత్రమ్మ చీటీలు నడుపుతూ, చీటీలు పాడుకున్నా డబ్బు ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అప్పు తీసుకున్నారని, తమ వద్ద నుంచి తీసుకున్న డబ్బును అమెరికాలో ఉన్న కుమారులకు పంపించి తమకు ఐపీ నోటీసులు పంపించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ చేపట్టి తగు న్యాయం చేస్తామని డీఎస్పీ మురళి నాయక్ బాధితులకు హామీ ఇచ్చారు.

## ఆర్కే వ్యాలీలో యూజీ ప్రవేశాల నాలుగో విడత

**- విద్యార్థులకు వెంటనే వసతి, తరగతి గదుల కేటాయింపు**

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) ఆర్కే వ్యాలీలో క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాశ్ పర్యవేక్షణలో యూజీ ప్రవేశాల నాలుగో విడత కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు వెంటనే వసతి గదులు, తరగతి గదులను కేటాయించి, అదే రోజు నుంచి తరగతులకు హాజరయ్యారు. ప్రవేశాల ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని క్యాంపస్ పరిపాలనాధికారి డాక్టర్ పి. రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమీక్ డి. రమేశ్ కైలాష్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. జి. వెంకటేష్, అసోసియేట్ డీన్లు రాఘవరెడ్డి, నవీన్, ఉదయశ్రీ, హుస్సేన్, తిలక్, సెక్యూరిటీ ఆఫీసర్ శరవణ కుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు బి. లింగమూర్తి, జ్ఞాన వెంకట్, ఐటీ ఇన్ఫ్రా కో ఆర్డినేటర్ సంతోష్, పిఆర్ఓ డా. తిరుపతి రెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం--1 పరిధిలో పెన్షన్ల పంపిణీ

**లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమం చేరుతోంది -- డాక్టర్ వీరభద్రుడు**



ప్రజాభూమి, సిద్ధవటం, ఆగస్టు 1: మండలంలోని మాధవరం--1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం, మహబూబ్‌నగర్, ఎస్‌కేఆర్ నగర్, ఆలీనగర్, వెంకటేశ్వరపురం గ్రామాల్లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఖజానాపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు అవ్వలు, తాతలు, వికలాంగులు, వితంతువులకు ప్రతి నెలా క్రమం తప్పకుండా పెన్షన్లు అందజేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని రాజకీయ ప్రత్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనరసయ్య, నాన్సీ, మండల ముస్లిం మైనారిటీ మహిళా అధ్యక్షురాలు కమల్ బీ, మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా, బషీర్ బాషా, ఎస్సీ సెల్ నాయకుడు సుబ్బరామయ్య, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మురళి, టీడీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జ్యోతి గ్రామంలో అపరిశుభ్రత తొలగింపు..



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని శ్రీశైల దక్షిణ ముఖద్వారం జ్యోతి గ్రామంలో పారిశుధ్య చర్యలను చేపట్టి అపరిశుభ్రతను పూర్తిగా తొలగించినట్లు గ్రామ సచివాలయ కార్యదర్శి ఓబులేసు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మంచినీటి ట్యాంకు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను హరిత రాయబారుల సహకారంతో తొలగించి, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పిచికారీ నిర్వహించినట్లు చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మల్లు రమణారెడ్డి-ఎల్లమ్మ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాచుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కీర్తిశేషులు మల్లు రమణారెడ్డి, మల్లు ఎల్లమ్మ దంపతుల 18వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడప పాత రిమ్స్ వైద్యశాలలోని మానసిక పునర్వాస కేంద్రంలో సుమారు 150 మంది మానసిక వికలాంగులు, వృద్ధులకు అల్పాహారం అందించడంతో పాటు వంట సామగ్రిని పంపిణీ చేసినట్లు టీడీపీ నాయకుడు మల్లు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం మాచుపల్లిలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గ్రామాభివృద్ధికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మల్లు పెద్ద వెంకటసుబ్బారెడ్డి, గజ్జల పిచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లు విజయశేఖర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.




## ఆగస్టు 10 వరకు ఐటీఐ ప్రవేశాలకు గడువు పొడిగింపు

ప్రజాభూమి,లింగాల



ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ), లింగాలలో 2026--27 విద్యా సంవత్సరానికి రెండో విడత ప్రవేశాల దరఖాస్తుల గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ వాసుబాబు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఐటిఐ .ఏపి. జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసిన అనంతరం తప్పనిసరిగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో లింగాల ప్రభుత్వ ఐటీఐలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకో వాలని సూచించారు. వెరిఫికేషన్ చేయించుకోని అభ్యర్థుల పేర్లు మెరిట్ జాబితాలో నమోదు కావని స్పష్టం చేశారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల కోర్సులైన ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ (ఎలక్ట్రికల్), సివిల్ ట్రేడ్లలో, అలాగే ఒక సంవత్సరం కోర్సులైన డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కోపా )ట్రేడ్లలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శిక్షణ సమయంలో ఇంప్లాంట్ ట్రైనింగ్ ద్వారా వివిధ కంపెనీల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించడంతో పాటు, కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు 100 శాతం ప్లేస్‌మెంట్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

మరిన్ని వివరాలకు 9948608397, 9100843624, 9703853847 నంబర్లను సంప్రదించాలని ఐటీఐ ప్రిన్సిపాల్ వాసుబాబు కోరారు.

## తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం

**- ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ఐసిడిఎస్ సిడిపిఓ వి.సునిత**

ప్రజాభూమి, వేంపల్లె



సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి తల్లిపాల విలువ, సంస్కృతిని ప్రోత్సహిద్దామని ఐసిడిఎస్ వేంపల్లె ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునిత పిలుపునిచ్చారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక గరుగువీధి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే మొదటి ముర్రుపాలు ఎంతో వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయని, బిడ్డ పుట్టిన గంటలోపే త్రాగించడం ఎంతో అవసరమన్నారు. అలాగే 6 నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే బిడ్డకు పట్టించడం చాల అవసరమని, నీళ్లు, చక్కర నీళ్లు, పండ్ల రసాలు, ఆవు లేదా గేద పాలు గంజి ఇతరత్రా ఆహార పదార్థాలు బిడ్డకు తాగించ కూడదని సూచించారు. తల్లిపాలు బిడ్డకు పోషకాలను అందించడమే కాకుండా వ్యాధులు రాకుండా చేస్తాయని, బిడ్డకు సులభంగా జీర్ణం అవుతుందన్నారు. ఈనెల 1 నుంచి 8వ తేది వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృథ్వీ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ ఫకృద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు డా.స్వర్ణలత, సుభద్ర, ఏఎన్ఎం అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 02 ఆగష్టు 2026


## కల్లూరు కండ్రిగ లో ఇంటింటా తెలుగుదేశం

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట



ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ నాయకత్వంలో మరియు మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆదేశాల మేరకు దొరవారిసత్రం మండలం కల్లూరు కండ్రిగ గ్రామంలో మాజీ సర్పంచ్ అయినటు వంటి టిడిపి సీనియర్ నాయకులు ఇట్లా గుంట మల్లికార్జున రావు చేతుల మీదగా మరియు 177 బూతు కన్వీనర్ సగిలి సురేష్ చేతుల మీదుగా కరపత్రాలు పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వ నాయకత్వంలో జరిగినటువంటి రెండేళ్ల పరిపాలనలో అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.... ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయినటువంటి మల్లికార్జున రావు మరియు బూతు కన్వీనర్ సగిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడు పై కుక్క దాడి

### మానవత్వం చాటుకున్న ఆర్.టి.ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర, కమిటీ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి,బంగారు పాళ్యం



బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి సి హెచ్ సి నందు కుక్క పునీత్ అనే ఒక సంవత్సరం వయసు గల బాలుడి పై దాడి చేసి గాయపరిచినది, ఈ ఘటనలో బాలుడికి ఎక్కువగా గాయాలు ఆయన కారణంగా మెరుగైన వైద్యం కొరకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చెయ్యడం జరిగింది. తిరిగి బాలుడి తల్లి బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అవ్వడంతో ఆమె హాస్పిటల్ లోపల చికిత్స పొందుతుంది, బాలుడి తండ్రి పిల్లవాడిని జాగ్రత్తగా చూసుకో లేని కారణంగా పిల్లవాడిని కుక్కలు కొరికినది,తల్లికి మతి స్థిమితం లేదు అందువలన అజాగ్రత్తతో జరిగింది అని గమనించిన డాక్టర్ శిరీష వారిని గుర్తించి పిల్లవాడికి తగిన వైద్యం చేసి ఆమె తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది, ఈ ఘటన తెలుసుకున్న వెంటనే ఘటన జరిగిన స్థలానికి ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర మరియు కమిటీ సభ్యులు రమణ రెడ్డప్ప, శ్రీరాములు,జై చంద్ర ధరణి కుమార్, సత్యనారాయణ రాజు చేరుకొని బాలుడిని పరామర్శించారు.

## పేదల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది -: తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలో వైభవంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తెదేపా తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేబీ శ్రీనివాస్. అవ్వతాతలు, దివ్యాంగులు మరియు నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తిరుపతి ప్రశాంత్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో పాటు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్,తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తెదేపా తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేబీ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ శారద దేవి,తదితరులు పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పింఛన్ సొమ్మును అందజేశారు.ప్రతీ నెలా ఒకటవ తేదీనే లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తూ, పేద ప్రజల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధులకు, వికలాంగులకు,వితంతువులకు సామాజిక భద్రతను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం లబ్ధిదారులు పడ్డ ఇబ్బందులను తొలగించి, గౌరవప్రదంగా ఇంటి వద్దకే లేదా నిర్దేశిత కేంద్రాల ద్వారా సమయానికి పింఛన్లు అందించడం నారా చంద్రబాబు నాయుడు ప్రజా పాలనకు నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నెల్లిపూడి స్వర్ణ గ్రామంలో పెన్షన్ పంపిణీని పరిశీలించిన ఎంపీడీవో సాయిప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలం నెల్లిపూడి స్వర్ణ గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సాయిప్రసాద్, పరిపాలనాధికారి శ్రీనివాసులు పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ సక్రమంగా అందజేస్తున్న తీరును వారు పరిశీలించి, పంపిణీ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్ సకాలంలో అందుతున్నదా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొలగనూరు అంగన్‌వాడి కేంద్రంలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ - పిల్లల సంక్షేమంపై ఆరా

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలం మొలగనూరు హరిజనవాడలోని అంగన్‌వాడి కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయిప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు.కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న భోజన సౌకర్యం, పోషకాహార పంపిణీ, విద్యా కార్యకలాపాలపై ప్రత్యక్షంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడిన ఎంపీడీవో, వారికి అందుతున్న భోజనం నాణ్యత ఎలా ఉందని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులు, హాజరు నమోదు పుస్తకాలు, పోషకాహార పంపిణీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం,పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అంగన్‌వాడి సిబ్బందికి సూచించారు. కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

### మాదకద్రవ్యాల నిర్మూలన, బాలల భద్రత, సైబర్ నేరాల నివారణ, గ్రామ పంచాయతీ ఎన్నికలపై ప్రజలకు చైతన్యం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వివిధ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, మాదకద్రవ్యాల నిర్మూలన, బాలల భద్రత, సైబర్ నేరాల నివారణ, రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు. సూళ్లూరుపేటలో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ (డ్రగ్-ఫ్రీ ఇండియా)" కార్యక్రమంలో గోకుల్ కృష్ణ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను వివరించి, యువత వాటికి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అనంతరం డ్రగ్-ఫ్రీ సమాజ నిర్మాణానికి మద్దతుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.వెంకటగిరి ఏపీఆర్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు బాలలపై నేరాల నివారణ, పోక్సో చట్టం, తోటి విద్యార్థుల ఒత్తిడి (పీర్ ప్రెషర్), బాలల భద్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు లేదా ఇబ్బందులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.చియ్యవరం గ్రామంలో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక పరిస్థితులపై సమాచారం సేకరించి, ప్రజలకు ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు. అదే సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ సమాజంలో నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## ప్రతి శనివారం సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న అభయ హస్త గోవింద మండలి సభ్యులు జగన్నాథం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





తిరుపతి నగరంలో అభయ హస్త గోవింద మండలి సభ్యులు జగన్నాథం ప్రతి శనివారం నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు పలువురి ప్రశంసలను అందుకుంటున్నాయి. "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో ఆయన అనాధలు, నిరాశ్రయులు, మూగజీవుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రతి శనివారం ఉదయం నగరంలోని అనాధలు, నిరాశ్రయులకు ప్రేమతో టిఫిన్ అందజేస్తూ వారి ఆకలి తీర్చేందుకు కృషి చేస్తున్నారు. అలాగే రోడ్లపై జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తూ వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు, అవసరమైన వారికి భోజనం అందిస్తున్నారు. అనంతరం తిరుపతి మున్సిపల్ పార్కులో పక్షులకు ఆహారం వేస్తూ మూగజీవుల పట్ల తన మానవత్వాన్ని చాటుతున్నారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేలా ఆయన చేపడుతున్న ఈ కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. ఎటువంటి ప్రచార ఆర్భాటాలకు దూరంగా, ప్రతి శనివారం క్రమం తప్పకుండా ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న శ్రీ జై జగన్నాథం సేవా తత్వాన్ని తిరుపతి మున్సిపల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు హర్షిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతి మున్సిపల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి వారం నిరంతరాయంగా అనాధలకు ఆహారం అందించడం, నిరాశ్రయులకు అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం, పక్షులకు మేత వేయడం వంటి సేవా కార్యక్రమాలను అంకితభావంతో నిర్వహిస్తున్న శ్రీ జై జగన్నాథం సేవా స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగన్నాథం, జై గోపాల్ సార్, పార్థసారథి, సురేష్, కవితమ్మ, శంకరమ్మ, సత్య, మధు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో గూడూరు... ఆ ఒక్క '100 మీటర్ల' అడ్డంకి ఎప్పుడు తొలగేనో?

### ● కూటమి ప్రభుత్వ హయాంలో వేగంగా సాగుతున్న రహదారుల అభివృద్ధి ● అయినా అక్కడక్కడా అందని మోక్షం... తిలక్ నగర్ రోడ్డు దుస్థితి ● తరచూ ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు... ● శాశ్వత పరిష్కారం కోరుతున్న ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యంగా దెబ్బతిన్న రోడ్లకు మహర్దశ పట్టించేలా ఎక్కడికక్కడ కొత్త రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ప్రజల నుంచి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు సైతం ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా పరిష్కారం లభిస్తుండటంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇంతటి ప్రగతిశీల వాతావరణంలోనూ కొన్ని చోట్ల చిన్నచిన్న సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. గూడూరు రెండవ పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రధాన రహదారి పరిస్థితి ఇందుకు ఒక ఉదాహరణగా నిలుస్తోంది. పట్టణంలో రోడ్లన్నీ సుందరంగా మారుతున్నా, కేవలం 100 మీటర్ల మేర ఉన్న ఈ ఒక్క రోడ్డు మాత్రం ఇంకా సమస్యల వలయంలోనే కొట్టుమిట్టాడుతోంది. వర్షాకాలంలో మురుగుమయమవుతున్న ప్రధాన మార్గం తిలక్ నగర్ రోడ్డులో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు మురుగునీరు సాఫీగా వెళ్లే దారి లేక నేరుగా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. వర్షపు నీరు, మురుగు నీరు కలిసిపోయి రోడ్డుపై నిలవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా కనిపిస్తోంది. ఈ మార్గం కేవలం ఒక కాలనీకి మాత్రమే పరిమితమైనది కాదు. గాంధీనగర్‌తో పాటు కొండాగుంట, వెడిచర్ల, వెందోడు తదితర పలు గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు ఇదే ప్రధాన రహదారి మార్గం. ప్రతిరోజూ వందలాది వాహనాలు, పాఠశాల బస్సులు, ఆటోలు ఇదే బాట గుండా ప్రయాణించాలి. కానీ, వర్షాకాలంలో రోడ్డుపై నిలుస్తున్న నీటి కారణంగా చిన్న పాటి గుంటలు ఎక్కడ ఉన్నాయెా తెలియక ఆటోలు, ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు దృష్టి సారిస్తేనే శాశ్వత పరిష్కారంలి రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న తరుణంలో, స్థానిక అధికారులు కూడా అదే స్ఫూర్తితో పనిచేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతంలో ఇంతకుముందు నామమాత్రపు మరమ్మతులు చేసినప్పటికీ, సమస్య మళ్లీ మొదటికొచ్చింది. కాబట్టి ఇక్కడ కేవలం తాత్కాలిక ప్యాచ్ వర్క్‌లు కాకుండా, రోడ్డు ఎత్తును పెంచడంతో పాటు ఇరువైపులా పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్న నేపథ్యంలో...గూడూరు రెండవ పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో నెలకొన్న ఈ చిన్న సమస్యపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. తక్షణమే స్పందించి తిలక్ నగర్ రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు.

## విందూరులో యువకుడు దారుణ హత్య

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు రూరల్ మండలం విందూరులో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు...స్థానిక జడ్పీ హైస్కూల్ మిద్దె పై షాహుల్ (21 ) అనే యువకుడు రక్తపు మడుగులో పడి ఉండడాన్ని విద్యార్థులు గుర్తించారు...మృతుడు సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ ముస్లిం కాలనీలో నివసిస్తున్నాడు... పాఠశాల భవనంపై తెల్లవారేసరికి మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండడాన్ని స్థానికులు విద్యార్థులు గుర్తించడంతో ఉదంతం వెలుగులోకి వచ్చింది...మృతుడు అవివాహితుడు తండ్రి చనిపోవడం , తల్లి కువైట్లో ఉండడంతో అన్నతో కలిసి ఉంటున్నాడు... ఈ ఘటనపై రూరల్ సిఐ కిషోర్ బాబు మాట్లాడుతూ మృతుడు కి ఒంటరిగా మద్యం సేవించే అలవాటు ఉందని, మృదుస్వభావం కలవాడని అన్నారు...డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయం తో విచారిస్తున్నామని, జరిగిన ఘటన హత్య లేక మరో కోణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ వెల్లడించారు.... స్కూల్ ప్రాంగణంలో హత్య జరగడంతో స్కూల్ మూసివేసి విద్యార్థులను ఇంటికి పంపించి వేశారు.

## లోకోస్ యాప్ పై వివోఏ లకు శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం" లోకోస్" యాప్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.ఎన్ శోభన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళా సంఘాల లెక్కలు ఒకే విధానంలో పారదర్శకంగా నమోదు చేయడమే ఈ యాప్ యొక్క ఉద్దేశమని తెలియజేశారు తదుపరి ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాల గురించి వివోఏలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం పి గురుమూర్తి, సీసీలు పార్వతమ్మ, అరుణ సుధాకర్, అకౌంటెంట్ స్వర్ణలత మరియు ఎమ్మెస్ లీడర్లు మహాలక్ష్మి అరుణ వివో ఏలు , తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గత వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు అభివృద్ధి లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు.పోటుపాలెం లో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని అర్హులైన వారికి పెన్షన్లు ఇళ్ల పట్టాలను అందజేశారు.



గూడూరు రూరల్ మండలంలోని పోటుపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరించారు. అర్హులైన వారికి పెన్షన్లు, ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు అభివృద్ధి లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని, పూతల ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పరిశీలకురాలు లక్ష్మి ప్రసన్న, తాసిల్దార్ ప్రసాద్, టిడిపి నాయకులు సీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, రహీం, వాటంబేడు హరి, పట్టాభిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



ఆదివారం 02 ఆగష్టు 2026

# తిరుచానూరులో పార్కింగ్ పేరుతో అక్రమ వసూళ్లు?

## భక్తులపై దురుసు ప్రవర్తన -- వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సతీమణి శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల నుంచి తిరుచానూరు ప్రవేశించిన క్షణం నుంచే "ఎంట్రీ ఫీజు" పేరుతో పార్కింగ్ సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కారు రోడ్డుపై ప్రయాణిస్తుండగానే పార్కింగ్ ఛార్జీలు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తులు తమ వాహనాలను పార్కింగ్ స్థలంలో నిలవకపోయినా, "ఇది ప్రభుత్వ నిబంధన... తిరుచానూరులోకి వస్తే తప్పనిసరిగా ఎంట్రీ ఫీజు చెల్లించాలి" అంటూ సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై భక్తులు ప్రశ్నిస్తే, "మీరు



పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తో మాట్లాడుకోండి... మాతో మాట్లాడొద్దు" అంటూ దురుసుగా, అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. అంతేకాకుండా, "పార్కింగ్ వేరే




ప్రాంతంలో ఉంది... అక్కడికి వెళ్లి వాహనం నిలుపుతాం" అని చెప్పినా వినకుండా, "మాకు అవేవీ సంబంధం లేదు... ఎంట్రీ ఫీజు మాత్రం కట్టాల్సిందే" అంటూ బలవంతంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో తిరుచానూరుకు వచ్చే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. భక్తులకు సేవ చేయాల్సిన సిబ్బంది ఈ విధంగా బెదిరింపులకు, దురుసు ప్రవర్తనకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పార్కింగ్ నిర్వహణలో పారదర్శకత ఉందా? ఎంట్రీ ఫీజు పేరుతో వసూలు చేస్తున్న నగదుకు అధికారిక అనుమతి ఉందా? వాహనం పార్క్ చేయకపోయినా ఛార్జీలు వసూలు చేయడం ఏ నిబంధన ప్రకారం జరుగుతోంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు, తిరుచానూరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, దేవాదాయ శాఖ అధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అక్రమ వసూళ్లు జరుగుతున్నట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అలాగే పార్కింగ్ ఫీజులకు సంబంధించిన నిబంధనలను స్పష్టంగా ప్రదర్శించి, భక్తులను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాలుగున్నర కోట్లతో నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి-ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు నియోజకవర్గంలో పలు చెరువుల అభివృద్ధికి అమృత్ 2.0 ఓ కింద, 4కోట్ల 50లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలియజేశారు. గూడూరు చెరువు పునరుద్ధరణ కార్యక్రమానికి ఆయన విచ్చేసి శంకుస్థాపన చేశారు. గూడూరు పట్టణంలోని చెరువు పునరుద్ధరణకు కోటి 40 లక్షల రూపాయలతో ప్రజా ఆరోగ్యం మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గూడూరు చెరువు పునర్ధరణ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, అధికారులతో కలిసి చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గూడూరు నియోజకవర్గంలో పలు చెరువుల అభివృద్ధికి అమృత్ 2.0 ఓ కింద నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 13 కోట్ల రూపాయలు మంజూరైనట్లు వెల్లడించారు. గూడూరు మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా ఉండడానికి కారణం వైసీపీ చేసిన తప్పిదమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పరిశీలకురాలు లక్ష్మీప్రసన్న, టిడిపి నాయకులు సీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, పట్టణ మరియు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, గుండాల లీలావతి, రావూరు సురేంద్ర, పప్పు, మున్సిపల్ కమిషనర్, మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా అంతర పాఠశాలల క్రికెట్ పోటీలు -రెండో రోజు విజేతలు వీరే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో రోటరీ క్లబ్, అల్లూరు ఆదిశేషారెడ్డి క్రికెట్ క్లబ్, హరిచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి క్రికెట్ క్లబ్ లు సంయుక్తంగా అంతర పాఠశాలల క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా శుక్రవారం రెండవ రోజు ఉదయం గూడూరు వీఎస్ఆర్, మినర్వా జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన మినర్వా స్కూల్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 10 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన వీఎస్ఆర్ జట్టు 8.2 ఓవర్లలోనే ఐదు వికెట్ల తేడాతో 67 పరుగులతో విజయం సాధించింది. రెండవ మ్యాచ్ లో రత్నం స్కూల్, కొండగుంట జడ్పీ స్కూల్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన రత్నం జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేపట్టిన కొండగుంట జడ్పీ స్కూల్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన రత్నం జట్టు 10 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసి పరాజయం చెందింది. మూడవ మ్యాచ్ లో జీవీఎస్, నెల్లటూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన నెల్లటూరు జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేపట్టిన జీవీఎస్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసింది. నెల్లటూరు జడ్పీ స్కూల్ జట్టు ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఈ జట్టులోని మౌనిష్ 110 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన నెల్లటూరు జట్టు 10 ఓవర్లలో కేవలం 63 పరుగులు మాత్రమే చేసింది. 81 పరుగుల భారీ తేడాతో జీవీఎస్ జట్టు విజయం సాధించింది. నాల్గవ మ్యాచ్ లో ఆదిశంకర, జీఎస్ఆర్ఎం స్కూల్ జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన జీఎస్ఆర్ఎం జట్టు తొలుత బ్యాటింగ్ చేపట్టింది. నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ఆదిశంకర జట్టు మూడు వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలో 79 పరుగులు సాధించి విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో లవ కుమార్, అంపైర్స్ గా స్టాలిన్, యూసుఫ్, సుహైల్, పవన్ సాయి, మురళి, స్కోరర్ గా పూర్ణచంద్ర (నాని) వ్యవహరించారు.

## ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పట్టణంలోని భాస్కర్‌పేట, బాబుగ్రహారం మునిసిపల్ ఉన్నత పాఠశాలలు, తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు స్కార్ఫ్‌లు ధరించి ఉత్సాహంగా పాల్గొని స్కౌటింగ్ సేవా స్ఫూర్తిని చాటిచెప్పారు. భాస్కర్‌పేట మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1907 ఆగస్టులో బ్రౌన్‌సీ ద్వీపంలో నిర్వహించిన తొలి స్కౌట్ శిబిరం జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆగస్టు 1న ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజున స్కౌట్స్, గైడ్స్ తమ స్కార్ఫ్‌లను బహిరంగంగా ధరించి, సేవాభావం, క్రమశిక్షణ, సోదరభావం వంటి స్కౌటింగ్ విలువలను సమాజానికి చాటిచెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో తొండమనాడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి. కృష్ణయ్య, భాస్కర్‌పేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్ప, బాబుగ్రహారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, స్కౌట్ మాస్టర్ జయసింహ, గైడ్ కెప్టెన్లు పి. పద్మావతి, పావని, యోగానందం, వెంకటాద్రి, మురళి, గైడ్ కెప్టెన్ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### -ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలు వ్యాపారస్తులు వేరేవారికి అమ్ముకుంటున్నారని లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని ఫిర్యాదులు వచ్చాయని దీనిపై విచారణ చేయించవలసిందిగా దేవాదాయ శాఖ మంత్రి లెటర్ పంపిస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో ఈ నెలలో జరగనున్న కుంభాభిషేక పూజా కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఈవో రవికృష్ణ ఆలయ కమిటీ చైర్మన్ శివకుమార్ విడుదల చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఫిర్యాదు చేశారని దీనిపై దేవాదాయ శాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తున్నామని దేవుని పేరుతో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి తగిన శిక్ష తప్పదని అన్నారు అలాగే పలు దేవాలయాల లెక్కలు కూడా సక్రమంగా లేవని వీటిపై కూడా అవసరమైతే విజిలెన్స్ విచారణకు వెళ్తామని పేర్కొన్నారు

## శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు లోని శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మనవుడు కాకు తనయ్ కోడలు బండి కల్యాణిల జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు... ఆడంబరాలకు దూరంగా... పేదల సేవలో తరిస్తూ గూడూరులో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు, ప్రముఖ దాత మయూరి శ్యామ్ యాదవ్ తన కుటుంబ సభ్యుల పుట్టినరోజును పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మయూరి శ్యామ్ యాదవ్ మనవడు కాకు తనయ్ యాదవ్, కోడలు కళ్యాణిల జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులు, సందర్శకుల సౌకర్యార్థం 5 కుర్చీలను ఉచితంగా అందజేశారు. అనంతరం మధ్యాహ్నం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, నిరుపేదలకు ఉచిత భోజన పంపిణీ (అన్నదానం) చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ: "నేటి కాలంలో పుట్టినరోజుల వంటి ప్రత్యేక సందర్భాలలో ఆడంబరాలకు పోకుండా, సమాజంలోని ఆపన్నులకు సాయం చేయడమే అత్యంత అభినందనీయం. 'సేవే నిజమైన దైవత్వం' అని నమ్మి మయూరి శ్యామ్ యాదవ్ గారి కుటుంబం సమాజ శ్రేయస్సు కోసం ముందుకు రావడం ప్రశంసనీయం. వారి సేవా నిరతి సమాజంలో మరికొందరికి ప్రేరణగా నిలుస్తుంది.". ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు కాటూరి శ్రీనివాసులు కుమార్ నాయుడు వివిఎంసి మెంబర్ వెంకటేశ్వరరావు రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డి పెంచలయ్య విజయ్ సంచి మును ప్రసాద్ నాగేంద్ర, ఆస్పత్రి సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు కళ్యాణి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు. ఉదయాన్నే గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే , లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి చేతులకు పింఛన్ డబ్బులను అందించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: అర్హులైన ప్రతి ఒక్కరికీ /నెల మొదటి రోజే పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

లబ్ధిదారుల ఆనందం: వివృద్ధులు, వికలాంగులు, మరియు పింఛన్ దారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

స్థానిక సమస్యలపై ఆరా: పింఛన్ పంపిణీ అనంతరం గ్రామంలోని ప్రజా సమస్యలను, తాగునీరు, రోడ్లు వంటి వసతుల గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మరియు కూటమి నాయకులు,సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న పిఏసీఎస్ చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలోని తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



ఘనంగా జరిగింది. తంగేళ్లపాలెం పిఏసీఎస్ సింగిల్ విండో బ్యాంకు చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఉదయాన్నే పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నెలా 1వ తేదీ ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పింఛన్ల పంపిణీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ భరోసా కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల్లో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం




సమాజంలో మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ వత్సల్ గురుకుల్ విద్యాలయంలో "మెన్స్ట్రువల్ హైజీన్ "పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ శరవణ కుమార్ మాట్లాడుతూ బాలికలకు రుతుక్రమం అనేది సహజమైన శారీరక ప్రక్రియ అని, దాని గురించి ఎలాంటి అపోహలు లేదా భయాలు కలిగి ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు మాట్లాడుతూ రుతుక్రమ పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలువస్తాయని, వాటి నివారణ చర్యల పై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం ద్వారా ఆత్మ విశ్వాసంతో విద్య, క్రీడలు మరియు ఇతర కార్యకలాపాల్లో ముందుకు సాగవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, శ్రీ వత్సల్ గురుకుల్ విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయిల మరియ విద్యార్థినులు పాల్గొన్నారు.

## చిత్తూరు సబ్-డివిజన్ నందు 30 పోలీస్ యాక్ట్ అమలు -డి.ఎస్పీ జె. వెంకటనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు సబ్-డివిజన్ నందు శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ అదేశాలు మేరకు చిత్తూరు పోలీసు సబ్-డివిజన్ పరిధిలో ఈరోజు నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ కు సంబందపడిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ జె.వెంకటనారాయణ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు మరియు రాస్తా రోకోలునిర్వహించకూడదన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లు అనగా చిత్తూరు 1 వ పట్టణ పోలీసు స్టేషను, చిత్తూరు 2 వ పట్టణ పోలీసు స్టేషను, చిత్తూరు తాలుకా, జి.డి. నెల్లూరు, ఎన్.ఆర్ పేట, పెనుమూరు, యాదమరి, గుడిపాల, తవణంపల్లి, కాణిపాకం, పూతలపట్టు, ఐరాల, కల్లూరు మరియు రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. పై తెలిపిన సభలు, సమావేశాలకు ఎటువంటి అనుమతి ఇవ్వబడదు. 30 పోలీసు యాక్ట్ అమలును ఉల్లగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. ప్రజల యొక్క శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం కావున అందరూ సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## 20 ఏళ్ల సమస్యకు పరిష్కారం దిశగా అడుగు

### సొంత ఖర్చులతో మురుగు కాలువ పనులు చేపట్టిన మాజీ ఎంపీటీసీ కృష్ణన్


ప్రజా భూమి ప్రతినిధి కుప్పం



కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట పరిధిలోని భాషా వీధి, 15వ వార్డులో గత 20 సంవత్సరాలుగా మురుగు కాలువ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మురుగు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో రాకపోకలకు ఆటంకం కలగడంతో పాటు దోమలు, దుర్వాసన కారణంగా స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ సోదరుడు, మాజీ ఎంపీటీసీ కృష్ణన్ తన సొంత ఖర్చులతో జేసీబీ ఏర్పాటు చేసి మురుగు కాలువకు పైప్‌లైన్ వేసేందుకు కాలువ తవ్వకాల పనులను ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే ఈ పనిని చేపట్టినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యపై స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనులు చేపట్టిన మాజీ ఎంపీటీసీ కృష్ణన్‌ను స్థానికులు అభినందించారు. మున్సిపల్ అధికారులు కూడా ఈ పనులకు అవసరమైన సహకారం అందించి మురుగు కాలువ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్, అప్పు (ముఖేష్) స్థానిక టిడిపి నాయకులు, మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు పనభాకం జయరాం.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు మండలం ఆమాందూరు పంచాయతీ పనబాకం జయరాం జనసేన పార్టీ నాయకులు ప్రతి నెల ఒకటవ తేదీ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఉదయం తెల్లవారుజామున ఇంటింటికి వెళ్లి ఒక్కొక్క గడపకు వెళుతూ తలుపు తట్టి మరి జనసేన పార్టీ నాయకులు జయరాం పాల్గొని వృద్ధులు, వికలాంగులు, వయోవృద్ధులుకు మరియు చెవిటి, మూగ, వయసు పైబడిన వాళ్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు పింఛన్లు ఇప్పించడం జరిగింది అలాగే లబ్ధిదారులతో ఆప్యాయంగా పలకరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న జనసేన నాయకుడు జయరాం సేవాభావం అభినందనీయం. "ప్రజల కోసం... ప్రజల మధ్య... ప్రజాసేవలో జనసేన!"

## ది స్కూల్ లో... యెల్లో కలర్ డే

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



పట్టణం లోని ది స్కూల్ నందు శనివారం యెల్లో కలర్ డే నిర్వహించారు. కిండర్ గార్టెన్ విద్యార్థులు యెల్లో కలర్ వస్త్రాలు ధరించి, యెల్లో కలర్ ఉండే పండ్లు, కూరగాయలు, ఆహార పదార్థాల బొమ్మలు ధరించి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జనార్ధన్ రావు జె. పవార్ మాట్లాడుతూ పసుపు రంగులో ఉండే ఆహార పదార్థాల్లో, పండ్లలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుందని, ఇది మన శరీరానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ దశలోనే విద్యార్థులకు యెల్లో కలర్ గురించి తెలియజేయాలన్నారు. పిల్లలు పసుపు రంగు దుస్తుల్లో ఉపన్యాసాలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి. విశాల, కిండర్ గార్టెన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర కల సాకారం

## విమానాశ్రయంలో ప్రత్యేక ఆకర్షణగా శ్రీకాళహస్తి కళంకారి డిజైన్లు - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం నేడు పండుగ వాతావరణంతో నిండిపోయింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం పాత్రికేయులతో చరవాణి ద్వారా మాట్లాడారు. 2014-2019 టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ విమానాశ్రయానికి పునాదులు వేసి, అవసరమైన అనుమతులు తీసుకువచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన గుర్తుచేశారు. ఆనాడు "అక్కడ ఎర్రబస్సు కూడా రాదు" అని వైకాపా నాయకులు ఎగతాళి చేశారని, అయితే నేడు అదే భోగాపురంలో 'ఎయిర్ బస్సు' ల్యాండ్ కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనుల క్రెడిట్ కోసం వైకాపా అధినేత వెంపర్లాడటం సరికాదని విమర్శించారు.

**శ్రీకాళహస్తి కళకు గుర్తింపు**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ కళంకారి కళాకారుడు రమేష్ అద్భుతమైన కళంకారి డిజైన్లను ప్రదర్శనకు ఉంచడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రయాణికులకు మన శ్రీకాళహస్తి కళా వైభవం పరిచయం కావడం మన నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు.

**రామ్మోహన్ నాయుడు కృషి అభినందనీయం**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా



బాధ్యతలు స్వీకరించిన కొద్ది కాలంలోనే భోగాపురం ప్రాజెక్టును ప్రారంభ దశకు తీసుకువచ్చిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషిని రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలు అందరూ అభినందించాలని ఆయన పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి సమీక్షలు నిర్వహిస్తూ, కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించి ఉత్తరాంధ్ర ప్రజల కళల ప్రాజెక్టును సాకారం చేసిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమతుల్యంగా ముందుకు సాగుతున్నాయని, ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపునిస్తుందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# గురుకుల బాలికల సంక్షేమ కళాశాలను(కసా గార్డెన్) సందర్శించిన జనసేన నాయకులు

## - విద్యార్థినుల గోప్యత కోసం గ్రీన్ మ్యాట్ అందజేత.


ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తిలోని గురుకుల బాలికల సంక్షేమ కళాశాలలో విద్యార్థినులు బాత్రూమ్స్‌కు వెళ్లే సమయంలో రహదారిపై ప్రయాణించే వారికి కనిపించడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని కళాశాల యాజమాన్యం జనసేన నాయకులకు విన్నవించింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన జనసేన నాయకులు కొట్టే సాయి ప్రసాద్ ఈరోజు కళాశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థినుల గోప్యతను కాపాడేందుకు అవసరమైన గ్రీన్ మ్యాట్ (గ్రీన్ షేడ్ నెట్)లిను వెంటనే ఏర్పాటు చేయించి కళాశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో మాట్లాడిన కొట్టే సాయి ప్రసాద్, విద్యార్థినులు క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచేలా వారికి అవసరమైన స్పోర్ట్స్ యూనిఫాంలను కూడా త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్, కుమార్, ఢిల్లీ బాబు, చిరంజీవి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో వైభవంగా సహస్ర ఘటాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో నేడు సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, సహస్ర ఘటాలలో పవిత్ర జలాలను సిద్ధం చేసి స్వామివారికి ఘటాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సహస్ర ఘటాభిషేకం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి విశేష అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల సుఖశాంతులు, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# గూడూరు రెండవ పట్టణం నందు కొనసాగుతున్న టీడీపీ 2 ఏళ్ళ పాలన పై ఇంటింటి ప్రచారం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



తెలుగుదేశం పార్టీ నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటి ప్రచారం కార్యక్రమం గూడూరు ఎమ్మెల్యే మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ మరియు 15వ యూనిట్ ఇంచార్జ్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ సూచనల ప్రకారం నేడు గూడూరు పట్టణం లోని మాలవ్య నగర్ ఏరియాలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూర్చి ప్రచారం చేస్తూ ప్రజలకు వివరిస్తూ గత నాలుగు రోజులుగా కొనసాగుతుంది. ఈ ప్రచార కార్యక్రమం లో 11వ బూత్ కన్వీనర్ నూనె వాసు యాదవ్ , టీడీపీ 27 వ వార్డు అధ్యక్షుడు అన్నంగి సుధాకర్ యాదవ్ , గూడూరు పట్టణ ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే అమృతం.. మాతృ మూర్తులకు అవగాహన కార్యక్రమం

ప్రజా భోగి ప్రతినిధి రేణిగుంట.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు పాంచాలినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు తల్లులు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తల్లిపాలే అమృతం.. ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువే సమాజానికి బలమైన పునాది" అని పేర్కొన్నారు. శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం అత్యంత అవసరమని, తొలి ముర్రుపాలు (కొలస్ట్రం) సహజ టీకాలా పనిచేసి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు.మొదటి ఆరు నెలలు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, ఈ కాలంలో నీరు, తేనె, గ్లూకోజ్ నీరు, ఫార్ములా పాలు లేదా ఇతర ఆహారం ఇవ్వకూడదన్నారు. ఆరు నెలల తర్వాత పరిపూరక ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం, వ్యాధి నిరోధక శక్తి లభించడంతో పాటు విరేచనాలు, న్యూమోనియా, చెవి ఇన్‌ఫెక్షన్లు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. తల్లులకు ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడం, రొమ్ము, అండాశయ క్యాన్సర్ల ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు.పాలు ఇస్తున్న తల్లులు పోషకాహారం తీసుకోవాలని, మద్యం, పొగాకు వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, వైద్యుల సలహా లేకుండా మందులు వాడరాదని సూచించారు. తల్లిపాలపై ఉన్న అపోహలను నమ్మకుండా కుటుంబ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, సమాజం కలిసి తల్లిపాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అమ్ములు, ఏఎన్ఎం రేవతి, ఆశా కార్యకర్త శివనాగలక్ష్మి, తల్లులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# బాలల అక్రమ రవాణా నిర్మూలనకు జిల్లా స్థాయిలో కార్యాచరణ- ప్రగతి సంస్థ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లాలో అవగాహన, రక్షణ, పునరావాసం, న్యాయ సహాయంపై ప్రత్యేక దృష్టి ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల అక్రమ రవాణా నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా ప్రారంభమైన జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లాలో ప్రగతి సంస్థ ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించింది. బాలల అక్రమ రవాణా నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధిత బాలలను రక్షించడం, వారికి సమగ్ర పునరావాసం కల్పించడం, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖతో సమన్వయంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అక్రమ రవాణా ప్రమాదంలో ఉన్న పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం ద్వారా పిల్లలు విద్యకు దూరం కాకుండా చర్యలు చేపట్టనున్నారు. అలాగే బాలల అక్రమ




రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అవసరమైన న్యాయ పరమైన జోక్యాన్ని కూడా కొనసాగించనున్నారు. న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా లో నాలుగు రోజుల పాటు నిర్వహించిన "ఎన్సూరింగ్ చైల్డ్ రైట్స్ పోటెంటిల్ అండ్ ప్రాస్పెరిటీ జాతీయ సదస్సులో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలోని 782 జిల్లాలకు చెందిన భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న 250కు పైగా స్వచ్ఛంద సంస్థల జాతీయ నెట్‌వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో ప్రగతి సంస్థ భాగస్వామ్య సంస్థగా కొనసాగుతోంది. జేఆర్సీ ప్రపంచంలో బాలలపై జరిగే నేరాలకు వ్యతిరేకంగా అతిపెద్ద న్యాయపరమైన జోక్య కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జేఆర్సీ భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషితో 2023




ఏప్రిల్ నుండి 2025 డిసెంబర్ వరకు దేశవ్యాప్తంగా 1,22,516 మంది బాలలను అక్రమ రవాణా నుంచి రక్షించడం గొప్ప విజయంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ, బాలల అక్రమ రవాణా భారతదేశం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సామాజిక సమస్యల్లో ఒకటని అన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతి గంటకు 11 మంది పిల్లలు అదృశ్యమవుతుండగా, వారిలో చాలామంది అక్రమ రవాణా బారిన పడుతున్నారని తెలిపారు. ప్రపంచంలో ఆయుధాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తర్వాత మానవ అక్రమ రవాణా మూడో అతిపెద్ద సంఘటిత నేరమని, ఇందులో మహిళలు, పిల్లలే ఎక్కువగా బాధితులవుతున్నారని పేర్కొన్నారు. అక్రమ రవాణా దారులు ఎక్కువగా అపరిచితులు కాకుండా స్థానికంగా పరిచయం ఉన్న వ్యక్తులే ఉద్యోగాలు, విద్య, మంచి భవిష్యత్తు పేరుతో పేద కుటుంబాల పిల్లలను మోసగించి లైంగిక దోపిడీ, బలవంతపు శ్రమ, బాల కార్మిక వ్యవస్థలోకి నెట్టివేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాలల అక్రమ రవాణా నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, ప్రమాదం లో ఉన్న పిల్లలు మరియు కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం, అక్రమ రవాణాకు గురైన బాలలను రక్షించి వారికి న్యాయ సహాయం, సమగ్ర పునరావా సం అందించడం, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖలతో సమన్వ యంగా పనిచేయడం ప్రగతి సంస్థ ప్రధాన లక్ష్యమని కె.వి. రమణ తెలిపారు. బాలల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమా నాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్‌కు సమాచారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణే లక్ష్యం: దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని వేదం గ్రామ ఎస్టీ కాలనీలో నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం ఆనందంగా ఉంది.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డీటీ రవిచంద్రబాబు గిరిజన నాయకులు చందమామల కోటయ్య , వెలుగు సీసీ జగదీష్ తో కలిసి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నాము. ప్రజలు పెన్షన్లు, ఉపాధి హామీ కూలీల బకాయిలు, రహదారులు, గృహ మరమ్మతులు తదితర సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారం కోసం శ్రీకాళహస్తి డీటీ వేదం సచివాలయ అధికారులు, ముఖ్యంగా వీఆర్వోతో సమన్వయం చేసి, ఆగస్టు 3 (సోమవారం) ఉదయం 10:30 గంటలకు వేదం సచివాలయంలో ప్రత్యేక సమస్యల పరిష్కార శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సంబంధిత ప్రజలు ఆధార్, ఫోటో మరియు అవసరమైన పత్రాలతో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పిస్తూ సంబంధించిన పోస్టర్లను ప్రగతి ఆర్గనైజేషన్ సహకారంతో, కోటయ్య ద్వారా గిరిజన వాసులకు అందజేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్లు, కి, అలాగే రెవెన్యూ మరియు సంక్షేమ శాఖ అధికారులకు మా హృదయపూర్వక అభినందనలు. ఈ కార్యక్రమంలో నాతో పాటు శ్రీ కాళహస్తి జనసేన నాయకులు జయశంకర్, లక్ష్మణ్, నవీన్, దివాకర్ పాల్గొని వారి సహకారం అందించారు.

# మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గోడ్డిండ్ల ఆధ్వర్యంలో తిరుపతి తీర్థకట్ట వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మన తిరుపతి ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సహకారంతో శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమతో అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ, తొలి ఏకాదశి వంటి పవిత్రమైన రోజు నుండి ప్రతి శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో శుభసూచకమని, భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోందని,.సామాజిక సేవలో పాత్రికేయులు కూడా ముందుండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావాలన్నదే ప్రెస్ క్లబ్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గొడ్డిండ్ల, ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పొన్నా రవికుమార్, , అనిల్ రాయల్, ప్రెస్ క్లబ్ అడ్వైజర్ శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వారి తల్లి గొడ్డిండ్ల రెడ్డమ్మ, తపసి వరలక్ష్మి రెడ్డి,టి ప్రియాంక రెడ్డి, వైష్ణవి రెడ్డి, మోహనాచారి, కుంచపు శంకర్ మరియు ఆలయ ధర్మకర్త వినోద్ రాయల్, పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు మరియు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు

## - డీఎస్పీ వై. శ్రీనివాస రావు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, తిరుపతి జిల్లా ఎస్పీ ,ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో 2026 ఆగస్టు నెల 1 వ తేదీ నుండి ఆగస్టు నెల 31 వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌కు సంబంధించిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు మరియు ఇతర గుంపులుగా నిర్వహించే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలోని రేణిగుంట, గాజులమండ్యం, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేల్, పుల్లంపేట మరియు పెనగలూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేయాలి

## -బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయి నుండి సంస్థాగతంగా బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్ వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం గూడూరు టౌన్ బిజెపి కార్యాలయంలో టౌన్ బిజెపి అధ్యక్షులు కే దయాకర్ అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియ



రెండో విడతలో బిజెపి నాయకులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఓటర్ల మార్పులు చేర్పులు, తొలగింపుల ప్రక్రియకు ఫారం6 ఫారం 7,ఫారం 8 లను వద్దకు ఓటర్ల తో చర్చించాలన్నారు. అంతేకాకుండా స్థానిక సమస్యలపై పార్టీ శ్రేణులు పరిష్కరించే దిశలో పని చేయాలన్నారు. శక్తి కేంద్రాలు బూత్ కమిటీల నిర్వహణపై మండల పదాధికారులు సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శివాలయం ఆలయం చైర్మన్ అరికట్ల బాలకృష్ణ నాయుడు మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ కోశాధికారి నిరంజన్ ఉపాధ్యక్షులు నీరు ధనంజయ, సురేష్ బాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షులు కటికాల సురేష్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మధిర సునీల్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు రావుల శ్రీనివాసులు గౌడ్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు దట్టం మధుసూదన్, రత్నం, లక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



## తిరుపతి బస్టాండ్ లో హోటల్ ఫుడ్ తింటున్నారా? తస్మాత్ జాగ్రత్త.




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా తిరుపతి మహా పుణ్యక్షేత్రమైన కలియుగ వెంకటేశ్వర స్వామి సన్నిధి అనే చెప్పుకునే స్వామి దర్శనార్థం ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు భారీ స్థాయిలో వస్తుంటారు. అదే అదునుగా భావించి తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో భారీ మోసాలు కు పాల్ప డుతున్న హోటల్ యజమా నులు దాహార్తిని తీర్చే వాటర్ బాటిల్ సైతం ఎంఆర్పి రేట్ కంటే ఎక్కువగా అమ్ముతూ భక్తులు అడిగినచో వారిపై దురుసు ప్రవర్తన చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అదేవిధంగా బస్టాండ్ ఆవరణంలో ఉండే హోటల్లో ఆహార పదార్థాలను నిల్వ ఉంచి అనారోగ్య సమస్యలు తో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఎవరికి చెప్పుకోవాలో తెలియక వెనకాడరని అక్కడికి విచ్చేస్తున్న వంటి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చుకునే అధికారులు లేకపోవడం ఆశ్చర్య పోవాల్సిన విషయమే అయితే ఈరోజు జిల్లా వినియోగదారుల కౌన్సిల్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు, వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు చంద్రకళ, ఆకస్మికంగా తనిఖీ చేసి హోటల్స్ లో నిల్వ ఉంచిన పదార్థాలను, చపాతి, పదార్థాలను డస్ట్ బిన్ లో పారవేయడం జరిగింది. అదేవిధంగా ప్రజల ఆరోగ్యాలతో చర్యలు తీసుకుంటామని అక్కడికి విచ్చేసినటువంటి అధికారులు తెలియజేశారు.







విక్రయిస్తున్నారని ఈ ఆహార పదార్థాలు తిని ఎంతోమంది అడిగిన వారిని భయభ్రాంతులకు గురి చేయడంలో ఎన్నో సమస్యలు ఈ బస్టాండ్ లో జరుగుతున్నప్పటికీ పట్టిం మధ్యాహ్నం అనుకోకుండా వినియోగదారుల సమాచారంతో జగదీష్, నర్మదా, పి రాజారెడ్డి, శ్రీనివాసులు, దేవేంద్ర, పరోటా, గోబి న్యూడిల్స్, కొన్ని పాచిపోయిన ఆహార ఇకపై చెలగాటమాడే హోటల్స్ మీద ఖచ్చితంగా కఠిన

## విద్యార్థులే మార్పుకు మార్గదర్శులు

### -మున్సిపల్ సేవలు, పారిశుద్ధ్యంపై అవగాహన -సహాయ కమిషనర్ క్రాంతికుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులని హిందూపురం మున్సిపల్ సహాయ కమిషనర్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. హిందూపురం పురపాలక సంఘం కమిషనర్ వి.మల్లికార్జున ఆదేశాల మేరకు శనివారం ఎల్ఆర్జీ విద్యార్థులకు మున్సిపల్ సేవలు, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ, పరిశుభ్రమైన పరిసరాల పరిరక్షణ, పౌరుల బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి మూలాధారమని తెలిపారు. ప్రతి ఇంటి నుంచే పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాలని, తడి, పొడి వ్యర్థాలను తప్పనిసరిగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను అలవాటు



చేసుకోవాలని కోరారు. ప్రతి నీటి బొట్టు విలువైన దేనని, నీటిని పొదుపుగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు సహజ వనరులను కాపాడగలమని వివరించారు. మున్సిపాలిటీ ప్రజలకు అందిస్తున్న సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఇంటి



నుంచి పాఠశాల వరకు, పాఠశాల నుంచి సమాజం వరకు పరిశుభ్రత సందేశాన్ని తీసుకెళ్లాలని, ప్రతి విద్యార్థి స్వచ్ఛత దూతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుద్ధ్య, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యానికి కావాలి భరోసా.. విద్యతోనే జీవితపు వెలుగు

### బాల్యంలోనే పిల్లలకు మంచి చెడులపై అవగాహన కల్పించాలి...

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన ప్రభుత్వ నిషేధిత డ్రక్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సత్యవేడు ఎస్సై సాయినాథ్ చౌదరి ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు డిఎస్పీ పర్యవేక్షణలో సిఐ ఆధ్వర్యంలో గంజాయి వాడకాన్ని నిషేధించడం కోసం ప్రతిరోజు మండలంలో అవగాహన కార్యక్రమాలు మరియు ప్రత్యేక బృందంతో నిఘా పెట్టడం జరిగిందని, గంజాయి వాడే వారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని.... గంజాయికి బానిస అయిన యువత ఎలా పక్క దారిన పడుతున్నారని వారి శారీరక మానసిక పరిస్థితి ఏ విధంగా ఉందో ముఖ్యంగా వారి ఆర్థిక పరిస్థితి, వారిపై కోటి ఆశలు పెట్టుకున్న వాళ్లకు కుటుంబాల దుస్థితి ఏ విధంగా ఉందో రాబోవు తరాలకు కచ్చితంగా తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే



బాల్యం నుండే ప్రమాదకర డ్రగ్స్ బారిన పడితే దాని బారిన పడ్డ తర్వాత జరిగే పరిణామాలపై పిల్లలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈరోజు గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమని నిర్వహించామని, ఓవైపు అవగాహన కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు ప్రభుత్వ సంకల్పాన్ని పోలీసుల విన్నపాన్ని పిల్లల తల్లితండ్రులు కూడా గమనించి తమ పిల్లలపై నిఘా పెట్టాలని పిల్లలలో ఏదైనా వారి ప్రవర్తనలో అనుమానాలు వస్తే తమకు సమాచారం ఇస్తే వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పిస్తామని,... నిషేధిత డ్రగ్స్ వాడితే అమ్మకాలు జరిపితే కచ్చితంగా ఉపేక్షించే పరిస్థితి ఉండదని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ... ఏది ఏమైనా గుర్తుతెలియని వ్యక్తులతో పిల్లలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయాన్ని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, చిన్నారులపై లైంగిక వేధింపులపై కఠిన చట్టాలు ఉన్నాయని, సైబర్ క్రైమ్, డ్రగ్స్ కు బానిసలై నేరాలకు పాల్పడే ప్రమాదం కూడా ఉంది కాబట్టి దానిపైన కూడా అవగాహన కల్పించాలంటూ, తల్లిదండ్రులకు మీడియా ద్వారా తెలుపుతూసత్యవేడు మండల ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ మా బాధ్యతని తెలిపారు.

## పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

- అర్హుల ఇంటికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
- జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు
- పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం ఆటోనగర్ సమీపంలోని జేడీ నగర్‌లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె



రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం అమల్లో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు,సిబ్బంది ఇంటిదగ్గరే పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## "ఇంటింటికీ టీడీపీ -- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి -సంక్షేమం" ఆరో రోజూ విజయవంతం

### ఆరు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 14.60 లక్షల - ఇళ్లకు చేరుకున్న కూటమి శ్రేణులు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ టీడీపీ – 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి– –సంక్షేమం" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆరో రోజూ విజయవంతంగా కొనసాగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆరో రోజు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.60 లక్షల ఇళ్లను కూటమి శ్రేణులు సందర్శించగా, గత ఆరు రోజుల్లో కలిపి మొత్తం 14.60 లక్షల ఇళ్లను సందర్శించి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతున్నారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు తదితర అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి "ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయన ప్రత్యేక చర్యలు చేపట్టారు. నేడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనడం, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురిసినప్పటికీ అత్యధిక ప్రాంతాల్లో కూటమి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడంపై యువనేత నారా లోకేష్ కూటమి నాయకులు, కార్యకర్తలను అభినందించారు. రానున్న రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో 2 ఏళ్లలో కూటమి పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అత్యవసర పనుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల 6 విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. మండలంలోని కొటిపి, పులమతి, సడ్లపల్లి, పూలకుంట, కగ్గల్లు, సుబ్బిరెడ్డిపల్లి, కిరికెర, అప్పలకుంట, బసనపల్లి, బేవినహళ్లి నక్కలపల్లి, సంజీవరాయనిపల్లి, ఊడుగులపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకుసహకరించాలని కోరారు.

## "శిశు వికాస్ యోజన"ను సద్వినియోగం చేసుకోండి

### - బాపూజీ విద్యాసంస్థల అధినేత బాలాజీ నాయుడు

### - సభ్యత్వ పత్రం అందజేత.



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఒకటి నుంచి పదవ తరగతి లోపు విద్యార్థులకు సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా శిశు వికాస్ యోజన పథకం అందించే సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బాపూజీ విద్యాసంస్థల అధినేత వేమూరి బాలాజీ నాయుడు కోరారు. పివిఆర్ గ్రూప్ ఆర్గనైజేషన్ చే ఆ పాఠశాలకు చెందిన గుండ్రాజు దీక్షితకు శిశు వికాస్ యోజన సభ్యత్వ పత్రాన్ని శనివారం ఆయన అందజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర సూపర్వైజర్ వెంకటరమణ, కోఆర్డినేటర్ లక్ష్మయ్య, జిల్లా ఇంచార్జ్ సుకుమార్ రాజులు మాట్లాడుతూ శిశు వికాస్ యోజన ప్రయోజనాలను వివరించారు. సభ్యత్వం పొందిన ప్రతి విద్యార్థి ఏడాదిలో చికిత్స కోసం 25 వేల గ్రాంటు, ఉన్నత విద్య కోసం ఐదు లక్షల స్కాలర్షిప్, మూడులక్షల ప్రాణ నష్టపరిహారం లతోపాటు ఐదు నుంచి 10వ తరగతి వరకు ప్రతి ఏటా 3000 నుంచి 7000 వరకు స్కాలర్షిప్లు, 21 సంవత్సరాల తరువాత ఐదు సంవత్సరాల పాటు ఏటా రెండు లక్షల వరకు వడ్డీ లేని రుణం అందజేస్తారని వివరించారు. ఎన్రోల్ కావడానికి విద్యార్థి ఆధార కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తల్లితండ్రుల ఆధార కార్డు పాన్ కార్డ్ బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ కాపీలు అందజేసి ఫ్యామిలీ గ్రూప్ ఫోటో తో సభ్యత్వం పొందవచ్చునన్నారు. పాఠశాల డైరెక్టర్ వేమూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే ఈ శిశు వికాస్ యోజనలో సభ్యత్వం పొంది సి ఎస్ ఆర్ ఫండ్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు హెడ్మాస్టర్ మధు, విద్యార్థిని దీక్షిత తల్లిదండ్రులు పరమానంద్, గిరిజ, ఆపరేటర్ వి ధరణి పతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృత సంజీవని

### ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలి - ఐసీడీఎస్ సూపర్వైజర్ హసీనా



ప్రజాభూమి, వేముల

ఆగస్టు నెల తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వేముల మూడవ అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ కే. హసీనా గర్భవతులు, బాలింతలు, ఇతర తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృత సంజీవని అని, బిడ్డ పుట్టిన వెంటనే లేదా గంటలోపు తప్పకుండా మురుపాలు పట్టించాలని సూచించారు. అదేవిధంగా బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఎటువంటి ఇతర ద్రవ, ఘన పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ జి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగానికి వెళ్లే తల్లులు తల్లిపాలను పిండి ఫ్రిజ్‌లో భద్రపరిచి 24 గంటలలోపు బిడ్డకు తాగించవచ్చని తెలిపారు. తల్లిపాలు ఇచ్చే సమయంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడీ కార్యకర్త వి. లక్ష్మీకళ పాల్గొన్నారు.

## పుట్టిన మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలునే పట్టించాలి

### తల్లిపాలు వారోత్సవాల్లో ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి.




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

శిశువు పుట్టిన ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలునే పట్టించాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి సూచించారు. శనివారం నీలితొట్టి కండ్రిగ అంగనవాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఆమె తల్లిపాలు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవకుమారి తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించడమే తల్లిపాలు వారోత్సవాల ఉద్దేశం అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి ఏడాది ఆగస్టు ఒకటవ తేదీ నుంచి 7 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. బిడ్డకు వారి తల్లులు మురుపాలు ఇవ్వడం వల్ల టీకా లాగా పనిచేసి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది అన్నారు. పైగా తల్లిపాలు శిశువుకు సంజీవిని లా పనిచేస్తుందన్నారు. దీంతోపాటు శారీరిక మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. తదనంతరం తల్లిపాలు ప్రాధాన్యతను వివరిస్తూ అంగన్వాడి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఇదే తరహాలో దలవాయి అగ్రహారం అంగనవాడి కేంద్రంలో టీచర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ గౌరి,పలువురు తల్లులు పాల్గొన్నారు.

## నీట్- యూజీ 2026 కౌన్సెలింగ్‌కు షెడ్యూల్ ఖరారు

### ఆగస్టు 4 నుంచి తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నీట్–యూజీ 2026 ప్రవేశాలకు సంబంధించి అఖిల భారత కోటా, డీమ్డ్ యూనివర్సిటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర కోటా కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారైందని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన తేదీలను గమనించి, నిర్దేశిత గడువులో అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నీట్–యూజీ 2026లో తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నారన్నారు. అఖిల భారత కోటాలో చేరిన అభ్యర్థుల వివరాల ధృవీకరణ ఆగస్టు 23న జరుగుతుందన్నారు. రాష్ట్ర కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 13 నుంచి 22వ తేదీ వరకు కొనసాగనుండగా, చేరిన అభ్యర్థుల వివరాల రాష్ట్రస్థాయి ధృవీకరణ ఆగస్టు 29న నిర్వహించనున్నారన్నారు. తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్‌లో చేరేందుకు ఆగస్టు 22, 2026 చివరి తేదీ కాగా, రాష్ట్ర కౌన్సెలింగ్‌కు సంబంధించి చేరికకు ఆగస్టు 28, 2026 చివరి తేదీగా నిర్ణయించారన్నారు.

ప్రజాభూమి
జనరల్
ఆదివారం, ఆగష్టు 02, 2026


# ఉమ్మడి కృష్ణాజిల్లా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి





## జెడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక

**రూ.98 లక్షలతో ఆధునీకరించిన జిల్లా పరిషత్ సమావేశ మందిరం ప్రారంభం**

**జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణ, ఆదాయ వృద్ధికి ప్రత్యేక చర్యలు**

**మహిళా ఉద్యోగుల సంక్షేమానికి క్రెచ్, మహిళా విశ్రాంతి గది ప్రారంభం**

**జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహణ**

**సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎం నవీన్, నూజివీడు సబ్ కలెక్టర్ బి వినూత్న, కృష్ణాజిల్లా సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు**

ప్రజాభూమి/బ్యూరో కృష్ణజిల్లా

ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ఎం. నవీన్, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, కృష్ణా జిల్లా సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, జిల్లా పరిషత్ సీఈఓ డాక్టర్ జె. అరుణ, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారులు హాజర య్యారు. సమావేశానికి ముందు జిల్లా పరిషత్ నిధులతో రూ.98 లక్షల వ్యయంతో ఆధునీకరించిన జిల్లా పరిషత్ సమావేశ మందిరం, చైర్‌పర్సన్, సీఈఓ చాంబర్లను ప్రారంభించారు. అదేవిధంగా, జిల్లా పరిషత్, స్త్రీ శిశు సంక్షేమ నిధులతో నిర్మించిన మహిళా సాధికారత భవనం ఉద్యోగినుల చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్, మహిళల విశ్రాంతి గది ప్రారంభించారు.అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ 1962లో నిర్మితమైన చారిత్రక ప్రాధాన్యత కలిగిన జిల్లా పరిషత్ సమావేశ మందిరానికి ఆధునిక హంగులు అద్దడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో పూర్తిగా కొత్త భవనం నిర్మించాలని ప్రతిపాదించినప్పటికీ అనివార్య కారణాలతో సాధ్యం కాకపోవడంతో ఇంజినీరింగ్ నిపుణుల సూచనల మేరకు భవనాన్ని బలోపేతం చేసి పునర్వైభవం తీసుకొచ్చినట్లు తెలిపారు.జిల్లా పరిషత్ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సీఈఓ డాక్టర్ జె. అరుణ, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది, కాంట్రాక్టర్ రత్నారావు సహా పనుల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆమె అభినందించారు.ఆధునీకరించిన సమావేశ మందిరంలో కృష్ణా జిల్లా ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయడం విశేషమన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, కూచిపూడి నాట్యాచార్యుడు పద్మభూషణ్ వెంపటి చిన్నసత్యం, ప్రముఖ ఇంజినీర్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కేఎల్ రావు, తెలుగు సాహిత్య తొలి జ్ఞానపీఠ గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ వంటి మహనీయుల సేవలను భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో వారి చిత్రపటాలను సమావేశ మందిమందిరంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.జిల్లా పరిషత్ ఆదాయ వృద్ధికి తీసుకున్న చర్యలు ఇప్పటికే ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. అవనిగడ్డ, మచిలీపట్నం షాపింగ్ కాంప్లెక్స్‌ల ద్వారా ఏటా సుమారు రూ.50 లక్షలు, జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ ద్వారా మరో రూ.69 లక్షల ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లా పరిషత్ స్థలాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్య త నిస్తూ క్రెచ్, మహిళా విశ్రాంతి గదిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్, విస్తృత స్థాయిలో మొక్కల పెంపకం చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణ కోసం అవనిగడ్డతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉద్యానవనాలు, మామిడి తోటలు అభివృద్ధి చేసి ఆక్రమణలను నివారించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లా పరిషత్ సభ్యుల గౌరవ వేతనాలకు సంబంధించిన బకాయి లు విడుదల చేసినట్లు పేర్కొన్న ఆమె, పదో తరగతి విద్యార్థులకు అందించే స్టడీ మెటీరియల్‌ను ఈ విద్యా సంవత్సరంలో కూడా ముందుగానే అందించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

### తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: అధికారులకు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం. నవీన్ ఆదేశం

జిల్లాలో వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, గృహ నిర్మాణాలు, తల్లికి వందనం పథకం అమలు, ఎరువుల సరఫరా తదితర ప్రజా సమస్యలపై శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశంలో సభ్యులు వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం. నవీన్ స్పందించి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తీర ప్రాంత మండలాలైన కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి, బంటుమిల్లి, కృత్తివెన్ను ప్రాంతాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని సభ్యులు కోరారు. చౌడు భూములు అధికంగా ఉండటంతో ప్రత్యామ్నాయ పంటల సాగు సాధ్యం కాదని, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఫీజుల వివరాలను పాఠశాలల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. పామర్రు మండలంలోని పెదమద్దాలి ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుల లేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.కోడూరు వయ చిన్నాపురం నుంచి మచిలీపట్నానికి వెళ్లే మార్గంలోని వంతెనకు అప్రోచ్ రహదారి నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదని, పనులను పూర్తి చేయాలని కోరారు.తల్లికి వందనం పథకం కింద అర్హులైన కొంతమంది లబ్ధిదారులకు నగదు జమ కాలేదని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని సభ్యులు కోరారు.బాపులపాడు మండలంలో ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే గూడూరు మండలం మల్లవోలు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీకి సరైన షెడ్ లేక విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రైతులకు యూరియా, డీఏపీ వంటి ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, ఓటీపీ విధానం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని కూడా సభ్యులు కోరారు.సభలో స్పందించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎం. నవీన్, సభ్యులు ప్రస్తావించిన సమస్యలన్నింటినీ సంబంధిత శాఖలు ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, తల్లికి వందనం పథకం కింద నగదు అం దని లబ్ధిదారులను గుర్తించి గ్రామ, పాఠశాల స్థాయిలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, జెడ్పీ వైస్ చైర్మన్లు గరికపాటి శ్రీదేవి, గుడిమళ్ళ కృష్ణంరాజు, ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు, ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార రంగం.. ఉపాధికి స్వర్ణద్వారం

**- మహిళల ఆర్థిక సాధికారతకు వినూత్న మార్గాలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



పోషకాహార ఉత్పత్తులు, విలువ ఆధారిత ఆహార పదార్థాల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, మహిళల ఆర్థిక సాధికారతకు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా-రైజ్.. నేటివ్ టేబుల్, ఫిక్కీ ఎఫ్ఎల్‌వో విజయవాడ సంస్థల భాగస్వామ్యంతో ఇబ్రహీం పట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం స్వయం సహాయక సంఘ మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. పోషకాలు మెండుగా ఉండే బ్రౌన్ గుడ్ల ఉత్పత్తి విధివిధానాలపై అవగా హన కల్పించారు. సహజ సిద్ధమైన పద్ధతుల్లో కోళ్ల పెంపకం చేపట్టడం, పోషకాలతో కూడిన గుడ్ల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలను వివరించారు. యాంటీబయోటిక్స్‌ను ఉపయోగించకుండా కేవలం సహజమైన మేత, ఉన్నతమైన పోషకాలతో కోళ్లను ఎలా పెంచాలో వివరించారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలకు నెలవైన గుడ్ల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సహజసిద్ధంగా పండించే ధా న్యాలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. ఇదే సమయంలో పోషకాహారానికి పెద్ద అండ అయిన గుడ్లను సమృద్ధిగా విటమిన్ డి, బీ12తో మరింత పోషకాల గనిగా మార్చేందుకు నేటివ్ టేబుల్ కృషిచేస్తోందన్నారు. సహజ ఆహార ఉత్పత్తులతో సుస్థిర ఆదాయం సమకూరడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌కు అందించడం ద్వారా మహిళలు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, సుమబిందు అట్లూరి (ప్రమాణ్ పౌల్ట్రీస్), నేటివ్ టేబుల్ మేనేజింగ్ పార్టనర్ చరిత మూల్పూరి తదితరులు పాల్గొన్నారు.

## శోకసంద్రంలో 'గోపువానిపాలెం'.. జనసేన నాయకుని కుటుంబానికి అండగా ఎంపీ బాలశౌరి

మచిలీపట్టణం రూరల్ ప్రజాభూమి



మచిలీపట్టణం నార్త్ మండలం గోపు వానిపాలెం గ్రామానికి చెందిన జనసే న పార్టీ సీనియర్ నాయ కులు శ్రీపతి వాకాలరావు ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలిసిన వెంటనే మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి వారి నివాసానికి వెళ్లారు.అక్కడ వాకాల రావు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి భావోద్వేగంతో నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి భరోసా:అనంతరం వాకాలరావు కుటుంబ సభ్యు లను కలిసిన ఎంపీ బాలశౌరి వారిని ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి వాకాలరావు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, ఆయ న కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు."వాకాలరావు మృతి జనసేన పార్టీకి, మచిలీపట్టణం నియోజకవర్గానికి తీరని లోటు."అని వల్లభనేని బాలశౌరి అన్నారు.



హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా DCMS ఛైర్మన్, మచిలీపట్టణం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణతో పాటు పలువురు జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వాకాలరావుకు అశ్రునయనాలతో నివాళులర్పించారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం.. భోగాపురం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,భోగాపురం :



ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచం వైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దు ల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు , గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత విమా నా శ్రయా నికి చేరుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య మంత్రి తో కలసి ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. అతిథుల ప్రసంగాల అనంతరం వేదిక పై నుండే భోగాపురంతో పాటు 18వేల కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకు స్థాపన లను చేశారు. అనంతరం ప్రారంభోత్సవ వేదికపై అతిథులతో కలసి రామ్మోహన్ నాయుడు భాగస్వామ్యం అయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. ఏడాదికోమారు, పుష్కరానికి ఒకసారి జరిగే వేడుక కాదు ఇది అని.. యుగానికి ఒకసారి జరిగే పండగ అని రామ్మో హన్ నాయుడు అన్నారు. అవకాశాల నిధి.. భోగాపురం విమానాశ్రయం.. ప్రధాని మోదీ చేతు ల మీదుగా ప్రారంభోత్సవం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఏవియేషన్ హబ్ గా ఉత్త రాంధ్ర మారిన నేపథ్యంలో మెంటినెన్స్ వ్యవస్థ తో సహా.. అన్ని ఇక్కడ అందుబాటులో ఉండటంతో ప్రపంచం నలుమూలల నుండి విమానాలు ఇక్కడకు వచ్చి చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం భోగాపురం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైల్వే జోన్, విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్ లను అభివృద్ధి చేసిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుందని స్పష్టం చేశారు. తాను కేంద్ర మంత్రి గా బాధ్యత తీసుకున్న తరువాత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో 16కి పైగా విమానాశ్రయాలను ప్రారంభోత్సవం చేసుకున్నామని.. వాటికన్నా ఎక్కువ తృప్తి భోగాపురం విమానాశ్రయం ఇచ్చిందని, 2 లక్షలకు పైగా స్థానిక ప్రజానీకంతో ఘనంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం అనంతరం ప్రధాని ప్రసంగానికి సైతం తెలుగు అనువాదాన్ని రామ్మోహన్ నాయుడు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట మంత్రులు, జిఎంఆర్ ప్రతినిధులు, అధికారులు, విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.



### గోపువానిపాలెం జనసేన నాయకుడు

## శ్రీపతి వాకాలరావు మరణం పార్టీకి తీరని లోటు

**మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా సంతాప సభ**

**ఆయన జ్ఞాపకార్థం విగ్రహావిష్కరణ, వీధికి వాకాలరావు పేరు పెట్టాలని జనసేన నాయకులు విజ్ఞప్తి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం గోపువానిపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీపతి వాకాలరావు అకస్మాత్తుగా మరణించడం జనసేన పార్టీకి తీరని లోటని పలువురు పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మచిలీపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపతి వాకాలరావుసంతాప సభను నాయకులు, జనసైనికులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయ కులు, గ్రామీణ ప్రాంతాలలో జనసేన పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి వాకాలరావు రాత్రింబవళ్లు ఎంతో కష్టపడి పనిచేశారని కొనియాడారు. గతంలో సర్పంచిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ, అధైర్యపడకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ పార్టీ సేవలందించారని గుర్తుచేసుకున్నారు.కుటుంబానికి అండగా ఉంటాం – విగ్రహావిష్కరణ: వాకాలరావుని కోల్పోవడం పార్టీకి ఎంతో బాధాకరం. ఆయన కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఆయన సేవలను చిరకాలం గుర్తుంచుకునేలా గోపువానిపాలెంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఒక వీధికి శ్రీపతి వాకాలరావు పేరు పెట్టాలని జనసైనికులు కోరుతున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ సంతాప సభలో డీసీఎంఎస్ చైర్మన్, జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బండ్ రెడ్డి రామ్, లంకిశెట్టిబాలాజీ టౌన్ పార్టీ అధ్యక్షుడు గడ్డం రాజు, సీనియర్ నాయకులు లంకిశెట్టి బాలాజీ, కొట్టె వెంకట్రావు, మాదివాడ రాము, గల్లా తిమోతి, శా యన శివయ్య లతో పాటు వార్డు ఇంచార్జిలు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు. వీరంతా వక్కలరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ తీవ్ర సానుభూతిని తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం

**కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయనగరం(భోగాపురం):

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత ప్రాధా న్యత ఇస్తోందని కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు పర్యటించడం నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.భోగాపురంలో నిర్మించిన అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా మారనుందని శ్రీనివాస వర్మ అన్నారు.సుమారు రూ.5,000 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ విమానాశ్రయం రాబోయే రోజుల్లో లక్షలాది మంది ప్రయాణికులకు సేవలు అందించనుందని తెలిపారు.విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో పెట్టుబడులు, పరిశ్ర మలు, పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ముఖ్యం గా ఈ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే వ్యవసాయ, ఆక్వా, వాణిజ్య ఉత్పత్తులను దేశ, విదేశీ మార్కెట్లకు వేగంగా తరలించేందుకు విమానాశ్రయం కీలకమైన రవాణా కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఏటా సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల కార్గోను నిర్వహించే సామర్థ్యంతో ఈ ప్రాంతంలోని ఉత్ప త్తులకు అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునే అవకాశం మరింత పెరుగుతుందని చెప్పారు.దేశంలో మౌలిక వసతులకు పెద్దపీట2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేశారని శ్రీనివాస వర్మ అన్నారు. రహదారులు, రైల్వేలు, జలమా ర్గాలు, విమాన మార్గాల ద్వారా దేశవ్యాప్తంగా కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు.దేశ ఆర్థికాభివృద్ధికి మెరుగైన కనెక్టివిటీ అత్యంత కీలకమని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయని పేర్కొన్నారు. ఉడాన్‌తో సామాన్యుడికి విమాన ప్రయాణంవిమానయాన రంగంలో విప్లవాత్మక మార్పులకు 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉడాన్ (UDAN) పథకం నాంది పలికిందని భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. విమాన ప్రయా ణం కేవలం సంపన్నులకే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకు రావాలన్నదే ఉడాన్ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.“హవాయి చెప్పులు వేసుకునే సామా న్యుడు కూడా విమానంలో ప్రయాణించాలి” అన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా దేశంలో విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు.2014 కు ముందు దేశంలో ఉన్న విమానాశ్రయాల సంఖ్యతో పోలిస్తే ప్రస్తుతం విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలకు కూడా విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తోందని చెప్పారు. దీంతో ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి మరింత ఊతం లభిస్తోందన్నారు.భోగాపురం విమానాశ్రయం కొత్త అభివృద్ధి అధ్యాయానికి నాందిభోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, లాజిస్టిక్స్, హోటల్ రంగం, ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర దేవస్థానం నిత్య అన్నదానమునకు ఒక లక్ష విరాళం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర దేవస్థానం నందు జరుగుచున్న నిత్య అన్నదానమునకు ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేసియున్నారు. చిరంజీవి దీరవ్ పౌలుక తిప్పారెడ్డి, చిరంజీవి రి షి పౌలుక తిప్పారెడ్డి బెంగళూరు వాస్తవ్యులు ఈరోజు తేదీ1. 8. 26 శనివారం శ్రీ స్వామివారి నిత్యాన్నదానమునకు విరాళంగా అందజేసియున్నారు వారికి దేవస్థానం తరఫున శేష వస్త్రం శ్రీ స్వామి వారి ఫోటో అందజేసినారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస రావు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు గారు,సూపరింటెండెంట్ వాసు, హోత హరి నారాయణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద సామాన్లు తరలిస్తుండగా గుండెపోటుతో యువకుడి మృతి

- 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీపీఎం పార్టీ డిమాండ్.
- వరద ముంపులో సామాన్లు తరలిస్తుండగా యువకుడికి గుండెపోటు.
- నాటు పడవలో ఆసుపత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదు.



ప్రజాభూమి ప్రతినిధి– వి.ఆర్.పురం.

గోదావరి వరదల నేపథ్యంలో ఇంటి సామాన్లు సురక్షిత ప్రాంతానికి తరలిస్తుండగా గుండెపోటుతో 32 ఏళ్ల యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన నాళ్లరపు నవీన్ (32), తండ్రి రాము, వరద ముంపు కారణంగా ఇంట్లోని సామాన్లను తరలిస్తున్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటుకు గురై కుప్పకూలిపోయాడు. స్థానికులు బంధువులు వెంటనే నాటు పడవ ద్వారా రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే నవీన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న సీపీఎం మండల కమిటీ నాయకులు శ్రీరామగిరి గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, వరద విపత్తు సమయంలో ప్రభుత్వం సరిపడా పడవలను అందుబాటులో ఉంచడంలో విఫలమైందని, అదే ఈ విషాదానికి ఒక కారణమని ఆరోపించారు. మృతుడికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారకుటుంబానికి ప్రభుత్వం రూ. 20లక్షల నష్టపరిహారం ప్రకటించి, కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడియం శ్రీరామమూర్తి, గుండిపూడి లక్ష్మణరావు, తోడం రాజు, నాళ్లరపు ప్రకాష్, సోడి మల్లయ్య, పూసం రవివర్మ, గొంది దారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మర్లగూడెం అటవీ ప్రాంతంలో తిష్ట వేసిన పెద్దపులి

–భయాందోళనల్లో ఏజెన్సీ ప్రజలు.



ప్రజాభూమి ప్రతినిధి– బుట్టాయగూడెం

ఇటీవల కాలంలో రాష్ట్రానికి అతిథిగా మారిన పెద్దపులి మర్లగూడెం అటవీ ప్రాంతంలో తిష్ట వేయడంతో ఏజెన్సీ ప్రాంత వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. గత కొంతకాలంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో సంచరించి, తాజాగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం ప్రాంతం నుండి రెండు రోజుల క్రితం బుట్టాయగూడెం మండలంలోకి ఈ పెద్ద పులి ప్రవేశించింది. కన్నాపురం, కండ్రిక గూడెం, లక్ష్ముడు గూడెం ప్రాంతాలలో హల్చల్ చేసిన పెద్దపులి శనివారం రాత్రి లక్ష్మణుడు గూడెంలో ఆవుల మీద దాడి చేసి, చంపి, తిని వేసింది. శనివారం ఉదయానికి మర్లగూడెం సమీపంలోని జామాయిల్ తోటలో ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఇక్కడ పెద్దపులిని పట్టుకోవడం కొంతమేర సాధ్యమవుతుందని భావించి, నిపుణులైన షూటర్స్ ను, ఇతర సిబ్బందిని, కావలసిన సామాగ్రితో రంగంలోకి దించారు. పులిని పట్టుకోవడానికి ఇప్పటికే ఎరలు, బోన్లు సిద్ధం చేశారు. సాయంత్రం 6 గంటల నుండి పులిని పట్టుకోవడానికి కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు సమాచారం. బుట్టాయగూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే రహదారిలో ఈరోజు సాయంత్రం 6:00 నుండి ఆదివారం ఉదయం7 గంటల వరకు ప్రయాణాలు శ్రేయస్కరం కాదని చెబుతున్నారు.

# ట్రిపుల్ ఐటీని సందర్శించిన జాతీయ క్వాంటం బృందం

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



జాతీయ క్వాంటం మిషన్ ఆధ్వర్యంలోని అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ) క్వాంటం టెక్నాలజీస్ బోధనా ప్రయోగశాల ప్రాజెక్టును సమీక్షించిన డీఎస్టీ బృందంజాతీయ క్వాంటం మిషన్ కింద ఏర్పాటు చేసిన లిఅండర్ గ్రాడ్యుయేట్ క్వాంటం టెక్నాలజీస్ బోధనా ప్రయోగశాల ప్రాజెక్టును సమీక్షించేందుకు 2026 ఆగస్టు 1వ తేదీన భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ – డిస్ట్) ఉన్నతస్థాయి బృందం ఆర్జీయుకేటీ, నూజివీడు క్యాంపస్‌ను సందర్శించింది. ఈ పర్యటన విశ్వవిద్యాలయంలో క్వాంటం సాంకేతికతల అభివృద్ధికి, పరిశోధన ఆధారిత విద్యకు బలమైన పునాది వేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా జాతీయ క్వాంటం మిషన్ డైరెక్టర్ డా. జె. బి. వి. రెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ శ్రీ శ్రీధర్ సి.వి, సీఈఓ శ్రీ విజయ్ ఎ. రామానుజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి సందర్శన విద్యార్థులు, అధ్యాపకుల్లో భారతదేశ క్వాంటం ఆవిష్కరణల దిశగా మరింత కృషి చేయాలనే స్ఫూర్తిని నింపింది.

ఈ కార్యక్రమానికి ఏపీఎస్సీహెచ్ఈ చైర్మన్, ఆర్జీయుకేటీ–ఏపీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి, ఐఐటీ తిరుపతి డైరెక్టర్, ఆర్జీయుకేటీ–ఏపీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ కె. ఎన్. సత్యనారాయణ వంటి ప్రముఖ విద్యావేత్తలు కూడా హాజరై కార్యక్రమానికి విశిష్టతను తీసుకువచ్చారు. కార్యక్రమం ప్రారంభంలో అతిథుల చేత మొక్కల నాటించారు. ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు శాస్త్రీయ పురోగతి, సుస్థిర అభివృద్ధికి ప్రతీకగా నిలిచింది. అనంతరం అతిథులు విద్యార్థులు రూపొందించిన క్వాంటం టెక్నాలజీ పోస్టర్ ప్రదర్శనను సందర్శించారు. ఈ పోస్టర్లలో విద్యార్థులు తమ సాంకేతిక ఆలోచనలు, పరిశోధనా విధానాలు, భవిష్యత్ అనువర్త నాలపై రూపొందించిన ప్రతిపాదనలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గౌరవ ఉపకులపతి ఆధ్వర్యంలో ప్రముఖ అతిథులు, విద్యార్థుల మధ్య ముఖాముఖి చర్చ జరిగింది. ఈ పరస్పర సంభాషణలో విద్యార్థుల విశ్లేషణా సామర్థ్యం, సమస్యల పరిష్కార నైపుణ్యం, అభివృద్ధి చెందుతున్న క్వాంటం సాంకేతికతలపై ఉన్న ఆసక్తి స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ సందర్భంగా ప్రముఖులు జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలు గురించి వివరిస్తూ, క్వాంటం టెక్నాలజీ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీ, అంతరశాఖ పరిశోధనలు, ఆధునిక ప్రయోగ శాలల ఏర్పాటు, పరిశ్రమ –విద్యాసంస్థల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నా రు. క్వాంటం టెక్నాలజీలో మైనర్ డిగ్రీ అభ్యసిస్తున్న విద్యార్థులతో ప్రత్యేక ఇంటరాక్టివ్ సమావేశం నిర్వహించారు. ఇందులో క్వాం టం హార్డ్‌వేర్ ప్లాట్‌ఫారమ్‌లు, క్వాంటం అల్గోరిథంలు, పరిశోధనా అవకాశాలు, ఉన్నత విద్య, అంతర్జాతీయ స్థాయిలో కెరీర్ అవకాశా లు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలోని మరో విశేష ఆకర్షణగా "కస్కిట్ ఫాల్ ఫస్ట్ – 2026, ట్రిపుల్ ఐటీ పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు క్వాంటం ప్రోగ్రామింగ్, క్వాంటం సర్క్యూట్ డిజైన్, క్విస్కిట్ కమ్యూనిటీతో కలిసి నేర్చుకునే అవకాశాలను మరింత విస్తరించుకునే వేదికను ప్రారంభించారు. అనంతరం డీఎస్టీ ప్రతినిధి బృందం జాతీయ క్వాంటం మిషన్ కింద ఏర్పాటు చేసిన అండర్ గ్రాడ్యుయేట్ క్వాంటం ప్రయోగశాలను పరిశీలించి, ప్రాజెక్టు సిద్ధతను సమీక్షించింది. ఈ సమీక్ష ద్వారా ఆర్జీయుకేటీ నూజివీడు క్వాంటం విద్య, ప్రయోగాత్మక శిక్షణ, ఆవిష్కరణలు, భవిష్యత్ పరిశోధనలకు బలమైన పునాదిని నిర్మించేందుకు కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైంది. కార్యక్రమం ముగింపు సందర్భంగా అతిథులు విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ, ఆర్జీయుకేటీ నూజివీడులో శక్తివంతమైన క్వాంటం సాంకేతికతల పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్వాంటం మిషన్ డైరెక్టర్ డా. జె. బి. వి. రెడ్డి, ఏపీ స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ శ్రీ శ్రీధర్ సి.వి., ఫకసి సీఈఓ శ్రీ విజయ్ ఎ. రామానుజన్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా. కె. ఎన్. సత్యనారాయణ పాల్గొన్నారు.

వారికి ఏపీఎస్సీహెచ్ ఈ చైర్మన్, ఆర్జీయుకేటీ–ఏపీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి, ఆర్జీయుకేటీ–ఏపీ ఉపకులపతి మరియు ఆర్జీయుకేటీ నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. ఎల్. ఎన్. రావు, రిజి స్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్(ఆర్జీయుకేటీ–ఏపీ) డా. శ్రావ ణి, డీన్ ఆఫ్ ఈఐటీపీ పి. శ్యామ్, పరిపాలనాధికారి (ఏఓ) డా. బి. లక్ష్మణరావు, డీన్ ఆఫ్ అకడమిక్స్ (నూజివీడు) డా. ఎస్. చిరంజీవి, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ కోఆర్డినేటర్ యు. పావని, సహాయ కోఆర్డినేటర్ పి. వినోద్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు ఒకే వేదికపై పాల్గొనడం ద్వారా క్వాంటం సాంకేతికతలలో అత్యుత్తమ ప్రతిభను పెంపొందించడంతో పాటు, భావితర శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాలనే ఉమ్మడి సంకల్పం ప్రతిబింబించింది.

## పింఛన్లు పంపిణీ చేసిన గొల్లు దుర్గాదేవి



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతినెలా ఒకటో తారీఖున ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నూజివీడు పట్టణం 32 వ వార్డులో రజిక పేట, కొప్పుల వెలమ పేట క్లబ్బు ఎదురు సందు, కనకదుర్గ పరమేశ్వరి దేవాలయం ఏరియా,గణేష్ నగర్ ఏరియా మరియు వార్డు శివారు అన్నవరం గ్రామంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి గొల్లు దుర్గాదేవి, వార్డు ప్రధాన కార్యదర్శి దుబ్బిరెడ్డి శ్రీనివాసరావు, వార్డు సహాయ కార్యదర్శి దుబ్బిరెడ్డి నాగేంద్రరావు, వార్డు మెంబర్ రెడ్డి అనిల్ కుమార్, పార్టీ నాయకులు గంటా శ్రీనివాసరావు, సీరెడ్డి సత్యనారాయణ, పెద్ద చెరువు సంఘం మెంబర్ కర్ణాటక ఏడుకొండలు లతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది బి ఎల్ వో మురళి శానిటేషన్ సెక్రటరీ ధనంజయ, సచివాలయం ఎడ్మిన్ శాంతిరాజ్ లు పాల్గొన్నారు

## వ్యాయామ ఉపాధ్యాయనీ ఉపాద్యాయులకు సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

అమరావతి చాంపియన్‌షిప్ ఆటల పోటీలు 2026 ముగింపు.యస్.ఆర్.ఆర్. జిల్లాపరిషత్ హైస్కూల్‌లో గత ఐదురోజులుగా నియోజకవర్గస్థాయి కబడ్డి, ఖో ఖో, వాలీబాల్, చెస్,బాస్కెట్ బాల్, యోగా, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్ సెలక్షన్స్ అండర్ 17, అండర్ 23 విభాగములలో విజయవంతముగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయుని డి.వి.యల్ పుష్పలత తెలిపారు. నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జి అన్నామణి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాయామఉపాధ్యాయలు, మరియు మా పాఠశాల విద్యాకుటుంబము సహాయ సహకారములతో నిర్వహించడం జరిగినది అని తెలియచేశారు. వ్యాయామ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులుచే ప్రధానోపాధ్యాయుని పుష్పలత ను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అన్నామణి, నాగరాజు, లక్ష్మి, , శివనాగేంద్రం,సుకుమార్,ఆలీఖాన్, సుగుణ రావు,వనజ, స్వప్న, బాల బాస్కర్, నాగేశ్వరరావు, రాణి, సరళ, ప్రభాకర్, వాసు, సతీష్, నాగరాజు, ,అన్నపూర్ణ,హేమ,నారాయణ, శ్రీహరి, ఉమమహేశ్వరి, సాయి కిషోర్ పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడి ఇంటికే చేరాలి: ఎంపీడీవో

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి( స్వర్ణ గ్రామం)లో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్య క్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి పారదర్శకంగా, సకాలంలో చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సుమారు 89 శాతం పూర్తయిం దని, మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరితగతిన పెన్షన్లు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలి

### సిపిఎం డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు ప్రాంతాలలో అధికారులు ముందస్తు చర్యలు వెంటనే చేపట్టి వరద బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రరావు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం నాడు జరిగిన మండల కమిటీ సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన సర్వం కోల్పోతున్న నిర్వాసితులు ప్రతి యేట వచ్చే గోదావరి వరదలకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కడుపు కట్టుకొని కష్టపడి సంపాదించుకున్న వస్తువులన్నీ నీటిపాలై ఇల్లు నీట మునగడంతో గూడు లేక చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా తలదాచుకోవలసిన పరిస్థితి ప్రతి ఏట ఏర్పడుతుందన్నారు .గత వరదల సమయంలో జరిగిన నిర్లక్ష్యాన్ని పునరావతం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు .గోదావరి వరద చుట్టుముట్టడంతో పనులు లేక ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్క కుటుంబానికి రెండు నెలల సరిపడా నిత్యవసర వస్తువులు ఇవ్వాలని, బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ,తాగునీరు అందించాలని ,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మండలానికి తగినన్ని బోట్లు అందుబాటులో ఉంచి పునరావాస కేంద్రాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి వరద బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వై సాయి కిరణ్, సిపిఎం నాయకులు మహబూబ్ బాషా ,వలి పాష, వెంకటేశ్వర్లు ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి పునరావాస కేంద్రాలకు తరలి వెళుతున్న ముంపు బాధితులు







ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

ఎగువన కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో కుక్కునూరు మండలంలో పలు గ్రామాలకు వరద నీరు చుట్టుముట్టడంతో అధికారుల ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. గోదావరి వరద 56 అడుగులకు చేరడంతో మండల కేంద్రానికి దాచారం పై గ్రామాలకు మధ్యలో ఉన్న గుండేటి వాగు వంతెన పూర్తిగా గోదావరి వరద ఉధృతికి మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇది ఇలా ఉండగా గోమ్ముగూడెం గ్రామానికి గోదావరి వరద నీరు చుట్టూ ముట్టడం తో అక్కడనుండి అధికారులు మరియు టిడిపి మండల అధ్యక్షుడు నాగు ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ద్వారా ఆ గ్రామాన్ని ఖాళీ చేయించి పునరావాస కేంద్రానికి తరలించారు. అధికారుల సైతం ఎటువంటి ఇబ్బందులు రాకుండా పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేయుటకు సిద్ధంగా ఉండి పలు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు సైతం ప్రారంభించారు. ఇదిలా ఉండగా పునరావాస కేంద్రాలలో ఉన్న ముంపు బాధితులకు కావలసిన నిత్యవసర సరుకులను జనసేన పార్టీ మండల అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో పునరాస కాలనీవాసులకు అందరికీ పంపిణీ చేశారు. వరద ఉధృతితో రహదారులు మునిగిన పరివాహక ప్రాంతాల దగ్గర ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ అధికారులు అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేశారు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సైతం ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఎక్కడకక్కడ తగు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ వె ట్రిసెల్వి సైతం అధికారులను ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా పలు సూచనలు ఇస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇప్పటివరకు గోమ్ముగూడం, సీతారామ నగరం, కౌండిన్య ముక్తి గ్రామాలకు గోదావరి వరద ఉధృతి ఉండటంతో పునరావాస కేంద్రాలకు తరలించారు

## రెండేళ్ల పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న కూటమి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల వ్యాప్తంగా "2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం కొనసాగుతోంది. మండల అధ్యక్షుడు నక్కన బోయిన వేణు నాయకత్వంలో ఆగిరిపల్లి, చొప్పరి మెట్ల, శోభనాపురం, అడవినెక్కలం గ్రామాల్లో కూటమి నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి, గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, శోభనాపురం పీఏసీఎస్ చైర్మన్ నలజాల హరిబాబు, మదుపల్లి గోపాల్, ప్రణీత్, ఎస్.ఎస్. బాబు, గునిశెట్టి సత్యనారాయణతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 30 రోజుల్లో 10 మంది అరెస్ట్

– అసాంఘిక కార్యకలాపాలపై తాళ్లపూడి పోలీసుల ఉక్కుపాదం

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



తాళ్లపూడి మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత 30 రోజుల వ్యవధిలో వివిధ కేసుల్లో 10 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ విజయబాబు ఆదేశాల మేరకు మండలంలో నేరగాళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

ప్రజాభూమి



ఆదివారం 2 ఆగస్టు 2026

# తమ్మవరంలో విస్తృతంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

- పోలవరం, మత్స్యమ్మగారి తోట, పాముగుంట ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం
- మత్స్యకారులు, శెట్టిబలిజ కుటుంబాలతో మమేకమైన మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ రూరల్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం శనివారం కాకినాడ రూరల్ మండలంలోని తమ్మవరం గ్రామంలో విస్తృతంగా నిర్వహించారు. టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు గ్రామంలోని మత్స్యమ్మగారి తోట, పాముగుంట ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు, స్థానిక అవసరాలను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారులు, శెట్టిబలిజ కుటుంబాలు అధికంగా నివసించే ఈ ప్రాంతాల్లో చేపల వేటపై ఆధారపడిన కుటుంబాల జీవన పరిస్థితులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సూపర్-6 హామీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మత్స్యకారుల సంక్షేమం, చేపల వేటకు అవసరమైన సదుపాయాలు, గ్రామ అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు తదితర సమస్యలను గ్రామస్థులు పిల్లి దంపతుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మత్స్యకారులు, సంప్రదాయ వృత్తిదారులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వర రావు, క్లస్టర్ కన్వీనర్, మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, కొమరిశెట్టి నరసింగరావు, మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణ ప్రసాద్ (బుజ్జి) తమ్మవరం టీడీపీ గ్రామ అధ్యక్షుడు గొల్లపల్లి త్రిమూర్తులు, టీడీపీ నాయకులు గొల్లపల్లి రమణ, కర్రి లోవరాజు, మల్లేష్, కామేశ్వరరావు, యల్లబోయిన ఉదయ్, కాళ్ళ శ్రీనివాస్,గుబ్బల శివ,లోవరాజు,కూటమి నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# స్కార్ఫ్ స్ఫూర్తితో సేవాభావానికి శ్రీకారం

### అడవినెక్కలం పీఎం శ్రీ పాఠశాలలో జాతీయ స్కార్ఫ్ డే వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అడవినెక్కలం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో జాతీయ స్కార్ఫ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు స్కార్ఫ్ ప్రాముఖ్యత, దానిని యూనిఫాంలో సరైన విధంగా ధరించే విధానాన్ని ప్రదర్శించి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు పి.వి. రమణ మాట్లాడుతూ స్కార్ఫ్ అనేది స్కౌట్ యూనిఫాంలో ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని, ఆత్మవిశ్వాసం, సమైక్యత, సహోదర భావం, సేవా తత్వానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం స్కౌట్ ప్రతిజ్ఞ చేసి "ఒక్కసారి స్కౌట్ అయితే ఎప్పటికీ స్కౌట్" అనే నినాదంతో వాక్ ఇన్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధురి, సురేష్, అహ్మద్, నవ ప్రశాంతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మందేశ్వర స్వామికి విశేషంగా తైలాభిషేకాలు

### -శనివారం దేవస్థానానికి రూ.2.61 లక్షల ఆదాయం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మందేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం అధిక సంఖ్యలో భక్తులు సందర్శించారు. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయానికి తరలి వచ్చి శని దోష నివారణకు తైలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ నేపథ్యంలో తైలాభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆన్‌లైన్ సేవలు, అన్నప్రసాదం విరాళాల ద్వారా మొత్తం రూ.2,61,644 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు. ముఖ మండపం తైలాభిషేకం ద్వారా రూ.29,400, ఏకాదశ రుద్ర తైలాభిషేకం ద్వారా రూ.59,250, మహాన్యాస పూర్వక తైలాభిషేకం ద్వారా రూ.42,875, తైలం సమర్పించి దర్శనం ద్వారా రూ.13,440, తిలదానం ద్వారా రూ.200, స్వయం హోమం ద్వారా రూ.4,000, కేశఖండన ద్వారా రూ.120 ఆదాయం లభించింది. ప్రత్యక్ష పూజల ద్వారా మొత్తం రూ.1,49,285 ఆదాయం సమకూరగా, పరోక్ష (ఆన్‌లైన్) పూజల ద్వారా రూ.85,200, అన్నప్రసాదం విరాళాల ద్వారా రూ.27,159 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. శనివారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారని తెలిపారు.

# వరద బాధితులను ఆదుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

వరదలు చుట్టుముట్టి బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఎంపీపీ కారం లక్ష్మి రామవరం గ్రామ పంచాయతీలో వరదలు రీత్యా వచ్చిన స్పెషల్ ఆఫీసర్ ని అడిగారు. రామవరం గ్రామపంచాయతీ వరద బాధితులు ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేయాలని, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు స్పెషల్ ఆఫీసర్ కు వివరించారు. అలాగే తక్షణమే గత సంవత్సరం ఇవ్వాల్సిన బకాయిలను, అదే విధంగా ఈ సంవత్సరం వచ్చిన వరదలకు గ్రామపంచాయతీలో ఉన్న అన్ని కుటుంబాలకు రెండు నెలలు సరిపోను నిత్యావసర సరుకులు, వరద బియ్యం ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ వరద ముంపు గ్రామాలైన అడివి వెంకన్నగూడెం, కొంపల్లి సోమల గూడెం, రామవరం రామవరంపాడు, చోపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కారం సుందరయ్య, వడ్లాది రమేష్ ,పులి బుజ్జి, కారం వెంకటయ్య, పూసం సత్తిబాబు, పులి దూలయ్య, అల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### – ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన "పిల్లి" దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని రమణయ్యపేటలోని బర్మా కాలనీ, కొత్తూరు, రాయుడుపాలెం, గైగోలుపాడు, వలసపాకల, వాకలపూడి గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులను తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా " పిల్లి" దంపతులు వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి అర్హుడికి సమయానికి పింఛన్ అందేలా చర్యలు చేపట్టిందన్నారు. పింఛన్ అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వం కల్పిస్తున్న సామాజిక భరోసా అని పేర్కొన్నారు.

పింఛన్లు అందు కున్న లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతి నెలా సకాలంలో పింఛన్ అందజేస్తుండటంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కార్యాల య ఇంచార్జి మేకా లక్ష్మణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, క్లస్టర్ కో కన్వీనర్ పాలిక సతీష్, రమణయ్య పేట గ్రామ కమిటీ అధ్యక్షులు సీతారామయ్య, మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణ ప్రసాద్ (బుజ్జి), కాళ్ళ శ్రీనివాస్, మేడిశెట్టి బుజ్జి, ఢిల్లీ,ఉదయ్, ఏడుకొండలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత లంక గ్రామాల్లో పోలీసుల అప్రమత్తం

- ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరికల ఫ్లెక్సీలు ఏర్పాటు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సైల సూచన.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని వరద ప్రభావిత లంక గ్రామాల్లో పోలీసులు విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. స్థానిక ఎస్సై నరేష్, రావులపాలెం ఎస్సై రమణారెడ్డి కలిసి బడుగువానిలంక మూలస్థానం, తోక లంకతో పాటు పలు లంక గ్రామాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. వరద నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉన్న నేపథ్యంలో ప్రమాదకర ప్రాంతాల్లోకి ఎవరూ వెళ్లకుండా ఉండేందుకు కీలక ప్రదేశాల్లో హెచ్చరికల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రజలు, ముఖ్యంగా కూలీలు, మత్స్యకారులు, రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ, గోదావరి వరద ఉద్ధృతి కారణంగా లంక ప్రాంతాల్లో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారే అవకాశం ఉన్నందున ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అవసరం లేకుండా వరద నీటిలోకి వెళ్లవద్దని, సాహసాలకు పాల్పడొద్దని హెచ్చరించారు. అదేవిధంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొని వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షించి ప్రజలకు భద్రతా సూచనలు అందించారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ అప్‌డేట్ క్యాంప్



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి పోస్టాఫీస్ ఆధ్వర్యంలో స్థానిక మాంటిస్సోరి హైస్కూల్‌లో శనివారం ఆధార్ అప్‌డేట్ ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. తాళ్లపూడి పోస్టుమాస్టర్ శివన్నారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంప్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఆధార్ వివరాల అప్‌డేట్ సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆధార్ ఆపరేటర్ ప్రేమ్ మాట్లాడుతూ, తాళ్లపూడి పోస్టాఫీస్‌లో శాశ్వత ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధార్ వివరాల సవరణ, మొబైల్ నంబర్, చిరునామా, బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

పోస్టుమాస్టర్ శివన్నారాయణ మూర్తి మాట్లాడుతూ, ఆధార్ సేవలతో పాటు పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ ప్రజా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని ఇతర ప్రాంతాల్లో కూడా రానున్న రోజుల్లో ఇటువంటి ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# 60 ఏళ్ల నిరీక్షణకు ఎప్పుడు ముగింపు?

- ఉచ్చిలి చిన్నవసంతవాడలో రోడ్లు-డ్రైనేజీ లేక నరకయాతన.
- వర్షాలతో బురదమయంగా రోడ్లు ఆవేదనలో ప్రజలు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం మండలం ఉచ్చిలి చిన్నవసంతవాడ గ్రామంలో గత 60 ఏళ్లుగా రహదారి, డ్రైనేజీ సమస్యలు పరిష్కారానికి నోచుకోక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు, మురుగునీరు నిలిచిపోవడంతో గ్రామం బురదమయంగా మారి ప్రజల రాకపోకలు దుర్భరంగా మారుతున్నాయి. విద్యార్థులు పాఠశాలలకు, రైతులు పొలాలకు, మహిళలు, వృద్ధులు నిత్యావసర పనులకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్నారులు బురదలో జారిపడటం, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్లపైనే నిలిచి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు విపరీతంగా పెరిగి అంటువ్యాధుల ముప్పు నెలకొంది. సమస్యను ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు వాపోతున్నారు. "స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా మా గ్రామానికి కనీస సీసీ రోడ్లు, పక్కా డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరం" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఉచ్చిలి చిన్నవసంతవాడలో సీసీ రహదారులు, పక్కా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం విజ్ఞప్తి చేస్తున్నారు.

# సాహసోపేతంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్, సబ్ కలెక్టర్ పర్యటన

- వరద నీటిలో కలెక్టర్, సబ్ కలెక్టర్ నడక మార్గంలో, బోటులో, ట్రాక్టర్ లో పర్యటన
- ప్రజలకు భరోసా గర్భిణీ స్త్రీలని సురక్షితంగా ఆసుపత్రికి తరలింపు
- ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- ముంపు ప్రాంతాల్లో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ వరదల మధ్యా పెన్షన్లు
- స్వంత గృహా నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

పోలవరం జిల్లాలోని వి ఆర్ పురం, కూనవరం తదితర వరద ప్రభావిత గ్రామాల్లో, ప్రాంతాల్లో సాహసోపేతంగా కలెక్టర్ కె దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వల్ శనివారం విస్తృత స్థాయిలో, క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈపర్యటనలో భాగంగా వి.ఆర్. పురం మండలంలోని చింతరేగుపల్లి తదితర ముంపు ప్రాంతాల్లో వరద పరిస్థితులను జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, చింతూరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. వరద నీటిలోనే గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. వి.ఆర్. పురం ప్రాంతానికి చెందిన ఓ గర్భిణీ మహిళను కోతులగుట్ట సీహెచ్‌సీ ఆసుపత్రికి సురక్షితంగా తరలించే కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించి, వారితో పాటు బోటులో పి హెచ్ సి కి తీసుకుని వెళ్ళడం జరిగింది. వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం



పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అవసరమైన వైద్య సేవలు, ఆహారం, తాగునీరు, రవాణా వంటి అన్ని సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను కలెక్టర్, సబ్ కలెక్టర్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. వరద ప్రభావం ఉన్నప్పటికీ ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ సొమ్ము అందించే ప్రక్రియను కొనసాగిస్తున్నామని చెప్పారు. కనెక్టివిటీ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో కూడా లబ్ధిదారులను గుర్తించి సకాలంలో సొమ్ము అందజేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అలాగే, ఆన్‌లైన్‌లో వివరాలు అప్‌లోడ్ చేయడంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల కోసం ప్రత్యామ్నాయ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. వరదల కారణంగా రవాణా, నెట్‌వర్క్ సమస్యలు ఉన్నా ఒక్క లబ్ధిదారుడూ పెన్షన్‌కు దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్వంత ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గృహ లబ్ధిదారులు ముందుకు వచ్చి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని, మీ ఇంటి గృహప్రవేశానికి స్వయంగా కలెక్టర్ వస్తారని చెప్పారు. "మీరు త్వరగా ఇళ్లు నిర్మించుకుని మమ్మల్ని గృహప్రవేశానికి పిలుస్తారా?" అని లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 46,624 మంది పెన్షన్ లబ్ధిదారుల్లో 43,232 మందికి (92.72%) పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొత్తం రూ.19,56,40,500కు గాను రూ.18,02,20,000 (91.40%) ఆన్‌లైన్ ద్వారా పంపిణీ చేయబడిందన్నారు. వరదల కారణంగా కనెక్టివిటీ లేని ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ విధానంలో పెన్షన్లు అందజేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా దోమతెరలను అందచేశారు. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఇతర జిల్లా, డివిజన్, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.